ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

11-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 100, పేజీలు : 10+4 వెల : 6.50



లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్ 5లో

మణిపూర్‌లో మెరుగుపడుతున్న పరిస్థితి




## కర్ణాటకలో స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

### విజయపుర జిల్లాలో పోలింగ్ వాహనంపై దాడి

### ఇవిఎంలు, వివిపాట్‌లు ధ్వంసం

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీఎన్నికలకు బుధవారం జరిగిన పోలింగ్ చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. బిజెపి, కాంగ్రెస్, జనతాదళ్ సెక్యులర్, ఆమ్ ఆద్మీ పార్టీలు తమతమ మేనిఫెస్టోలతో వరాలుకురిపించినా ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో మాత్రం అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకే ఓటర్లుమొగ్గు చూపించినట్లు తెలుస్తోంది సాయంత్రం ఐదు గంటల సమయానికి 65.69 శాతం పోలింగ్ నమోదయింది. అదే 2018లో జరిగిన పోలింగ్‌లో 72.36శాతం సగటున పోలింగ్‌నమోదయింది. మొత్తం 3632 మంది అభ్యర్థులు నామినేషన్లు ≫2

## కాంగ్రెస్‌కే కన్నడిగుల పట్టం?

**ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో హస్తానికే మెజార్టీ స్థానాలు**

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీకి ఒకేవిడతగా బుధవారం పోలింగ్‌ముగిసన తర్వాత ఏపార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయన్న సర్వేలు మిన్నంటాయి. అత్యధిక శాతం సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ కనిపిస్తోంది. జెడిఎస్ మూడోస్థానంలో నిలిస్తే బిజెపి రెండో స్థానంలో నిలిచింది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లు ≫2

# ఇక 'ప్లాంట్ డాక్టర్' విధానం



● వ్యవసాయసాగు విధానాలు, పంట ఎంపిక,ఉత్పత్తుల సాధనలో ప్లాంట్ డాక్టర్‌ల సహకారం ● రైతులకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుంది ● పశువులకు అందుబాటులో ఆర్గానిక్ ఫీడ్ ● రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోనులు: సిఎం జగన్

**విజయవాడ, మే10, ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను అమలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణను సిద్ధం చేసింది. రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో సేంద్రీయ విధానాల్లో పెట్టుబడి తక్కువతో వ్యవసాయం సాగును ప్రోత్స హిస్తుంది. నూతన పంటల సాగు, చీడపీడల నియంత్రణం, ఇతరంశాలపై మొక్కల వైద్యవిధానం సహకరిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆలోచన విధానాలకు అనుగుణంగా రైతులు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం అమలుగురించి వ్యవసాయ ఉన్నతాధికారులతో సిఎం జగన్ తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు. ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్ గురించి ఎప్పటికప్పుడు అధికారుల నుంచి సమాచారం తీసుకుంటున్నారు. వ్యవసాయ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన వివరాలను అనుసరించి సిఎం జగన్ ప్లాంట్ డాక్టర్‌లు విధివిధానాల్లో భాగంగా రైతులకు పంటలసాగు, భూసారం, తెగుళ్ల నియంత్రణ అంశంపై తగిన సలహాలు, సూచనలు ఇస్తారు. ప్లాంట్ డాక్టర్లు తీసుకునే నిర్ణయాలు, జాగ్రత్తల వలన భూసార పరీక్షలు కారణంగా ఏ ఎరువులు వాడాలనే అంశంతో పాటు, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు.

దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు. భూసారాన్ని పరిరక్షించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్‌కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం.జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. రెండేళ్ల జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశంమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలు క్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని నీరు గార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి. ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే, వారిని తొలగించడమే కాదు. చట్టంముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి. రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు.- డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచాల్సిన పరికరాలపై హేతుబద్దత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతులసంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా హేతుబద్దతతో వాటిని అందుబాటులోకి తీసుకురావాలి దీనిపై మ్యాపింగ్ చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. పశువులకు ఆర్గానిక్ పీడ్ కూడా అందుబాటులో ఉండాలి. ఆర్గానిక్ మిల్క్‌పై మార్కెటింగ్‌పైన దృష్టిపెట్టండి. దీనివల్ల రైతులకు మంచి ఆదాయాలు లభిస్తాయి. అలాగే ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పైన కూడా దృష్టి పెట్టండిజిల్లాకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు, వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయినా రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు.

తమది రైతు పక్షపాత ప్రభుత్వమని నిస్సందేహంగా చెబుతున్నామన్నారు. అందుకే రైతులకు తమ ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజ వేయకుండా అండగా నిలిచివుంటుందన్నారు. ఏమాత్రం పంట నష్టం జరిగినప్పటికి ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరిస్తోందన్నారు. పంటల బీమా చెల్లించడమనేది రైతులకు గుదిబండ మాదిరిగా మారకూడదనే ఉద్దేశంతో రైతుల బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్ని ≫2

## రాష్ట్రంలో వడగాడ్పులు

### మయన్మార్‌కు వాయుగుండం

**అమరావతి, మే 10, ప్రభాతవార్త :** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర వాయుగుండం దిశ మార్చుకోవడంతో పాటు రాష్ట్రంలో ప్రస్తుతం వీస్తున్న తేమ గాలులను తనవైపు పయనించేలా చేయడంతో రాష్ట్రంలో తీవ్రస్థాయిలో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం గంటకు 5 కిలోమీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా పయనిస్తోందని తెలిపింది. పోర్టుబ్లెయిర్‌కు నైరుతీ దిశగా 540 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయినట్లు వాతావరణశాఖ వివరించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతల తీవ్రత గణనీయంగా పెరుగుతుంది. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రవాయుగుండంగా మారిందని వాతావరణ శాఖ తెలిపింది. క్రమంగా ఇది బంగ్లాదేశ్ - మయన్మార్ వైపు ప్రయాణిస్తూ మరింత బలపడి తుపానుగా మారనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 14వ తేదీ మధ్యాహ్నానికి కాక్స్ బజార్ వద్ద తుపాను తీరాన్ని దాటు తుందని తెలిపింది. తీరాన్ని ≫2



# కొత్తగా 17 మెడికల్ కాలేజీలు

### ఈ విద్యాసంవత్సరం నుంచి ఐదు వైద్య కళాశాలల్లో అడ్మిషన్లు: మంత్రి విడదల రజని

**విజయవాడ, మే10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు కానున్నాయని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు ఉన్నాయన్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కచ్చితంగా ఒక మెడికల్ కాలేజీ ఉండే విధంగా సిఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్టణం కళాశాలలకు పర్మిషన్లు వచ్చాయని తెలిపారు. దీంతో 750 ఎంబిబిఎస్ సీట్లకు అడ్మిషన్లు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వైద్య కళాశాలలకు, ప్రభుత్వాస్పత్రులు సూపరింటెండెంట్లుకు, ప్రిన్సి పాల్‌కు విజయవాడలో బుధవారం అడ్మినిస్ట్రేటివ్ ట్రైనింగ్ ప్రోగామ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్య అతిధిగా పాల్గొన్న వైద్యశాఖామంత్రి విడదల రజిని మాట్లాడుతూ వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిందని తెలిపారు. వైద్యసేవలు ఇంకా మెరుగ్గా చేయడానికి ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసామన్నారు.

కోవిడ్ కాలంలో అద్భుతమైన వైద్యసేవలు అందించారన్నారు. రోగికి సంతృప్తి చెందితే మన జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వాస్పత్రులలో సేవలు పెరిగాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రజలకు చాలా ఉపయోకరంగా చేస్తున్నామని వెల్లడించారు. వైద్య, ఆరోగ్యరంగం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవలు కల్పించేందుకు నిత్యం తపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు గొప్పసేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం లోని పేద ప్రజలకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అపర సంజీవనిలా మారిందన్నారు. ఆరోగ్యశ్రీ, 104,108 వాహనాలు తదితర అంశాలపై ప్రభుత్వం నిరంతరం దృష్టి పెట్టి పనిచేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3,336 కోట్లు కేటాయించిందదన్నారు. గత ప్రభుత్వం కేవలం 1,059 ప్రోసీజర్లుకు మాత్రమే ఈ పథకం వర్తింపచేసిందన్నారు. అయినప్పటికి సేవలు అందించే విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. తమ ప్రభుత్వం కొత్తగా మరో 2,446 ప్రోసీజర్‌లను చేర్చిందన్నారు. దీంతో ఏకంగా 3,225 ప్రోసిజర్లుకు వైద్యం ఉచితంగా ప్రజలకు అందుతోందన్నారు.

గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏడాదికి రూ.1000 కోట్లు వరకు మాత్రమే ఖర్చు చేసేదన్నారు. తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం రూ.3వేల కోట్లుకుపైగా ఖర్చుచేస్తోందన్నారు. అదే విధంగా ఆరోగ్య ఆసరా కోసం రూ.445 కోట్లు, 108 వాహనాలనిర్వహణకు రూ.187కోట్లు, 104 వాహనాల నిర్వహణకు రూ.164 కోట్లు, ఇహెచ్ఎస్ కోసం రూ.140 కోట్లు చొప్పున ఖర్చు చేస్తోందన్నారు. ఎపిలో 2,061 ఆస్పత్రుల్లో, తెలంగాణలో 132, కర్ణాటకలో 49, తమిళ నాడులో 22 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. గతంలో ఎన్నడు జరుగనంతగా వైద్య శాఖలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 49వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసామని తెలిపారు. వైద్యానికి కావాల్సిన బడ్జెట్ పెంచామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ వైద్యసిబ్బంది కొరత ఉందని సమాచారం వచ్చినా అక్కడ ఆ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కృష్ణా నదీ యాజమాన్యబోర్డు సమావేశనికి హాజరైన ఎపి, తెలంగాణ అధికారులు

## ఇక కేంద్రం వంతు!

### ఎపి, తెలంగాణ నీటివాటా సమస్య కేంద్రానికి నివేదిస్తామన్న కెఆర్‌ఎంబి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** కృష్ణా జలాలలో రెండు రాష్ట్రాలకు నీటి వాటా తేల్చే అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని నదీ యాజమాన్య బోర్డు నిర్ణయించింది. జల విద్యుత్ ఉత్పత్తి, రూల్ కర్వ్, వరద సమయంలో నీటి లెక్కలకు సంబంధించి జలాశయాల నిర్వహణ కమిటీని మరోమారు సమావేశ పర్చాలని నిర్ణయించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 17వ సమావేశం బుధవారంనాడు హైదరాబాద్ జలసౌధలో జరిగింది. చైర్మన్ శివనందన్ కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఇఎన్సీ మురళీధర్, ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్‌కుమార్, ఈఎన్సీ నారాయణ రెడ్డి ఇతర సభ్యులు, ఇంజనీర్లు పాల్గొన్నారు. బోర్డుకు సంబంధించిన బడ్జెట్, ఉద్యోగులు, సిబ్బందికి భత్యాలు, ఆడిటింగ్ సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు.

తాగునీటి వినియోగాన్ని 20శాతంగానే పరిగణనలోకి తీసుకోవాలన్న తెలంగాణ వాదనపై సాంకేతికంగా అధ్యయనం చేయాలని బోర్డు నిర్ణయించింది. ఆర్డీఎస్ ఆధునీకరణపై సిడబ్ల్యూపీఆర్ఎస్ ద్వారా అధ్యయనాన్ని 3నెలలలోపు పూర్తి చేసి, వచ్చే సీజన్‌లో మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు. అత్యవసర మరమ్మతులు ఉంటే గుర్తించి తక్షణమే చేయాలని నిర్ణయం ≫2

### సిజిఎఫ్ నిధుల వినియోగం

## ఉత్తర్వులపై హైకోర్టు స్టే

**విజయవాడ,మే10,ప్రభాతవార్త ప్రతినిధి:** కామన్ గుడ్ ఫండ్ (సిజిఎఫ్) సొమ్మును దేవాదాయశాఖ కార్యక్రమాల నిర్మాణాలకు వినియోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై ఏపీ హైకోర్టు బుధవారం స్టేఇచ్చింది. సిజిఎఫ్ సొమ్ముతో దేవాదాయశాఖ కార్యాలయాలు ఎలా నిర్మిస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. సిజిఎఫ్ నిధులతో ప్రభుత్వాన్ని నడపలేరని స్పష్టం చేసింది. ఇప్పుడు నిర్మాణాలకు అనుమతిస్తే రేపటి రోజు ఆఫీసుల్లో స్టేషనరీ, వెహికిల్స్, పెట్రోల్‌కి కుడా ఈ సొమ్ము ఉపయోగిస్తారని వ్యాఖ్యానించింది. సిజిఎఫ్ నిధులను కార్యాలయాల నిర్మాణాలకు విడుదల చేయడంపై జర్నలిస్టు మంత్రిప్రగడ హైకోర్టులో పిల్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం పిటిషన్ విచారించింది.

నిబంధనల ప్రకారమే నిధులు వాడాలని, ఆ సొమ్మును దూపదీప నైవేద్యాలకే ఉపయోగించాలని పిటిషనర్ తరపున న్యాయవాది సోమయాజి వాదనలను విన్పించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం, దేవాదాయశాఖ కార్యాలయాల నిర్మాణానికి సిజిఎఫ్ నిధుల వినియోగంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిధుల వినియోగంపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధిస్తూ హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది.



అకాలవర్షాలకు పాడైన పంటను పరిశీలిస్తున్న పవన్ కల్యాణ్

## పాలకుల నిర్లక్ష్యానికి రైతు బలి

### ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### అన్నదాతకు అండగా 'జనసేన': పవన్

**అంబాజీపేట.(పి.గన్నవరం),మే 10, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలకు, పాలకుల నిర్లక్ష్యానికి బలయ్యేది 'రైతే'నని, అన్నదాతకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేనాని పవన్‌కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఓదార్చేందుకు జనసేనాని పవన్‌కల్యాణ్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో బాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం రాజులపాలెంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన వరి, వాణిజ్య పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక నిర్ణయా లకు అన్నదాతలు నిట్టనిలువునా ≫2

# దర్యాప్తు నిగ్గుతేల్చుతారా!

### భద్రత అంశాలను ఉల్లంఘించిన సిబ్బందిపై వేటుకు రంగం సిద్ధం

### ఆనందనిలయం వీడియో చిత్రీకరణ ఘటన దుమారం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల ఆనంద నిలయం పూర్తిగా వీడియో చిత్రీకరించిన ఘటనపై తిరుమల తిరుపతి దేవస్థానం నిఘాభద్రత విభాగం దర్యాప్తు నిగ్గుతేల్చుతారా?అనే సంశయం సంచలనంగా మారింది. ఘటన జరిగి మూడురోజులు కావస్తున్నా దీనిపై బుధవారం రాత్రి వరకు కూడా ఆ భక్తులు ఎవరనేది ఓ కొలిక్కితీసుకు రాలేకపోతున్నారు. అన్ని కోణాల్లో ఆలయంలోపల సిసి కెమెరాల పుటేజీలనుపరిశీలించినా సెల్‌ఫోన్‌తో వీడియో తీసిన భక్తులు ఎవరనేది మాత్రం ఆధారాలు సేకరించలేకపోతున్నారనేది విశ్వసనీయ సమాచారం. వీడియోచిత్రీకరించిన సమయంలో వైకుంఠద్వారం దాటిన తరువాత ఆనందనిలయం వెనుకవైపు, పాత పరకామణి, విమానవేంకటేశ్వరస్వామి వరకు భక్తుల సంచారం మాత్రం కనిపిస్తుంది.

అయితే ఈ భక్తులు ఎవరు, ఏప్రాంతం వారనేది కూడా తెలుసుకోలేక పోతూన్నారు. ఈ ఆధారాల కంటేమించి ఆలయ భద్రత అంశాలను ఉల్లంఘించేలా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-2,1లో నిశిత తనిఖీ కేంద్రాల వద్ద ఆదివారం రాత్రి వరకు విధులు నిర్వహించిన ఎస్‌పిఎఫ్, టిటిడి సెక్యూరిటీ, విజిలెన్స్ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారనేది ఇప్పుడు టిటిడి ≫2

## బెజవాడలో బిటెక్ విద్యార్థి దారుణ హత్య



మృతుడు జీవన్ (ఫైల్)

**విజయవాడ క్రైం,మే 10,ప్రభాతవార్త:** బెజవాడలో బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్న జీవన్ అనే విద్యార్థి మృతదేహం పెదపులిపాక ఇరుకు డొంక రోడ్డులో పూర్తిగా కాలిపోయిన స్థితిలో కనిపించడం స్థానికంగా సంచలనంకల్గించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి విచ్చేసారు. క్లూస్ టీం కూడ సంఘటనా స్థలానికి విచ్చేసింది. జీవన్ విజయవాడలోని సున్నపుబట్టీల వద్ద నివసిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. జీవన్‌కు ప్రేమ వ్యవహారమేదైనా ఉందా అనే దిశలో కూడ పోలీసులు కూపీలాగుతున్నట్లు సమాచారం. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా మంగళవారం కోల్‌కతాలో నివాళులర్పిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# కర్ణాటకలో నేడే పోలింగ్

≫ ఒకే విడతలో బుధవారం పోలింగ్ జరుగుతుంది. గతంలో 113 స్థానాలు గెలిచిన పార్టీ అధికారంకోసం మరోసారి పట్టుబిగిస్తోంది. ఇప్పటికే ఎన్నికల పోలింగ్‌కుసంబంధించి అన్ని రకాల ఏర్పాట్లుపూర్తిచేసిన యంత్రాంగం ఇవిఎం లను పోలింగ్‌కేంద్రాలకు తరలించారు. బెంగళూరు లోని ప్యాలెస్‌రోడ్డులోని పోలింగ్‌కేంద్రాల్లో ముఖ గుర్తింపును సైతం అమలుచేస్తున్నారు. మొత్తం 5.21 కోట్లమంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 2.59కోట్లమంది మహిళా ఓటర్లు కాగా 2.62 కోట్లమంది పురుషులున్నారు. కర్ణాటకలో తొలిసారి 9.17 లక్షలమంది ఈసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58,282 పోలింగ్‌స్టేషన్లను సిద్ధంచేసింది. వీటిలో 1320 కేంద్రాలను మహిళా అధికారరలే నిర్వహిస్తారు. స్టేషన్‌కు సగటున 883 మందిప్రజలు ఓట్లువేయనున్నారు. కర్ణాటకలోని మొత్తం ఓటర్లలో 17శాతం లింగాయత్‌లు, 15శాతం మంది వొక్కలిగలు, 35శాతం ఒబిసిలు, 18శాతం ఎస్సీఎస్టీలు, 12.92శాతం ముస్లింలు, మూడుశాతం బ్రాహ్మణులు ఉన్నారు. ఈసారి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ముఖ గుర్తింపు విధానాన్ని అమలుచేస్తున్నారు. ఈ వ్యవస్థలో పోలింగ్‌స్టేషన్‌లోని ఓటర్లు ఇసి చునావానా మొబైల్ అప్లికేషన్ ఉపయోగించాలి. ఇందుకోసం ఓటర్లు తమ ఫోటో గుర్తింపు కార్డు,నంబరు, మొబైల్ నంబర్ నమోదుచేసి ఓటిపిని జనరేట్‌చేయాలి. ఓటిపివచ్చినతర్వాత ఓటర్లు యాప్‌ద్వారా సెల్ఫీని అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుంది. ఓటరు బూత్‌కు చేరినపుడు వెరిఫికేషన్‌కోసం వారి ముఖాన్ని ముఖగుర్తింపు టెక్నాలజీ ఉపయోగించి స్కాన్‌చేస్తారు. ఓటరు ఎపిక్‌లోని ఫోటో, ఇసి డేటాబేస్‌లోని ఫోటోతో మ్యాచ్ అయితే ఓటరు ఎలాంటి అదనపుపత్రాలు అందించకుండానే ఓటువేయవచ్చు. దీనివల్ల పోలింగ్‌స్టేషన్లవద్ద వేచి ఉండే సమయం చాలవరకూ తగ్గుతుంది. క్యూలో నిలుచోవాల్సిన అవసరం ఉండదు. ఫేక్ ఓటింగ్, ఇతర అవకతవకలను అరికట్టవచ్చని అంచనా. అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి 224 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించింది. ప్రతిపక్ష కాంగ్రెస్ 223 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించితే దేవెగౌడ స్థాపించిన జనతాదళ్ సెక్యులర్ పార్టీ 207గురిని బరిలోకి దించింది. ఆమ్ ఆద్మీపార్టీ తరపున 209 మందిపోటీప దుతున్నారు. బిఎస్పీనుంచి 133మంది, జెడియునుంచి ఎనిమిది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిపిఐ నుంచి నలుగురు పోటీపడుతుండగా స్వతంత్రులు 918 మంది ఉన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలకు కలిపి మొత్తం 2613 మంది అభ్యర్థులుపోటీపడుతున్నారు. కర్ణాటకలో 224 సీట్లు ఉండగా మేజిక్ ఫిగర్ 113సీట్లు సాధించిన పార్టీ అధికారం చేపడుతుంది. ఎన్నికల్లోవిజయం కోసం అధికార బిజెపి చతురంగ బలాలను వినియోగించింది. ప్రధానిమోడీ ప్రత్యేకించి తన ఫోకస్ మొత్తంకర్ణాటకపైనే ఉంచారు. రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా రాహుల్ ప్రచారాన్ని హోరెత్తించింది. అస్వ స్థతతో ప్రచారానికి దూరంగా ఉన్న ఎఐసిసిమాజీ అధ్యక్షురాలు సోనియా సైతం ఈసారి రాహుల్ వెంట కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# అందరికి 'సంక్షేమం'

≫ కాల్‌సెంటర్ ప్రతినిధి సంప్రదింపులోకి వస్తారు.ఆయనకు సమస్యను చెప్పగానే ఫిర్యాదు నమోదు చేసుకుని వైఎస్సార్(యువర్‌సర్వీస్ రిక్వెస్ట్) ఐడిని కేటాయిస్తారు.ఎప్పటికప్పుడు అర్జీ స్టేటస్ గురించి ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదికి అప్డేట్ అవుతుంది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుగైన నాణ్యమైన పరిష్కారం చూపాలన్న తపనతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో మంగళవారం లాంఛనంగా కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు.ఈ సందర్భంగా తన కారా ్యలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లు,ఉన్నతాధికారులు,ఆయా ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రమంత్రులు,శాసనసభ్యులు,క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులతో సీఎం జగన్ వర్చువల్‌గా మాట్లాడుతూ సమస్యలను గమనిస్తే చాలా వరకు మానవ తప్పిదాలే అందుకు కారణమన్నారు.ప్రభుత్వం సమస్యలపై వినతి వచ్చినప్పుడు స్పందిస్తే, న్యాయంగా ధర ్మంగా ఉంటే ఎటువంటి సమస్యపైనా పరిష్కరించవచ్చునన్నారు.ఈ పద్దతిలో ప్రభుత్వం లేకపోతేన 90 నుంచి 95శాతం సమస్యలు వస్తాయన్నారు.పాదయాత్ర సందర్భంగా తాను అంశాలను గ్రహించానన్నారు.అందుకే ప్రభుత్వం ప్రజా సమస్యలదిశలోనే నిరంతరం పరిశ్రమిస్తుందన్నారు.,గత ప్రభుత్వ హయంలో జన్మభూమి కమిటీలు రెచ్చిపోయి వ్యవహరించాయి.పెన్షన్లు దగ్గర నుంచి సంక్షేమ పథకాల విషయంలో ఆర్థిక అరాచకత్వం జరిగేదన్నారు.ఒక పదకం ప్రయోజనం జరిగాలంటే జన్మభూమి కమిటీ పెద్దమనుషులు నువ్వు ఏ రాజకీయ పార్టీ అని ఆరా తీసేవారన్నారు.ఇళ్ళు,పెన్షన్లు అన్నింటిలోని అవినీతి,లంచగొండి తనం స్పష్టంగా కన్పించేవన్నారు.సంక్షేమ పథకాలను అరకొరగా ఇచ్చి,ఇంతకన్నా ఇవ్వలేమని తెలిపారన్నారు. నా సుదీర్ఘ పాదయాత్రలో ఇవ్వన్ని చూసామన్నారు.సంక్షేమ,అభివృద్ధి పథకాలను అర్హత ఉన్న వాళ్ళు ఎంతమంది ఉంటే,అంతమందికి ఇవ్వడం,తమ పార్టీ, వేరే పార్టీని చూడకుండా ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.అదే విధంగా మాట రాకుండా అమలు చేస్తున్నామన్నారు.లంచాలు లేకుండా ఇవ్వడం, సంతృప్తి స్థాయిలో ఇవ్వడం, గ్రామ స్థాయిలో ఇవ్వగలిగితే, అన్ని పరిష్కారాలు దొరుకుతాయని పరిపాలనలో మార్పులు తెచ్చామన్నారు.తనకు ఓటు వేసిన వారికి,వేయని వారికి తాము సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.జగనన్న మంచి చేస్తున్నాడని వారు భావిస్తే వారే తనకు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలో ఇవ్వగలిగితే, అన్ని సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని పరిపాలనలో మార్పులు తీసుకుని వచ్చామన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. వ్యవస్థలోకి లంచాలు, వివక్షలేని గొప్ప మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రైతు భరోసా కేంద్రాలు,విలేజీ క్లినిక్‌లు,ఫ్యామిలీ డాక్టర్,ఆస్పత్రుళ్ళలో వైద్యసేవలు,పిల్లలు చదువుతున్న పాఠశాలలు ఇతరత్రా మనం ఎదుర్కొంటున్న సమస్యలు కానివ్వండి ప్రజలు మరింత చేరువగా పరిపాలనను తీసుకుని వచ్చేలా ఈ నాలుగేళ్ళులో మన ప్రభుత్వ అడుగులు పడ్డాయన్నారు.అర్హత ఉన్న ప్రభుత్వ సేవలు అందకపోయినా, పథకాలు అందకపోయినా, ఆరోగ్యశ్రీ,పెన్షన కానుక, భూమి రికార్డులు ఇలా ఎలాంటి సేవ అయినా, మనం ప్రయత్నం చేసినప్పటికి కుడా మనకు ఫలితాలు రాని పక్షంలో నేరుగా మీ జగన్‌కు,మీ అన్నకే,మీ తమ్ముడికు,మీ ఇంట్లో మీ బిడ్డ కే ఫోన్ కొట్టండన్నారు.1902కు ఫోన్ కొడితే,నేరుగా సీఎంఓ కే వస్తుందన్నారు.పరిష్కారం ఈ స్థాయిలో చూపించే గొప్ప ఆలోచనకు అడుగులు వేస్తున్నామన్నారు. మీరు ప్రయత్నం చేసినా పరిష్కారం కాని సమస్యలు నేరుగా తన దృష్టికే వస్తాయని సీఎం జగన్ తెలిపారు. కాల్ చేసాక మీకు వైఎస్సార్ రిఫరెన్స్ ఐడీ నెంబరు వస్తోందన్నారు.మీ ఫిర్యాదుకు అంత గౌరవం ఇస్తూ వైఎస్సార్ పేరు పెట్టామన్నారు. మీసమస్యను నా సమస్యగా భావించి,దాన్ని ఎక్కడిక్కడ ట్రాక్ చేస్తామన్నారు. నేరుగా సీఎంవోనే దీన్ని ట్రాక్ చేస్తోందన్నారు. ప్రతి అడుగులో కుడా ఎస్ఎంఎస్ ద్వారా, ఐవీఆర్ఎస్ ద్వారా మీ ఫిర్యాదు పరిష్కారంపై ఎప్పటికప్పుడు మెసేజ్‌లు, సందేశాలు వస్తాయన్నారు.లేని పక్షంలో నేరుగాను చూడవచ్చునన్నారు.మండలాలు, జిల్లాలు, రాష్ట్ర సచివాలయాల్లో ,సీఎంవోలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు పెట్టామన్నారు.సీఎంవో, సీఎస్, డీజీపి ముగ్గురు కుడా సమీక్షలు చేసి,ఈ కార్యక్రమాన్ని మరింత బలీయంగా ముందుకు తీసుకుని వెళ్తారన్నారు. ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లలో ప్రతి చోటా కుడా మీ సమస్య పరిష్కారాన్ని మానిటరింగ్ చేస్తారన్నారు.సమస్యకు పరిష్కాం వచ్చే విధంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు.సమస్య పరిష్కారం అయ్యాక, మీకు ఫోన్ చేసి,మీ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారన్నారు. జగనన్న చెబుదాం కార్యక్రమంలో ఇవన్ని కుడా జరుగుతాయన్నారు. వీటన్నింటి ద్వారా ప్రజలకు ఇంకా మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానన్నారు.ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న తన దగ్గర నుంచి మొదలు పెడితే, అంతా ప్రజలకు సేవలకు అందించడానికి తామున్నా మన్నారు. కేవలం అధికారాన్ని చెలాయించడానికి కాదన్నారు.సచివాలయంలోని అధికారి నుంచి వాలంటీర్ వరకూ కుడా ప్రజలకు సేవకులమేనన్నారు. ప్రజలుముఖంలో చిరునవ్వులకోసమే తమ ప్రభుత్వం ఉందన్నారు.ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వమన్నారు. భాగస్వాములైన అధికారులందరిని కుడా కోరేది ఒక్కటేనన్నారు. అంతా కలసి కట్టుగా ఒక్కటై ప్రతిముఖంలో చిరునవ్వులు చూడాలన్నారు.ప్రభుత్వ ప్రతిష్టను మరింత పెంచే విధంగా సహకరిస్తోందన్నారు.ప్రభుత్వానికి మరింత సమర్థతను పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు.జిల్లాలకు 'జగన్నకు చెబుదాం' కార్యక్రమ పర్యవేక్షణ కోసం జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు.క్రమం తప ్పకుండా జిల్లాలకు వస్తార న్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సమర్ధవంతంగాఅమలయ్యే విధంగా చూస్తారన్నారు. మంత్రి గుడివాడ అమర్నాధ్.డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎంవో కార్యాలయ కీలకాధికారులు,ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి ఎలికోహెన్ మంగళవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ దృశ్యం

# వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి మంచి వేదిక 'జగనన్నకు చెబుదాం': మంత్రి బొత్స

విజయనగరం, మే9 ప్రభాత వార్త : ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు పరిష్కరించుకొనేందుకు జగనన్నకు చెబుదాం ఒక మంచి వేదిక అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రజలు తమ సమస్యలను 1902 నెంబరుకు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ నెంబరుకు ఫోన్‌చేసి తెలియజేస్తే ఆ సమస్య నేరుగా సీఎం కార్యాలయానికి చేరుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక మెరుగైన వేదికను ఏర్పరిచే లక్ష్యంతోనే జగనన్నకు చెబుదాం తీసుకువచ్చామన్నారు. తాడేపల్లి నివాసం నుంచి మంగళవారం జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు, జిల్లాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలకు నియమితులైన ప్రత్యేక అధికారులు ఆయా వ్యవస్థల బలోపేతంపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు స్పందనలో ఇచ్చే వినతులు ఏ కారణం వల్లయినా పరిష్కారం కానట్లయితే అటువంటి వినతులను సీఎం కార్యాలయ స్థాయిలో వాటికి పరిష్కారం చూపేందుకే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, శాసనసభ్యులు బడుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పి.సురేష్ బాబు, జిల్లా ప్రత్యేక అధికారి, పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.సి.ఎం.ఎస్. మాజీ ఛైర్మన్ కె.వి.సూర్యనారాయణ రాజు, ఏ.పి.టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రేగాన శ్రీనివాసరావు, డిఆర్ఓ ఎం.గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:09/05/23

| DAY - SINGAM SERIES Dr No:186 | DAY - KUIL SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.100000/- 775328 | 1st Prize Rs.100000/- 564531 |
| 2nd Prize Rs.7000/- 04895 | 2nd Prize Rs.7000/- 98529 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11468 22537 27714 35422 38078 | 10812 13551 18300 24150 31861 |
| 50308 58606 69870 79992 94841 | 79403 86739 87931 93236 96790 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1025 1108 1365 3399 4546 6212 6851 | 1041 2034 3051 3760 3806 3889 6082 |
| 7685 9521 9518 | 7277 9435 9863 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0595 1241 2192 2703 3372 4063 4231 | 0761 1383 2312 2444 2651 3722 3924 |
| 7644 8261 8792 | 6479 7022 7538 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0156 1885 3393 4371 6334 7774 9509 | 0007 2354 3577 5463 6832 8284 9423 |
| 0341 1938 3397 4441 6399 7856 9523 | 0204 2419 3907 5524 6834 8393 9485 |
| 0358 1982 3471 4566 6442 7907 9616 | 0280 2533 3970 5531 7032 8526 9537 |
| 0404 2010 3546 4653 6451 7987 9747 | 0311 2654 3999 5571 7108 8680 9580 |
| 0562 2109 3702 5042 6486 8369 9783 | 0400 2678 4201 5645 7225 8919 9656 |
| 0626 2298 3752 5301 6725 8637 9856 | 0424 2749 4255 5725 7272 8988 9811 |
| 0758 2510 3756 5489 6745 8673 9859 | 0504 2782 4290 5806 7275 9090 9822 |
| 0862 2643 3759 5638 6898 8864 9922 | 0628 2824 4310 6097 7397 9097 9864 |
| 0959 2647 3810 5703 7006 8898 9971 | 0639 2855 4697 6218 7428 9113 9896 |
| 1028 2772 3824 5842 7117 9118 9986 | 0715 3035 5188 6328 7513 9160 9900 |
| 1318 2857 3949 6009 7409 9120 | 1048 3046 5234 6331 7517 9245 |
| 1323 2861 4058 6073 7434 9233 | 1687 3047 5271 6342 7613 9252 |
| 1574 3126 4068 6078 7561 9355 | 1752 3072 5290 6366 7839 9275 |
| 1776 3279 4170 6121 7725 9464 | 2072 3120 5327 6489 8018 9317 |
| 1858 3379 4238 6124 7753 9482 | 2144 3423 5432 6744 8268 9332 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:09/05/23

| DAY - ROSA SERIES Dr No:186 | DAY - DEAR SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.100000/- 667723 | 1st Prize Rs.100000/- 236845 |
| 2nd Prize Rs.7000/- 27859 | 2nd Prize Rs.7000/- 18804 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08767 09945 24092 31120 47907 | 10975 24200 32916 36692 53697 |
| 53592 58893 72554 79635 98207 | 55665 68540 70162 87025 93070 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1254 3370 3432 5868 5948 6112 8949 | 2827 4723 5163 5603 5775 6662 7834 |
| 9003 9057 9672 | 9013 9515 9816 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0776 2143 3023 4289 4455 5625 8643 | 1360 1994 2007 2574 3214 5498 5611 |
| 9696 9753 9882 | 6938 8720 9652 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 1815 3639 4772 6279 7139 8751 | 0195 1682 3377 4977 6254 7343 9057 |
| 0086 1884 3808 4865 6312 7165 8807 | 0210 1702 3575 5065 6545 7347 9149 |
| 0092 2030 3810 4947 6609 7221 8814 | 0212 2206 3578 5157 6569 7742 9191 |
| 0168 2135 3815 5037 6628 7438 8898 | 0337 2276 3619 5217 6633 8061 9247 |
| 0194 2173 3831 5238 6653 7478 8932 | 0351 2329 3713 5222 6652 8301 9279 |
| 0359 2198 3918 5489 6657 7547 9015 | 0482 2672 3914 5339 6714 8429 9291 |
| 0396 2319 4060 5646 6689 7688 9086 | 0529 2677 3965 5343 6752 8501 9385 |
| 0617 2525 4204 5653 6694 7716 9369 | 0593 2685 4171 5347 6788 8609 9455 |
| 0659 2544 4547 5704 6699 7746 9924 | 0931 2778 4493 5627 6913 8626 9675 |
| 0714 2574 4557 5934 6861 8189 9953 | 0951 2809 4539 5731 6953 8635 9873 |
| 0984 2950 4641 5939 6865 8280 | 1239 2832 4773 5767 6986 8659 |
| 0995 3161 4650 6033 6928 8304 | 1267 2885 4774 5838 7004 8667 |
| 1280 3244 4692 6046 6952 8331 | 1400 3138 4775 5920 7151 8858 |
| 1368 3467 4720 6207 7068 8489 | 1438 3310 4779 6013 7206 8870 |
| 1417 3637 4734 6230 7088 8562 | 1566 3315 4896 6021 7231 8941 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:09/05/23

| DAY - THANGAM SERIES Dr No:186 | DAY - VAIRAM SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.100000/- 326159 | 1st Prize Rs.50000/- 728296 |
| 2nd Prize Rs.7000/- 01541 | 2nd Prize Rs.7000/- 63310 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04074 16752 19006 20650 47192 | 20392 20596 27594 29690 35169 |
| 66574 68582 74376 88579 99610 | 39001 63041 64617 87421 87594 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0010 0067 2366 2719 3028 4333 6659 | 1434 2891 3155 4878 6228 7956 8159 |
| 7774 9147 9758 | 8640 8879 9110 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1298 2878 5921 6377 7148 7223 7977 | 2050 2312 2606 2839 4490 4804 6229 |
| 8292 8397 8740 | 6485 7098 8770 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0218 1119 2090 3377 5634 7075 9267 | 0170 1264 3419 4448 6270 7729 8638 |
| 0307 1285 2146 3485 5749 7108 9281 | 0249 1346 3570 4459 6278 7775 8796 |
| 0337 1310 2277 3610 5780 7622 9286 | 0293 1377 3636 4876 6283 7781 8974 |
| 0388 1505 2329 4248 5781 7905 9352 | 0300 1508 3694 4993 6336 7791 8990 |
| 0454 1543 2341 4429 5852 7908 9544 | 0528 1534 3725 5115 6443 7841 9237 |
| 0490 1593 2462 4512 5895 7937 9652 | 0551 1587 3749 5156 6615 7843 9302 |
| 0591 1614 2556 4603 5968 8014 9683 | 0557 1837 3750 5232 6756 7914 9347 |
| 0645 1702 2625 4682 6072 8394 9774 | 0635 1961 3812 5265 6831 7954 9384 |
| 0870 1712 2700 5024 6138 8439 9841 | 0640 2377 3887 5411 6856 8002 9953 |
| 0875 1720 2966 5041 6242 8611 9891 | 0682 2585 3935 5685 6882 8066 9994 |
| 0880 1807 3034 5049 6479 8728 | 0687 3095 3961 5827 6962 8132 |
| 0941 1827 3037 5121 6547 9058 | 0763 3114 3982 5874 6991 8377 |
| 0946 1841 3056 5183 6822 9115 | 0933 3154 4190 5982 7381 8429 |
| 1105 1857 3244 5316 6837 9122 | 1013 3181 4192 6226 7503 8602 |
| 1106 1905 3271 5435 6868 9139 | 1134 3189 4226 6258 7610 8615 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:09/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:186 | DAY - MANI SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.50000/- 717641 | 1st Prize Rs.50000/- 551252 |
| 2nd Prize Rs.7000/- 19719 | 2nd Prize Rs.7000/- 25146 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06283 16480 18505 22105 23184 | 02297 28350 31435 41420 56339 |
| 35341 38779 42880 61337 72562 | 61571 65609 66507 68162 89374 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0146 1004 4365 5123 5508 7916 8739 | 1847 1978 2367 2553 2793 5455 6797 |
| 8843 9310 9609 | 7991 8627 9783 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0140 0386 1271 2107 4142 4704 6026 | 4986 5074 5355 7100 7106 7410 8160 |
| 6045 9302 9626 | 8187 8371 9672 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 2275 3203 4588 5768 7325 8990 | 0154 1399 1958 3413 5875 7013 8242 |
| 0092 2341 3233 4666 5806 7675 9021 | 0312 1449 1987 3593 5893 7134 8323 |
| 0241 2375 3291 4876 5919 7708 9177 | 0322 1570 2334 3595 5894 7142 8369 |
| 0245 2380 3794 4887 5975 7711 9207 | 0358 1607 2397 3688 5913 7181 8708 |
| 0261 2397 3864 4984 6040 7739 9239 | 0378 1619 2432 3690 6028 7251 8753 |
| 0272 2517 3893 5216 6050 8008 9327 | 0396 1628 2491 3742 6121 7330 8808 |
| 0832 2559 3958 5254 6159 8039 9333 | 0421 1639 2671 3745 6413 7387 8813 |
| 1248 2606 4005 5328 6287 8193 9853 | 0481 1642 2744 3908 6519 7611 8893 |
| 1371 2773 4149 5436 6312 8234 9854 | 0611 1692 2877 3914 6631 7716 8915 |
| 1609 2823 4154 5451 6313 8368 9928 | 0795 1725 3002 3934 6746 7800 9174 |
| 1798 2843 4252 5519 6548 8409 | 0868 1760 3007 4148 6750 7826 |
| 1804 2894 4374 5628 6749 8520 | 0883 1875 3069 4372 6755 7918 |
| 1829 2899 4418 5649 7001 8629 | 0922 1894 3143 4481 6822 8041 |
| 2055 3006 4532 5739 7124 8633 | 0973 1907 3321 4501 6959 8153 |
| 2242 3069 4578 5743 7280 8791 | 1085 1925 3338 5287 7009 8237 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:09/05/23

| DAY - KUMARAN SERIES Dr No:186 | DAY - VISHNU SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.50000/- 936136 | 1st Prize Rs.50000/- 734400 |
| 2nd Prize Rs.7000/- 27939 | 2nd Prize Rs.7000/- 56311 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03416 06288 40132 49611 49833 | 20624 21851 36918 50300 51403 |
| 56007 57736 70587 80332 80356 | 53926 63880 84832 85994 91485 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0384 2101 2516 2915 3381 3452 3653 | 3212 3596 3710 3816 3924 4020 5848 |
| 7844 8076 9041 | 6315 6692 7488 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2032 2611 3187 3309 6197 6818 7027 | 1462 2221 4182 4570 4916 6508 6613 |
| 7065 8275 9742 | 7860 7882 9990 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0067 1260 2735 4009 5970 7720 9192 | 0095 1591 2726 4297 5677 7182 8985 |
| 0165 1404 2835 4059 6031 7810 9371 | 0293 1745 2802 4343 5711 7403 8993 |
| 0273 1433 2913 4171 6126 7857 9474 | 0360 1809 3094 4378 5728 7423 9007 |
| 0289 1569 2996 4174 6330 8028 9509 | 0630 1886 3199 4424 5858 7527 9116 |
| 0304 1636 3050 4175 6367 8304 9589 | 0707 1944 3208 4564 5974 7682 9491 |
| 0439 1914 3130 4203 6744 8329 9595 | 0926 1968 3275 4749 5993 7750 9613 |
| 0483 1928 3176 4784 6846 8521 9613 | 1006 2072 3323 4831 6051 7875 9629 |
| 0489 1972 3429 4851 6868 8562 9642 | 1171 2104 3446 4876 6062 7922 9739 |
| 0560 2202 3538 4879 6874 8596 9786 | 1241 2355 3478 5034 6151 7997 9754 |
| 0629 2213 3610 5180 6961 8698 9860 | 1249 2387 3493 5236 6372 8227 9899 |
| 0650 2324 3727 5238 6979 8733 | 1369 2439 3547 5288 6420 8228 |
| 0743 2363 3749 5275 7006 8807 | 1401 2533 3644 5375 6681 8315 |
| 0764 2381 3756 5330 7194 8867 | 1450 2563 3748 5392 6810 8665 |
| 0920 2419 3978 5558 7248 8884 | 1461 2686 3758 5515 6813 8788 |
| 1203 2671 3996 5728 7667 9005 | 1472 2713 3888 5530 7168 8809 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:09/05/23

| SWARNALAXMI SERIES Dr No:186 | DAY - LION SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.50000/- 735920 | 1st Prize Rs.50000/- 523912 |
| 2nd Prize Rs.7000/- 57515 | 2nd Prize Rs.7000/- 34980 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13534 24328 35487 46940 57236 | 12801 23145 34671 45844 56569 |
| 68104 68635 81346 81844 92709 | 67223 78672 89462 91544 91703 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1236 1348 3119 3415 5405 6273 8049 | 1303 1991 2093 2757 4736 5905 8068 |
| 8738 8963 9575 | 8384 8442 8620 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0495 1138 1689 4098 5186 6176 7980 | 0511 2958 4303 4471 4749 4901 4939 |
| 8043 8754 9898 | 5722 7940 8477 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0046 1901 3009 4573 6066 7350 9269 | 0137 1541 3094 4485 6453 7903 9052 |
| 0150 2091 3136 4609 6073 7487 9311 | 0266 1643 3173 4729 6571 7989 9131 |
| 0187 2161 3158 4685 6279 7543 9314 | 0307 1905 3437 4984 6671 8003 9181 |
| 0239 2168 3159 4807 6292 7591 9349 | 0404 1913 3553 5115 6857 8118 9314 |
| 0344 2247 3291 4860 6444 7675 9493 | 0474 2160 3590 5153 6975 8123 9481 |
| 0432 2301 3853 5022 6687 7710 9608 | 0643 2179 3718 5281 7021 8293 9572 |
| 0863 2407 3901 5255 6708 7948 9651 | 0681 2239 3763 5408 7174 8443 9611 |
| 1080 2489 3947 5480 6715 8380 9667 | 0936 2271 3855 5565 7314 8447 9703 |
| 1219 2507 3955 5526 6843 8422 9953 | 0956 2491 3894 5698 7392 8470 9763 |
| 1390 2521 3972 5543 6855 8717 9994 | 0964 2734 3958 5805 7467 8594 9977 |
| 1599 2601 4017 5578 7067 8768 | 1228 2775 3978 5812 7615 8769 |
| 1653 2619 4196 5681 7103 8844 | 1254 2789 4051 6017 7657 8784 |
| 1657 2687 4224 5830 7124 9118 | 1266 2848 4261 6164 7678 8813 |
| 1740 2723 4456 5871 7150 9165 | 1331 2870 4289 6262 7712 8856 |
| 1827 2999 4515 5888 7276 9240 | 1427 3093 4461 6402 7726 8899 |

# 'ఉగ్ర' కలకలం!

≫వీరిని మధ్యప్రదేశ్ ఎటిఎస్ పోలీసులు విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఈ ఘటనపై తెలంగాణ పోలీసు శాఖ ఎలాంటి ప్రకటన విడుదల చేయక పోవడం గమనార్హం.

హైదరాబాద్ కేంద్రంగా మరోసారి ఉగ్రవాదుల కుట్ర భగ్నమయ్యింది. ప్రపంచ దేశాలను కొంతకాలం క్రితం వరకు వణికించిన ఐసిస్ తరహాలో ఉగ్రవాదాన్ని పెంచి పో షించేందుకుగానూ మధ్య ఆసియా, తూర్పు ఆసియాలోని పలు దేశాల్లో బలంగా వున్న హెచ్‌యుటి భారత్‌లో వేళ్లూనుకునేందుకు ప్రయత్నాలు చేయడంపై పక్కా సమాచారం అందుకున్న కేంద్ర నిఘా వర్గాలు దీనిపై మధ్యప్రదేశ్, తెలంగాణ పోలీసులను అప్రమత్తం చేశాయి. 2010లో ఢిల్లీలోని బాట్లా హౌస్ వద్ద ఇజ్రాయిల్ రాయబా రులతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఆ దేశానికి చెందిన వారు గుమికూడిన చోట్ల ఇదే హెచ్‌యుటి ఉగ్రవాదులు పేలుడుకు పాల్పడడం సంచలనం రేపింది. ఈ ఘ టనలో పలువురు గాయపడడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అంతకు ముందు ముంబాయిలోని తాజ్‌మహల్ హోటల్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఎస్ఐ ఉ గ్రవాదులు దాడులు చేసిన సమయంలోనూ ఇజ్రాయిల్ దేశస్థులను టెర్రరిస్టులు టార్గెట్ చేశారు. ముంబాయి దాడుల్లో మరణించిన వారిలో ఇజ్రాయిల్ దేశానికి చెందిన వారు కూడా వున్నారు. ఇక తాజా విషయానికి వస్తే హెచ్‌యుటి కొంత కాలంగా భారత్‌లో బలపడేందుకు ప్రయత్నాలు చేయసాగింది. ఐసిస్ తరహాలో తాము బలపడాలని హెచ్‌యుటి లక్ష్యం. ఈ క్రమంలోనే పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఈ సంస్థకు పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు వున్నారు. అయితే భారత్‌లో ఈ సంస్థ ఆటలు సాగడం లేదు. 2010లో ఢిల్లీలో ఇజ్రాయిల్ దేశస్థులను టార్గెట్ చేయడంలో కొంతమేర సఫలమైనా ఆ తరువాత హెచ్‌యుటి కదలికలపై కేంద్రం నిఘా వుంచ డంతో పలుచోట్ల పలువురు అరెస్టయ్యారు. ఈ సంస్థకు చెందిన కొందరు ఉగ్రవాదులు భోపాల్‌తో పాటు హైదరాబాద్‌లో మకాం వేసినట్లు, వీరంతా ఆయా ప్రాంతాల లోని యువతను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నాలు చేయసాగారు. ఇందులో భాగంగా మహమ్మద్ సలీం అనే వైద్యుడు నగరంలోని ఓ ప్రముఖ వైద్య కళాశాల లో కీలక విభాగానికి హెచ్‌ఓడిగా వున్నాడు. ఇతగాడు ఆ కాలేజిలో అనేక మంది యువకులను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నించినట్లుగా సమాచారం. ఇదే సమ యంలో పాతబస్తీలో డెంటిస్టుగా వున్న షేక్ జునైద్, జగద్గిరిగుట్టలో వుంటున్న అబ్దుల్ రహమాన్ (ఇతను ఓ బడా సంస్థలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు), నగరంలోని పలుచోట్ల రోజువారి కూలీలుగా పనిచేస్తున్న అబ్బాస్, హమీద్‌లు కూడా హెచ్‌యుటిలో కీలకంగా వున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కాగా ఈ సమా చారం ఆధారంగా మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ పోలీసులు మంగళవారం నాడు హైదరాబాద్‌లోని పలుచోట్ల సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి ఈ ఐదుగురిని అరెస్టు చేశారు. వీరితో పాటు వున్న సల్మాన్ అనే వ్యక్తి పారిపోగా అతని కోసం గాలించసాగారు. కాగా పట్టుబడ్డ ఐదుగురు ఉగ్రవాదుల వద్ద ఎయిర్ పిస్తళ్లతో పాటు పిల్లెట్లు, జీహాది సాహిత్యం, కొంత పేలుడు సామాగ్రి, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. వీరిని వెంటనే విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఇదే సమ యంలో వీరి అనుచరులు 11 మందిని భోపాల్‌లో అక్కడి పోలీసులు అరెస్టు చేశారు.

**దేశంలో అల్లర్లు సృష్టించేందుకు హెచ్‌యుటి కుట్ర: ఎంపి హోం మంత్రి మిశ్రా వెల్లడి:** ఇదిలా వుండగా మధ్యప్రదేశ్‌తో పాటు తెలంగాణలో తమ రాష్ట్ర పోలీసులు హెచ్‌యుటి ఉగ్రవాదుల కోసం దాడులు నిర్వహించారని, ఈ సందర్భంగా 16 మంది ఉగ్రవాదులు పట్టుబడ్డారని మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తం మిశ్రా మంగళవారం సాయంత్రం భోపాల్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. పట్టుబడ్డ ఉగ్రవాదు ల్లో 11 మంది భోపాల్‌లో, ఐదుగురు తెలంగాణలో దొరికారని ఆయన తెలిపారు. వీరంతా హెచ్‌యుటికి చెందిన ఉగ్రవాదులని ఆయన తెలిపారు. దేశంలో అల్లర్లు సృష్టిం చేందుకు, షరియా చట్టాన్ని అమలు చేసేందుకు ఈ సంస్థ ప్రయత్నిస్తోందని ఆయన తెలిపారు. కేంద్రనిఘా వర్గాలు అందించిన సమాచారం మేరకు తాము ఈ దాడు లు నిర్వహించి, 16 మంది ఉగ్రవాదులను పట్టుకున్నామని, వీరిని విచారిస్తున్నామని, వీరి కుట్రలను చేధిస్తామని మిశ్రా వెల్లడించారు. హెచ్‌యుటి ఆటలు సాగనివ్వబోమని ఆయన తెలిపారు.

# 12వ తరగతిలో 600కు 600 సాధించిన నందినిని అభినందించిన స్టాలిన్

## ఉన్నత చదువులకు సాయం చేస్తానని హామీ

**చెన్నై, మే 9:** తమిళనాడు ప్లస్ టు ఫలితాల్లో 600కు 600 మార్కులు సాధించిన విద్యార్థిని ఎస్.నందినిని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అభినందించారు. 12వ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలో టాపర్‌గా నిలిచిన నందినికి ఉన్నత చదువులకు అవసరమైన సాయం చేస్తామని స్టాలిన్ హామీ ఇచ్చారు. ప్లస్ టులో ఆరు సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కుల చొప్పున సాధించిన నందిని మంగళవారం ఉదయం తన కుటుంబసభ్యులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యాశాఖ అధికారులతో కలిసి సిఎం స్టాలిన్ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడిన స్టాలిన్..నందినిని చూసి గర్వపడుతున్నా నన్నారు. తదుపరి చదువులకు ఏ సాయం కావాలన్నా తనను సంప్రదించాలని స్టాలిన్ సూచించారు.

దిండిగల్లు జిల్లాకు చెందిన నందిని తండ్రి కార్పెంటర్‌గా పనిచేస్తున్నారు. అన్నామలైయార్‌మిల్స్ బాలికల హయ్యర్ సెకండరీ స్కూల్‌లో చదివిన నందిని..తమిళ్, ఇంగ్లీష్, ఎకనామిక్స్, కామర్స్, అకౌంటెన్సీ, కంప్యూటర్ అప్లికేషన్ సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించింది. ఈ క్రమంలో ఆమెకు ఫోన్ చేసి అభినందించిన స్టాలిన్ ఆహ్వానించగా.. వారు సిఎం కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా నందినికి స్టాలిన్ బహుమతులు అందించారు.

చదువు ఎవరూ దొంగతనం చేయలేని ఆస్తి అని పలు సందర్భాల్లో తాను చెప్పిన విషయాన్ని స్టాలిన్ గుర్తు చేశారు. విద్యనే ఆస్తిగా భావించి చదివానని ఆ బాలిక ఓ ఇంటర్వ్యూలో చెప్పడం చూసి గర్వపడుతున్నానన్నారు. టాపర్‌గా నిలిచిన నందినిని అభినందించిన వీడియోను స్టాలిన్ తన ట్విట్టర్‌లో షేర్ చేశారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నందినిలాంటివారు తమిళనాడు గౌరవ చిహ్నాలని స్టాలిన్ అభివర్ణించారు. స్టాలిన్‌తో సమావేశం అనంతరం నందిని విలేకర్లతో మాట్లాడారు. స్టాలిన్‌తో సమావేశం కావడం, ఆయన నుంచి గిఫ్టులు అందుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని నందిని అన్నారు. తాను సాధించిన విజయం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకే అంకితమన్నారు. తాను ఆడిటర్ కావాలనుకుంటున్నట్లు నందిని తెలిపారు.

## వారం - వర్జ్యం

**10-5-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె భరణి

పంచమి మ.03-15; పూర్వాషాఢ సా.05-48

వర్జ్యం రా.01-17 ల 02-46

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు.

**కన్య:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**తుల:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. పాత రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**ధనస్సు:** వ్యాపారులకు బాగుంటుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**కుంభం:** కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం కొరవడుతుంది.

**మీనం:** సామాన్య ధన లాభం. దేశ సంచారం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాజీవ్‌నగర్ పట్టాల కుంభకోణంలో అల్లూరయ్య అరెస్టు

## భారీ ఎత్తున కుంభకోణం: సమగ్ర విచారణతోనే వాస్తవాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ మల్లికార్జున

పి.మహేష్‌బాబులు బుధవారం తెలిపారు. టూ టౌన్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కుంభకోణంలో పట్టణానికి చెందిన మరో పది నుంచి 12 మంది ఉన్నారని వారందరిని అదుపులో తీసుకొని విచారిస్తే తప్ప పూర్తి సమాచారం ఎన్ని పట్టాలు అమ్ముకున్నారు? అనేది బహిర్గతం అవుతుందని సిఐ మల్లికార్జున్ వివరించారు. రాజీవ్ నగర్‌లో భారీ ఎత్తున కుంభకోణం జరిగిందనేది వాస్తవమన్నారు. తమ విచారణ నివేదికలను ఉన్నతాధికారులకు పంపి వారి ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతోనే వాస్తవాలు వెలుగుచూడగలవన్నారు.

**అక్రమాలు జరిగిందిలా**

శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో సాగుతున్న అక్రమ వ్యాపారాలకు సంబంధించి ఎలా జరిగాయన్నది తమ ప్రాథమిక విచారణలో వెల్లడైన అంశాలను సిఐ మల్లికార్జున వివరించారు. శ్రీకాళహస్తిలో జరుగుతున్న రాజీవ్‌నగరలోని నిరుపేదల పట్టాలు, భూముల క్రయ విక్రయాలకు సంబంధించి పలువురు స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డికి పలుమార్లు ఫిర్యాదులు చేసారని వివరించారు. ఆయన ఇక్కడ నిరుపేదలకు సంబంధించి జరుగుతున్న అన్యాయాన్ని గురించి అధికారులకు సూచించి విచారణ జరపమన్నారని వివరించారు. ఈ నేపథ్యంలో అక్కడ పని చేస్తున్న విఆర్‌ఓ బాలమురళీకృష్ణ రాజీవ్‌నగర్ భూముల విక్రయాలకు సంబంధించి ప్రధానసూత్రధారి శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ అల్లూరయ్య అని తహశీల్దార్ రూప్‌చంద్‌కు నివేదికలివ్వటంతో ఆయన వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారని తమ సహాయంకోరారని వివరించారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ రూప్‌చంద్, తొట్టంబేడు తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తి మున్సిపాలిటి కమిషనర్ బి.బాలాజి నాయక్, తాను ఇక్కడ విచారణ జరిపామన్నారు. అల్లూరయ్య వద్ద మొదటి రోజు 320 పట్టాలు స్వాధీనం చేసుకున్నామని ఆ తరువాత మరో ఇంటిలో మరో 1300 పట్టాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. తాము స్వాధీనం చేసుకున్న ఇంటి పట్టాలు అన్ని ఒరిజినలే అని సిఐ వివరించారు. దీంతో అల్లూరయ్యపై ఛీటింగ్‌కేసును నమోదు చేసి మంగళవారం రాత్రి అరెస్టు చేసినట్లు రిమాండ్‌కు పంపుతున్నట్లు వివరించారు.

**అల్లూరయ్యవద్ద పట్టాలు ఎలా వచ్చాయంటే**

అల్లూరయ్య వద్ద ఒరిజినల్ పట్టాలు ఎలా వచ్చాయనే ప్రశ్నకు సిఐ సమాధానం చెబుతూ గతంలో అల్లూరయ్య హౌసింగ్‌శాఖలో తాత్కాలిక ఉద్యోగిగా పని చేసేవాడని అయితే అక్కడ అధికారికి ఎంతో నమ్మిన బంటుగా ఉండేవాడని వివరించారు. హౌసింగ్ కార్యాలయం పలుమార్లు మార్చారన్నారు. ఈ మార్పు సందర్బంగా లబ్దిదారులు హౌసింగ్ రుణాల కోసం అందించిన ఒరిజినల్ పట్టాలను తమ వద్ద భద్రపరచుకున్నారని వివరించారు ఇప్పటి వరకు తాము అల్లూరయ్యను విచారించగా ఓ వందలోపు పట్టాలను స్థలాలను విక్రయించినట్లు వివరించారన్నారు. అయితే గతంలో కొందరు రాజకీయ నాయకులు తమ పలుకుబడితో పట్టాల జారి సమయంలో తమ బంధువుల పేరుతో బినామి పేర్లతో వందల పట్టాలు తీసుకున్నట్లు తమ ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. వాటిని కొందరు విచ్చల విడిగా విక్రయించుకుంటుండగా ఇటీవల మరి కొందరు అక్రమార్కులు తయారయ్యారన్నారు. పట్టణంలో సుమారు 10నుంచి 20 మంది వరకు 'రాజీవ్‌నగర్'లో తిష్టవేసి ఖాళీ జాగా కనబడితే చాలు క్రయ విక్రయాలు జరుపుతున్నారని సిఐ ఒ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తాము అల్లూరయ్యను విచారిస్తున్న సమయంలో పలువురి పేర్లు తమ దృష్టికి వచ్చాయన్నారు. అయితే విచారణ జరపాలంటే ఒక్క తమశాఖతో సాధ్యం కాదని రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ అధికారులు కలసి టీంగా ఏర్పడాలన్నారు. ఇందుకు ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకుంటామని సిఐ మల్లికార్జున్ వివరించారు.

**ఇంటింటికి సర్వే చేస్తే తప్ప వాస్తవాలు వెలుగు చూడవు:**

రాజీవ్‌నగర్‌లోని ఇంటి పట్టాలు, స్థలాలకు సంబందించి రాజీవ్‌నగర్‌లో జారిచేసిన పట్టాలు, ప్రస్తుతం లబ్దిదారులు, అక్కడ నివాసముంటున్న వారు. ఇతరుల వద్ద కొనుగోలు చేసిన వారిని గుర్తించుటకు ప్రత్యేకంగా ఇంటింటికి వెళ్లి విచారిస్తేనే వాస్తవాలు బహిర్గతం అవుతుందని సిఐ వివరించారు. ఈ మేరకు అధికారులతో చర్చించనున్నట్లు సిఐ మల్లికార్జున్ వివరించారు. సమావేశంలో ఎస్ఐ మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మతల్లికి భక్తునిగా తిరుపతి ఎమ్మెల్యే సారె

**తిరుపతి,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో కొలువైన తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మొదలైన గంగజారత వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం భక్తుడిగా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబం అమ్మవారికి సారెను తీసుకువచ్చి సమర్పించారు. భక్తునిగా భక్తిశ్రద్ధలతో తన కుటుంబ సభ్యులతో కలసి సారె తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. ఉదయం తిరుపతి పద్మావతిపురంలోని తన ఇంటివద్దనుంచి సాంప్రదాయంగా గంగమ్మకు పసుపు, కుంకుమ, పూలు, పళ్ళు, రవికె, పట్టుచీరల సారెను తలపై పెట్టుకుని భక్తితో తీసుకొచ్చి గంగమ్మతల్లికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేతో బాటు నగరవాసులు, అధికార, అనధికారులు గంధం బొట్టుపెట్టుకుని వేపాకు చేతబూని వివిధ వేషధారణలతో శోభాయాత్రగా సారెను సమర్పించారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఈ పూజా కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, నగరపాలక కమిషనర్ హరిత, శ్రీకాళహస్తి 1టౌన్ సిఐ అంజూయాదవ్ తదితరులు భక్తితో అమ్మవారికి వేపాకులతో మొక్కులు తీర్చుకున్నారు.



## నేటి నుంచి లక్ష్మీనరసింహా స్వామి ఆలయ మహాసంప్రోక్షణ

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా తిరుపతిలోని కపిలతీర్థంలోఉన్న లక్ష్మీనరసింహాస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు గురువారం నుంచి మొదలవుతున్నాయి. గురువారం నుండి నాలుగురోజులు పాటు 14వతేదీ వరకు జరగనున్న ఈ మహాసంప్రోక్షణకు గురువారం సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఆచార్య వరణం, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. 12వతేదీ శుక్రవారం ఉదయం పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన. వాస్తుహోమం, అకల్మషప్రాయశ్చిత్త హోమం, రక్షాబంధనం చేపడతారు. సాయంత్రం అగ్నిప్రతిష్ట, కుంభస్థాపన, కుంభారాధన, విశేష హోమం నిర్వహిస్తారు. చివరగా 14వతేదీ ఉదయం 9గంటల నుంచి 10గంటల మధ్య మిథున లగ్నంలో లక్ష్మీనరసింహస్వామికి మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు.



## స్వామిచెంత న్యాయసేవలు

### టిటిడి న్యాయాధికారి జస్టిస్ వీర్రాజు

**తిరుమల,మే 10, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అవసరమైన న్యాయసేవలందించేందుకు తనకు భగవంతుడు ఇచ్చిన అవకాశమని టిటిడి న్యాయాధికారి జస్టిస్ వై.వీర్రాజు తెలిపారు. తిరుపతి న్యాయస్థానంలో న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ వీర్రాజు టిటిడి న్యాయాధికారిగా నియమితులయ్యారు. బుధవారం ఉదయం ఆయన కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకున్నారు. రంగనాయకుల మండపంలో న్యాయా ధికారిగా బాధ్యతలు చేపట్టారు.

# అక్రమ సంబంధం ముగ్గురు ప్రాణాలను బలిగొంది



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రాధిక

## సారవకోట మండలంలో సంచలనం

## జంట హత్యలకు పాల్పడ్డ వ్యక్తి ఆత్మహత్య

## వరుస ఘటనలతో కలకలం

**శ్రీకాకుళం, మే 10 ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం ముగ్గురు ప్రాణాలను బలిగొంది. అనుమానం పెనుభూతమై జంట హత్యలకి, ఆత్మహత్యకి దారి తీసింది. తాను వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళతో తన సమీప బంధువు కూడా సన్నిహితంగా ఉండడాన్ని అతడు జీర్ణించుకోలేకపోయాడు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య గత కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. అయినప్పటికీ బంధువైన వ్యక్తి ప్రవర్తనలో మార్పురాకపోవడంతో అనుమానం పెంచుకున్న అతడు పథకం ప్రకారం ఆ మహిళతో పాటు బంధువును నరికేశాడు. పోలీసులు అతడి కోసం వెతుకుతున్న సమాచారం తెలుసుకుని కత్తితో పీక నరుక్కుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు. సారవకోట మండలం కోదడ్డపనస గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటనలు సంచలనం రేకెత్తించాయి. పోలీసుల కథనం మేరకు కోదడ్డపనస గ్రామానికి చెందిన వెలమల ఎర్రమ్మ (40) అనే మహిళకు అదే గ్రామానికి చెందిన భాస్కరరావుతో 18 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం. కాగా వరుసకు మరిది అయ్యే ముద్దాడ రామారావు (30) అనే అవివాహిత యువకుడు ఎర్రమ్మతో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు.

**మరొకరితో చనువుగా ఉంటుందని..**

ఇదిలా ఉండగా ఎర్రమ్మ అదే గ్రామానికి చెందిన ముద్దాడ సంతోష్ (26)తో కొంత కాలంగా చనువుగా ఉంటుంది. ఎర్రమ్మ తనతో పాటు సంతోష్‌తో కూడా అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో రగిలిపోతున్న ముద్దాడ రామారావు వారిద్దరిపైనా కక్ష పెంచుకున్నాడు. మంగళవారం సాయంత్రం గ్రామ సమీపంలో ఉన్న వంశధార ఎడమ కాలువలో స్నానం చేస్తున్న సంతోష్‌ను కత్తితో పొడిచి హత్య చేశాడు. అనంతరం అదే కత్తి తీసుకుని సమీపంలోని పొలంలో పనిచేస్తున్న ఎర్రమ్మపైనా దాడి చేశాడు. కత్తిపోట్లుకు గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ జంట హత్యల అనంతరం రామారావు అందరూ చూస్తుండగానే అక్కడ నుంచి వెళ్లిపోయాడు. జంట హత్యలకి పాల్పడ్డ రామారావు కోసం పోలీసులు గాలిస్తున్న తరుణంలో ఆయన గ్రామ శివార్లలోని తోటల్లో రక్తపు మడుగులో పడి మృతి చెందడాన్ని బుధవారం ఉదయం గుర్తించారు. మెడపై గాయాలు ఉండడం, ఆ పక్కనే పడునైన కత్తి ఉండడంతో రామారావు ఆత్మహత్యకి పాల్పడినట్లుగా భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో సంచలనం రేకెత్తించిన జంట హత్యలు, ఆత్మహత్య ఘటన సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రాధిక ఆ ప్రాంతాన్ని సందర్శించారు. హత్యలకి దారి తీసిన పరిస్థితులు, నిందితుడు ఆత్మహత్య చేసుకున్న వైనాలపై ఆరా తీశారు. అన్నికోణాల్లోకూడా విచారణ చేపట్టి కేసుదర్యాప్తులో ముందుకు పోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గ్రామంలో ప్రశాంతవాతావరణం నెలకొనేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్పీరాధిక సూచించారు. జిల్లా ఎస్పీ రాధిక సంఘటనా స్థలం సందర్శన సమయంలో డిఎస్పీ నాగేశ్వరరెడ్డి,సిఐ రాము, ఎస్సై అప్పారావులు ఉన్నారు.

# సత్యమే.. గెలిచింది

## రాజకీయ భవితవ్యాన్ని త్వరలో ప్రకటిస్తా

## మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ



**కాకినాడ బ్యూరో, మే 10, ప్రభాతవార్త:** కాపు రిజర్వేషన్ ఉద్యమ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కాకినాడ జిల్లా కిర్లంపూడి తన నివాసంలో బుధవారం లేఖ విడుదల చేశారు. దానిలో సత్యమే గెలిచిందని, త్వరలో తన రాజకీయ భవితవ్యాన్ని ప్రకటిస్తానన్నారు. తుని బహిరంగ సభ తర్వాత రోజు 2016వ సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీన తన నివాసం చుట్టూ 6వేల మంది పోలీసులు చుట్టుముట్టారని, నన్ను అభిమానించే వ్యక్తులు మిమ్మల్ని తీహార్ జైలుకు తీసుకెళ్లేందుకు హెలికాప్టర్ రెడీగా పెట్టారు.. బెయిల్ తెచ్చుకోండి లేని పక్షంలో అండర్ గ్రౌండ్‌కి వెళ్ళమని సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు. అదే చేసి ఉంటే కులంతో పాటు ఉద్యమం కూడా చులకనయ్యే ప్రమాదం ఉండేదని, అప్పటి డిజిపికి ఉత్తరం ద్వారా సభకు వచ్చిన వారిని బాధ పెట్టకండి, సమస్త కేసులు నామీద పెట్టుకోండి అని లేఖలో ప్రస్తావించానని ముద్రగడ తెలిపారు. ఎన్నో ఉద్యమాలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు పాడుచేయమని తాను అనుచరులకు ఎప్పుడూ సలహాలు ఇవ్వలేదని, మాజాతి రిజర్వేషన్ జోకర్ కార్డులా అయినందుకు బాధపడుతున్నానన్నారు. నా రాజకీయ నిర్ణయం త్వరలో ప్రకటిస్తానన్నారు. ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం చాలా ఉందని.. మార్పు వస్తేనే రాజకీయాల్లో ఉన్న వారు తప్పకుండా మారి తీరుతారన్నారు.

# దేవుని ముందు అందరూ సమానమే

## తిరుమలలో తెలంగాణ గవర్నర్ తమిళిసై

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చి, దేవుని ముందు అందరూ సమానమేనంటూ టిటిడి తీసుకున్న నిర్ణయం ఆనందదాయకమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ఆహ్వానం లేకపోవడంతోనే అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సచివాలయం ప్రారంభోత్సవాలకు హాజరుకాలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆహ్వానించామని వారు చెప్పడంతోనే తాను ఆహ్వానం అందలేదని చెప్పాల్సి వచ్చిందన్నారు. ఆహ్వానం పంపలేదని తాను ఎవరినీ అడగలేదని గవర్నర్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలంతా బాగుండాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఆమె చెప్పారు. స్వామివారి బ్రేక్ సమయంలో మార్పు తీసుకురావడం చాలా మంచి నిర్ణయమన్నారు.

టిటిడి సామాన్యభక్తుల పట్ల తీసుకువచ్చిన సంస్కరణలు అభినందించారు. తెలంగాణా గవర్నర్ తమిళిసై బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికివచ్చారు. తొలుత ధ్వజ స్తంభం మొక్కి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముంబైలో జూన్‌నెలాఖరుకు శ్రీవారి ఆలయ శంకుస్థాపన

## తిరుమల ఎస్వీహైస్కూల్ మెరుగైన ఫలితాలు

## రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మహారాష్ట్ర ముంబైనగరంలో నిర్మించాలని తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తనను కోరారని, ఇందుకు జూన్ నెలాఖరుకు ముంబైలో ఆలయ శంకుస్థాపన పనులు ప్రారంభిస్తామని రేమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా తెలిపారు. శంకుస్థాపన పనులు తరువాత వేగంగా ఆలయ నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. తిరుమలలో ఎస్వీ హైస్కూల్‌ను దత్తత తీసుకున్నామని, ఆ ఉన్నతపాఠశాలలో సౌకర్యాల కల్పన, అభివృద్ధి, విద్యార్థులకు మౌళిక వసతుల కల్పన తదితరనిర్వహణ బాధ్యతలు తీసుకున్నామన్నారు. ఈ ఏడాది పది ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించామన్నారు. త్వరలోనే మరిన్ని విద్యాసంస్థల నిర్వహణ బాధ్యతలు తీసుకుంటున్నామని సింఘానియా తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న సింఘానియా ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

# అచ్చెన్నాయుడు వియ్యంకుడు, అల్లుడికి హైకోర్టు బెయిల్

**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** జగజ్జననీ చిట్‌ఫండ్ కేసులో ఆర్థిక నేరాలకు పాల్పడ్డారన్న సిఐడి ఆరోపణలు ఎదుర్కొంటున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడి వియ్యంకుడు ఆదిరెడ్డి అప్పారావు, అల్లుడు శ్రీనివాస్ (వాసు)తకు ఏపీ హైకోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది.

జగజ్జనని చిట్‌ఫండ్‌పై వచ్చిన ఆర్థిక నేరాల ఆరోపణల నడుమ ఏపీ సీఐడీ వారి కేసు నమోదు చేసింది. కోర్టు వారి రిమాండ్‌ను విధించింది. దాంతో సీఐడీ కేసులో బెయిల్‌ను కోరుతూ హైకోర్టు ఆశ్రయించారు. రెండు రోజుల కితం ఈ కేసులో హైకోర్టులో అప్పారావు, వాసుల తరపున న్యాయవాదులు దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు వాదలను విన్పించారు. జగజ్జననీ చిట్‌ఫండ్ నిర్వహకులు సొమ్ము తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారని ఏ డిపాజిట్‌దారు ఫిర్యాదు చేయలేదన్నార.

,జగజ్జననీ చిట్‌ఫండ్స్‌పై డిపాజిటర్ల చట్టం కింద సీఐడీ సమోదు చేసిన కేసు చెల్లదన్నారు. దీనిపై అడ్వోకేట్ జనరల్ తన వాదనలో చందాదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెగ్యులేట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు రెండు రోజుల్లో ఆదేశాలు ఇస్తామని వెల్లడించింది. దీనిపై నేడు ఆదిరెడ్డి అప్పారావు, వాసులకు బెయిల్ మంజూరు చేసింది.

# ప్రజా సమస్యలకు అత్యున్నత స్థాయిలో పరిష్కారం

## సామాన్యుల సమస్యలు విన్నవించుకునేందుకు జగనన్నకు చెబుదాం ఓ చక్కని వేదిక

## 1902 ద్వారా మిషన్ మోడ్‌లో ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ, సత్వర పరిష్కారం

## విలేకరుల సమావేశంలో కార్యక్రమ లక్ష్యాలను వివరించిన కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, మే10 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అత్యున్నత స్థాయిలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటివద్ద నుంచే ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాలపై సమస్యలుంటే టోల్ ఫ్రీ నెం.1902కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చుని, సంబంధిత సమాచారాన్ని కూడా తెలుసుకోవచ్చని అన్నారు. సమస్యలు పరిష్కరించిన తర్వాత కాల్ సెంటర్ ప్రతినిధి స్వయంగా ఫోన్ చేసి సంబంధిత ఫిర్యాదుదారు నుంచి అభిప్రాయాన్ని కూడా సేకరించే బృహత్తరమైన కార్యక్రమం జగనన్నకు చెబుదాం అని అభివర్ణించారు. ఈవేదికను ఉపయోగించుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. అధికారులు కూడా బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఉద్దేశాలు, లక్ష్యాలను కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్, జేసీ మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావులతో కలిసి వివరించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న స్పందనకు ఇది మరింత మెరుగైన రూపమని, సేవల విస్తృతికి ఈ వేదిక దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం జరిగే స్పందన యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. జగనన్నకు చెబుదాంఅనేది స్పందన 2.0గా పరిగణించాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించేందుక వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలను నియమించామని చెప్పారు. ఆడిట్ టీం, మానిటరింగ్ టీంలు ఉంటాయని ప్రత్యేక సేవలందిస్తాయని తెలిపారు. ఇక్కడ నమోదయ్యే ఫిర్యాదులను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా వినతుల పరిష్కారంలో నాణ్యతను సాధించడం, సకాలంలో వినతులను పరిష్కరించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పని చేస్తాయని వివరించారు. 1902కు ఫోన్ చేయటం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలకు, సంక్షేమ పథకాలు, ఇతర వ్యక్తి గత స్థాయిలో ఉండే ఎలాంటి సమస్యనైనా చెప్పుకోవచ్చని స్పష్టంచేశారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత ప్రత్యేక వైఎస్ఆర్ (యువర్ సర్వీస్ రిక్వెస్టు) ఐడీ వస్తుందని, దానిసహాయంతో ఎప్పటికప్పుడు మెసేజ్‌ల రూపంలో ఫిర్యాదు తాలూక అప్ డేట్స్ వస్తాయని వివరించారు.

**ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు :**

ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించేందుకు వీలుగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ వివిధ దశల్లో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని, జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై అవగాహన కల్పించే తీసుకొనే చర్యల గురించి వివరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయి శిక్షణల అనంతరం, సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి దశలో ప్రజలకు మెరుగైన రీతిలో సేవలందించటంతో పాటు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించే విధంగా తర్ఫీదు అందిస్తామని కలెక్టర నాగలక్ష్మి వివరించారు.

**పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందం :**

ఫిర్యాదుల అందిన తర్వాత వాటి పరిష్కార దశను కనుక్కొనేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేక ఆడిట్ టీంను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో జిల్లా పరిషత్ సీఈవో, ప్రత్యేక ఉప కలెక్టర్, పంచాయతీ రాజ్ అధికారి, ఒక డిప్యూటీ తహశీల్దార్, మెడికల్ అధికారి ఉంటారని వివరించారు. పర్యవేక్షణాధికారులుగా సిపిఒ, సాంకేతిక విభాగం నుంచి ఒక అధికారి వ్యవహరిస్తారని వెల్లడించారు.

ఈ విలేకరుల సమావేశంలో కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు గ్రూప్ మెడిక్లెయిమ్, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలు ఖరారు

## వచ్చేనెల 10 లోపు ప్రీమియం చెల్లింపునకు సమయం

**విజయవాడ,మే 10,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్,ప్రభుత్వ గ్రాంట్ క్రింద ఉన్న ప్రత్యేక కమిటీ 2023-24 సంవత్సరానికి గాను న్యాయవాదులకు గ్రూప్ మెడిక్లెయిమ్,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలను ఖరారు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. అడ్వకేట్ జనరల్,స్పెషల్ కమిటీ చైర్మన్,యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ జ్యోతిప్రసాద్‌లు ఈ నెల 8న రాష్ట్రం లోని న్యాయవాదుల ప్రయోజనాల కోసం గ్రూప్ మెడిక్లెయిం,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీల గురించి ఒక అవగాహన ఒప్పందన్ని కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాలసీ క్రింద న్యాయవాదితో పాటు ఆయన జీవిత భాగస్వామి,వారిపై ఆధారపడిన ఇద్దరు పిల్లలకు వర్తిస్తుందని, పర్సనల్ ప్రమాద పాలసీ మాత్రం న్యాయవాదులకు మాత్రమే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రీమియంలో దాదాపు 1/3వ వంతు సంబంధిత భీమా చేసిన న్యాయవాది చెల్లించాలని, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వ గ్రాంట్ ద్వారా,రాష్ట్ర బార్ కౌన్సిల్ చెల్లిస్తుందని ఆయన తెలిపారు. రూ.2లక్షల పాలసీకి రూ.3వేలు, రూ.3లక్షల విలువ చేసే పాలసీకి రూ.4వేల700లను చెల్లించాలని, వీరికి ప్రమాద భీమా క్రింద రూ.10 లక్షల వరకు చెల్లిస్తారని తెలిపారు.ఆసక్తి గల న్యాయవాదులు నేటి నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు పార్ట్ ప్రీమియంను ఎస్‌బిఐ పేమెంట్ గేట్‌వే అయిన హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఆన్‌లైన్‌ఎస్‌బిఐ.ఎస్‌బిఐ/ఎస్‌బిఐకలెక్ట్/ఐకలెక్టర్‌హో.ా వాచ్‌టిఎం?'సిఒఆర్‌పిఐడి=2657766 ద్వారా చెల్లించాలని తెలిపారు. ఇంతకు ముందు భీమా చేసిన వ్యక్తుల వివరాలను సమర్పించిన న్యాయవాదులు, మళ్లీ డేటాను సమర్పించాల్సిన అవసరం లేదని,అయితే వారు హెచ్‌టిటిపిఎస్: //బార్‌కౌన్సిల్ ఎపి.ఒఆర్‌పి/అప్లై-హెల్త్-ఇన్సూరెన్స్-స్కీం/ ద్వారా వాటిని సమర్పించవచ్చని పేర్కొన్నారు.

పాలసీ వచ్చే నెల 15 నుండి అమలు లోకి వస్తుందన్నారు. రాష్ట్రం లోని న్యాయవాదులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

-వాల్

## మేల్కొంటారా?

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిష్యత్ నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ పథకాలమీద పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు జీవనోపాధి, ఉద్యోగాలకల్పన, స్వయం ఉపాధిలాంటి ఎన్నోప్రకటిస్తుంటారు.అందుకోసం లక్షలాది కోట్ల రూపాయలు కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు వెచ్చిస్తూనే ఉంటాయి. అయినా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకూ నిరుత్సాహం పెరిగిపోతుంది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. కానీ దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.డిగ్రీపోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ కూలీలకు వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధాశక్తిఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. తమకో స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో, అసంతృప్తులతో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశాల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదువుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదో ఒకరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించాలని ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఇటీవల కాలంలో రాజకీయపార్టీలు యువతను ఆకర్షించేందుకు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి.కానీ ఆ వాగ్దానాలను పరిపూర్ణంగా నెరవేర్చడంలో మాత్రం విఫలమవుతున్నాయి. అందుకే హామీలపై రానురాను యువతలో అంతగా విశ్వాసం కలగడం లేదు. ఏదో ఎన్నికల కోసం, ఓట్ల కోసం ఈ ఆపదమొక్కులు మొక్కుతున్నారనే అభిప్రాయం అధికశాతం యువతలో వ్యక్తమవుతుంది. నిన్న సోమవారం కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ ఉపన్యాసం అంతా యువతను ప్రత్యర్థి పార్టీలు మోసగించాయని, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అగ్రపీఠం వేస్తామని సభాముఖంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తొలియేడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలతోపాటు నిరుద్యోగులకు నెలకు నాలుగువేల రూపాయలునిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. యేటా జూన్ రెండున అన్నిశాఖల్లోని ఖాళీల వివరాలతో క్యాలెండర్‌ను విడుదల చేసి అదే యేడాది సెప్టెంబరు 17 కల్లా ఉద్యోగాలు భర్తీ చేస్తామని సభాముఖంగా వెల్లడించారు. నిరుద్యోగులకు ఉపాధికి పదిలక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని లాంటి ఎన్నో వరాలు కురిపించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే తెలంగాణరాష్ట్రంలో పద్దెనిమిదేళ్లు నిండినప్రతి విద్యార్థినికి ఉచితంగా విద్యుత్ స్కూటర్ అందిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ హామీలన్నింటికి వేదిక మీద ఉన్న కాంగ్రెస్ నేతలందరూ బాధ్యతవహిస్తారని ఆమె సభాముఖంగా ప్రకటించారు. ఒకవేళ అధికారం వచ్చిన ఐదేళ్లలోపల పూర్తి చేయలేకపోతే తిరస్కరించాలని కూడా ఆమె ఆ వేదిక నుండే స్పష్టం చేశారు. నిరుద్యోగుల్లో కాంగ్రెస్‌పట్ల నాయకుల పట్ల విశ్వాసం కల్పించేందుకు తన ఉపన్యాసంలో శక్తిమేరకు ప్రయత్నించారు. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంఘర్షణ సభకు భారీగానే యువజనం హాజరయ్యారు. జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంక గాంధీ కాంగ్రెస్‌శ్రేణులు ఘనంగానే స్వాగతం పలికారు.రాష్ట్ర కాంగ్రెస్‌నేతలందరికీ ముక్కుతాడు వేసి ఒకచోటుకి లాగడం అసాధ్యకాదనే విషయం అందరికి తెలిసినా, ఒకరిద్దరు ముఖ్య నాయకులు తప్ప సోమవారం ప్రియాంక పర్యటనలో అది సాధ్యమైందనే చెప్పొచ్చు. ఆమె ఢిల్లీలో బయలుదేరారని తెలియగానే నాయకులు కొందరు బేగంపేట్ విమానాశ్రయానికిపోతే, మరికొందరు సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకున్నారు. అక్కడ వేసిన వేదిక వద్దకు ఆమె రాగానే దర్శనం కోసం సీనియర్లు సైతం వేదిక కిందా,పైనా క్రమశిక్షణగల కార్యకర్తలుగా భక్తివిశ్వాసాలు ప్రదర్శించుకున్నారు. వర్గవిభేధాలు, తోపులాటలు, పోటాపోటీగా హోరెత్తించే నినాదాలన్నీ పక్కకు పెట్టడంతో వాతావరణం హుందాగా కన్పించింది.కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు ఇది మంచిపరిణామమే. అయితే ఇది తాత్కాలికమేననే సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటనలో మనసులో ఎలా ఉన్నా తామంతా ఐక్యంగా ఉన్నట్లు కొంతసేపు అయినా కంటికి కన్పించారు.ఇది కాంగ్రెస్ కార్యకర్తల్లో కొంతలోకొంతనూతనోత్సాహానికి నాంది పలికిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా కాంగ్రెసు నేతలు మేల్కొంటారా?వర్గాలు,ముఠాలు,కక్షలు కార్పణ్యాలు,వెన్నుపోట్లు,వదలి సమిష్టగా ఎన్నికల పోరులో పాల్గొంటారా? నిరుద్యోగ యువత ఏమేరకు ఈ హామీలు విశ్వసిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.



మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.

హెచ్.డబ్ల్యు.బీచర్



నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.

గాంధీజీ

## ప్రజావాక్కు



### కరోనా కోరల పదును తగ్గింది

ప్రపంచ ఆరోగ్యసంస్థ కరోనా ఇకఎమర్జెన్సీ అనారోగ్యం కాదంటూ ప్రకటించడం విశేషం.దాదాపు మూడేళ్లకుపైగా ప్రపంచ స్థాయి అత్యయిక వ్యాధిగా కోరలు చాచి దేశాల్ని వణికించిన కరోనా తన స్థాయిని కోల్పోవడం మానవ విజయం. అయితే కోరలు పదును కోల్పోయినా ముప్పు పూర్తిగా తప్పిపోలేదని గుర్తించడంఅవశ్యకం.కరోనా తన మహమ్మారి హోదాని కోల్పోవకపోవడం గమనార్హం.ధనిక, పేద దేశాల తారతమ్యం లేకుండా లక్షలాది ప్రాణాల్ని తోడేసిన కరోనా కోట్లాది కుటుంబాల్ని రోడ్డున పడేసింది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. అలలు అలలుగా విజృంభించి ఎప్పటికప్పుడు రూపాలు మార్చుకుంటూ ఈ వైరస్ విస్తృతంగా వ్యాపించి ప్రజారోగ్య వ్యవస్థను కుప్పకూల్చింది.అందుకనే గతంలో నేర్చిన పాఠాల్ని దేశాలు, అంటే ప్రభుత్వాలు,ప్రజలు మరువరాదు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టం చేసి, సన్నద్ధంగానే ఉండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఎడారి, స్మశానం అని కీర్తించిన పాలకులుఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా? ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడురాజధానులు అంటున్నవారు విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? అసలు కోర్టులోవ్యాజ్యం నడుస్తుండగా భూములు ఎలా పంచుతారు? రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చేయకుండా ఈవిధంగా చేయడం చట్ట విరుద్ధం!

-జి.భారతీ, ఏలూరు, ఏలూరుజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గాపరిగణిస్తారు.బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్‌నుప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐతెలిపింది. ఇటు వంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకించినప్పుడే ఖాతాదారుల పూర్తివివరాలు,నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోక పోవడమేకాకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఖాతాదారులకు లేదా వారి వారసులకు తెలియచేయకపోవడమే.

-డి.జె.మోమన్‌రావు, శ్రీకాకుళం జిల్లా

### జైలుశిక్ష సబబే!

కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు జైలుశిక్ష, జరిమానా విధించడం పూర్తిగా సబబే! నిజానికి వారు ఆయా ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు అని చెప్పాలి. సమస్య మూలాల్లోకి వెళ్లితే సామాన్యులకు కోర్టు వరకు రాకుండా న్యాయం చేయాల్సిన అధికారులు కోర్టు తలుపులు తట్టే పరిస్థితి తీసుకువస్తున్నారు.ఆపైన కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించడం,మరలబాధితులు ఆదేశాలు అమలుకోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి. కనీసం కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా అప్పీలుకు వెళ్లడం మరో దుర్మార్గం. ఇలా వేల సంఖ్యలో కోర్టు ధిక్కార కేసులు రాష్ట్ర హైకోర్టులో పరిష్కారంకావలసి ఉంది.కోర్డు ఆదేశాలు అమలుకాక, కోర్టు వరకు రానివి మరిన్ని ఉండి ఉంటాయి? చిన్న చిన్న సమస్యలను కోర్టు వరకు రాకుండా చూడవలసిన పాలకులు, ప్రజాధనాన్ని, కోర్టులసమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రతిపక్ష నేతపై విమర్శలు తగదు

ఆరుగాలం కష్టించి పండించినధాన్యాన్ని కొనే దిక్కులేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రాప్ నమోదు, తేమ, నూక అంటూ రకరకాల ఆంక్షలు పెట్టడంతో రైతులను దళారులు,మిల్లర్లు అడ్డంగా దోచుకున్నారు. ఆపైన అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు వచ్చి రైతులు పూర్తిగా నష్టపోయారు. అయినా ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చోద్యం చూస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేత గోదావరి జిల్లాలో రైతుల వద్దకు రావడంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇది వాస్తవం.ప్రభుత్వ తీరును అధికారపార్టీ స్థానిక ప్రజాప్రతినిధులే తప్పుపడుతున్నారు.ఇప్పటివరకు కుంటిసాకులు, వక్రభాష్యాలు చెప్పిన మంత్రులు, అధికార యంత్రాంగం యధావిధిగా ప్రతిపక్ష నేతపై ఎదురుదాడికి దిగారు.

-ఉప్పలపాటిరాజా,గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలా మండిపోవడానికి గత ప్రభుత్వాల తీరే కారణమని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు.మరి ఆర్థికపరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక విద్యపై అవగాహన అవసరం

*భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి.*

**డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ**

భారతదేశం అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ ఆర్థిక సమ్మేళనాన్ని సాధించడంలో కొంతవరకు విఫలమైందని, దీని సాధనకు కీలకమైన ప్రాథమిక ఆర్థిక పరిజ్ఞానం దేశ జనాభాలో ఎక్కువ శాతం మందికి లేకపోవడం, అంతేకాకుండా ఆర్థిక అక్షరాస్యతకు తగినంత ప్రోత్సాహం కల్పించకపోవడం అని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక విద్య అవగాహనాలోపం కారణంగా వ్యక్తులు ఆర్థిక నిర్ణయాలు దృఢంగా తీసుకోలేకపోవడం, వారికి ఆర్థిక సంస్థలపై విశ్వాసం సన్నగిల్లడం, ఆర్థిక చేరికకు ఆటంకం కలిగిస్తున్నాయన్నది పలువురి వాదన. ప్రపంచ సగటు 35శాతంతో పోలిస్తే భారతదేశం ఆర్థిక అక్షరాస్యత రేటు 24 శాతం మాత్రమే ఉంది. యుఎస్, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వరుసగా 57 శాతం,68 శాతం రెట్లు కలిగి ఉండడం ఆశ్చర్యం. భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి. ఆర్థిక విద్య పిల్లలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి వంటి ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఈ నైపుణ్యాలు వారి డబ్బును మరింత ప్రభావవంతంగా నిర్వహించడంలోనూ, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోనడంలోనూ వారికి సహాయపడతాయి. ప్రభుత్వం ఆర్థిక విద్యాబోధనకు మరింత ప్రాధాన్యమిచ్చి అన్నీ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొంత ఆర్థిక ఎరిజ్ఞానాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలి. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడానికి, ఆర్థిక ఉత్పత్తులు, సేవలపై అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వం నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్‌సిఎఫ్ఇ జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. మహిళలు, గ్రామీణ సంఘాలు, తక్కువ ఆదాయ కుటుంబాలు వంటివారిపై ప్రత్యేక దృష్టిసారించి, వారికి విద్యావనరులు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పరిశోధనలను తెలియచేయడం, అంతేకాకుండా ఆర్థికమోసాలు, వాటి అవగాహనను పెంచడానికి ఈ మిషన్ తోడ్పడుతుంది. ఎన్‌సిఎఫ్ఇ ప్రారంభించిన





కొన్ని కార్యక్రమాలు ముఖ్యంగా నేషనల్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్, ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఎంచుకోతగ్గవి. పాఠశాలలకు సంబంధించి ప్రామాణికమైన ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాల అభివృద్ధి కూడా ఇందులోభాగమే. దేశవ్యాప్తంగా ఆర్థిక విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎన్‌జిఒలు వంటి వివిధ వాటాదారులతో కలిసి వారికి సహకరిస్తూ పనిచేస్తుంది. మొత్తం మీద భారతదేశంలోని నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ దేశంలో ఆర్థిక అక్షరాస్యత విద్యను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వ్యక్తులు సంఘాలు వారి ఆర్థిక విషయాల గురించిన సమాచారం అందించి ఎవరికి వారు నిర్ణయాలు తీసుకునేలా శక్తివంతం చేయడంలోనూ సహాయపడుతుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతోసహా ప్రైవేట్ రంగ కంపెనీలు ప్రజలకు బడ్జెట్, పొదుపు,పెట్టుబడి, క్రెడిట్ నిర్వహణలను గురించిన అవగాహన కల్పించడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఆన్‌లైన్ కోర్సులను నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్రిప్టోకరెన్సీ పెరుగుదలతో పాఠశాల విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యత మరింత పెరిగింది. ఆర్థిక నిర్వహణలు తమకు తామే బలవంతంగా చేసుకునేలా కొవిడ్ మహమ్మారి ఆర్థిక అక్షరాస్యత పాఠాలను నేర్పింది. భారతదేశంలోని ఆర్‌బిఐ, సెబి, ఐఆర్‌డిఎఐ, పిఎఫ్ఆర్‌డిఎ వంటి నియంత్రణ సంస్థలు చిన్న వ్యాపారాలలో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిస్తాయి. ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారాలు, భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివి కాబట్టి ఆర్థిక అక్షరాస్యత కలిగిన చిన్న వ్యాపార యజమానులు ఫైనాన్సింగ్, పెట్టుబడి పెట్టడం, నగదు ప్రవాహాన్ని నిర్వహించడం వంటి లావాదేవీలకు సంబంధించిన నిర్ణయాలు వారే తీసుకోవచ్చు. ఇది మెరుగైన ఆర్థిక ఫలితాలకు దారితీస్తుంది. అదనంగా, ఇది వివిధ ఆర్థిక ఉత్పత్తులు, సేవల నష్టాలను ప్రయోజనాలను అర్థం చేసుకోవడంలో వ్యక్తులకు సహాయపడుతుంది. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమైనవి అయినప్పటికీ, భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను మరింత మెరుగుపరచడానికి దీర్ఘకాలిక ప్రయత్నం చాలా అవసరం. ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను పెంచడం వల్ల పేదరికాన్ని తగ్గించవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వృద్ధిని పెంచవచ్చు. ఏదేమైనప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించడానికి యువకులు తమ ఆర్థిక నిర్వహణ గురించి అవగాహన చేసుకోవడానికి చొరవ తీసుకోవడం, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడే సమాచార ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆర్థిక విద్యను విద్యావ్యవస్థలో చేర్చడం, భారతదేశంలోని పెద్దలకు అందుబాటులో ఉంచడం చాలా కీలకం. ఒక విధంగా చెప్పాలంటే ఆర్థిక అక్షరాస్యత మొత్తం ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మరింత సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది. ఆర్థిక అక్షరాస్యత అనేది ప్రభుత్వం, ప్రైవేట్‌రంగం, పౌర సమాజం, విద్యాసంస్థలతోసహా బహుళ వాటాదారులతో కూడిన సహకార ప్రయత్నంగా ఉండాలి. ఆర్థిక విద్య సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ●

# మణిపూర్ రావణకాష్టం చల్లారేనా?

**డా.యం.సురేష్‌బాబు**

రిజర్వు, రక్షిత అడవులు,చిత్తడి నేలలకు సంబంధించి మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వం చేసిన సర్వేపై ఆదివాసీ గిరిజనులు తీవ్ర అభ్యంతరాలు చెబుతున్నారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చర్చిలను కూల్చివేస్తోందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదే సమయంలో మణిపూర్ జనాభాలో కీలకంగా ఉన్న మైతీలకు ఎస్టీ హోదాపై కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. దీంతో ఎనిమిది జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారి ఎక్కడికక్కడ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. బుధవారం చురచంద్పుర్ జిల్లా టోర్బంగ్ ప్రాంతంలో గిరిజన విద్యార్థుల సంఘం ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ భారీ ర్యాలీ చేపట్టింది. ఇంఫాల్ లోయలో అధిక సంఖ్యలో ఉండే మైతీ సామాజిక వర్గం తమను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తూ ఎటిఎస్యూఎం నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ ఆందోళనకు వేలాది మంది గిరిజనులు హాజరయ్యారు. ఈ ర్యాలీలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు చెలరేగి తీవ్రరూపం దాల్చాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. మణిపూర్ జనాభాలో 53 శాతం ఉన్న ప్రధానంగా మణిపూర్ లోయలో నివసించే మైతీ కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ అశాంతిని నెలకొల్పింది. కానీ అది కారణం మాత్రమే. అంతర్లీనంగా ఉన్న కోపం, చాలా కాలం పాటు తెగల మధ్య వైరుధ్యాలు అన్నీ కలిసి మణిపూర్‌లో రావణకాష్టానికి దారితీసింది. మండిపడటానికి ఇతర కారణాలున్నాయి. ఇవి రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో రిజర్వ్ చేయబడిన రక్షిత అడవులపై ప్రభుత్వం నిర్బంధానికి మాత్రమే కాకుండా కుకీల హింసకు గురవుతున్న భావనతో కూడా ముడిపడి ఉంది. మయన్మార్‌లోని సరిహద్దుకు ఆవల ఉన్న ఒకే జాతికి చెందిన అనేక మంది చిన్‌లు, హింస నుండి పారిపోతూ భారతదేశంలోకి ప్రవేశించారు. అక్రమ వలసదారులు అని పిలవబడే వారిపై ప్రభుత్వం కఠినమైన వైఖరి అవలంభించడం కుకీలకు కోపం తెప్పించింది. వారి బంధువులు, మణిపూర్‌లోని కొండల్లోని రిజర్వ్డ్ రక్షిత అడవీ ప్రాంతాలను గిరిజన సంఘాలు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి ముఖ్యమంత్రి కఠినమైన వైఖరి వివిధ కారణాల వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. కొండల్లోని అనేక ఎకరాల భూములు గసగసాల సాగుకు ఉపయోగించబడుతున్నాయి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగేయుద్ధంలో భాగంగా అటవీ ప్రాంతాలపై దాని అణచివేతను ప్రభుత్వం చూస్తుంది. అయితే కుకి ప్రజలందరికీ వ్యతిరేకంగా డ్రగ్‌లార్డ్స్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని కూడా తప్పుబట్టింది. రెండవది మణిపూర్‌లో భూమిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. గిరిజన గ్రామాల్లో జనాభా పెరగడంతో వారు తమ చారిత్రక, పూర్వీకుల హక్కుగాభావించే చుట్టుపక్కల అటవీ ప్రాంతాలకు వ్యాపిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో లోయలలో నివసించే



మెయిటీలు, కొండ ప్రాంతాల్లో స్థిరపడటానికి లేదా భూమిని కొనుగోలు చేయడానికి అనుమతించనందున కోపంతో ఉన్నారు. గిరిజన ప్రజలు లోయలో భూమిని కొనుగోలు చేయవచ్చు. కొత్తగ్రామాలను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వానికి అసలు విధానం లేదు. అలాగే మణిపూర్‌లో పారదర్శకమైన అటవీ విధానం లేదు. దీంతో సొంత పార్టీలోనే దుమారం రేగింది. మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో మృతుల సంఖ్యపై అధికారులు తొలిసారిగా ప్రకటన చేశారు. ఈ హింసలో 54 మంది మృతిచెందినట్టు తెలిపారు. అయితే అనధికారిక వర్గాల ప్రకారం ఈ సంఖ్య 100కిపైగా ఉంటుందని తెలుస్తోంది. ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా గాయపడినట్టు పేర్కొంటున్నాయి. కాగా చురచందాపూర్ జిల్లా మోర్గే ఆస్పత్రిలో 16, తూర్పు ఇంఫాల్ జిల్లా జవహర్‌లాల్‌నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 15 మృతదేహాలున్నాయి. ఆర్మీ, అసొం రైఫిల్స్ పహారా మధ్య ఇంఫాల్ లోయలో జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది. శనివారం మార్కెట్లు, దుకాణాలు తెరచుకున్నాయి. భారీ స్థాయిలో రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల్లో మోహరించాయి. ఇంఫాల్ లోయలోని తిరుగుబాటుదారులు శిబిరాల్లో చేరితే మైతీ గిరిజన వర్గాల మధ్య పూర్తిస్థాయి సాయుధ పోరాటంగా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుందనే భయాల మధ్య సైన్యం, అసొం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లను కొనసాగించడంతో శనివారం కొంత సాధారణ స్థితి తిరిగి వచ్చింది. ఇదే సమయంలో భారత్, మయన్మార్ సరిహద్దుల్లో అస్థిర పరిస్థితి నెలకొంది. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఇది హానికరం అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. బుధవారం నుంచి ఉద్రిక్తంగా మారిన మణిపూర్‌లో 10వేల మంది సైన్యం పారామిలిటరీ బలగాలతో పహారా కాస్తున్నారు. ఇప్పటివరకు 13వేల మందిని శిబిరాలకు తరలించినట్లు రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ప్రజలు శాంతిని పాటించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. జాతుల మధ్య చర్చలు జరగాలనిఆయన పిలుపునిచ్చారు. చాలా మంది చనిపోయారు. ఆస్తులకు భారీ నష్టం కలిగింది. మైతీలైనా, కుకీలైనా అందరూ ఒక రాష్ట్రానికి చెందిన వారు. శాంతి నెలకొంటేనే సమాజం ముందుకు సాగుతుంది. ఇదే సమయంలో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఐదుగురు మిలిటెంట్లు హతమయ్యారని, ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. తమను షెడ్యూల్డ్ తెగలో చేర్చాలన్న మైతీల డిమాండుకు అనుకూలంగా నాలుగు వారాల్లో కేంద్రానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. మైతీల డిమాండును మైనారిటీలైన కుకీ, నాగా గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల అనంతరం గిరిజన సంఘాలు నిర్వహించిన ర్యాలీలో ఘర్షణ చెలరేగింది. రెండు వర్గాలు దాడులు, ప్రతిదాడులు చేసుకోవడంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. మరోవైపు, మణిపూర్‌లో చిక్కుకున్న తమ పౌరులను తరలించేందుకు విమానాలు నడపాలంటూ తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిందని మిజోరం అధికారి ఒకరు తెలిపారు. దీనిపై కేంద్రం ఇంకా స్పందించలేదు.●

# మీడియా స్వేచ్ఛలో జోక్యం వద్దు!



మేకిరి దామోదర్

భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పౌరులు అనుభవిస్తున్న స్వేచ్ఛక్రమంగా దిగజారిపోతుంది. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛలో అంతర్భాగమైన మీడియా స్వేచ్ఛకు స్వయం ప్రతిపత్తి కల్పించడం జరిగింది. తద్వారా మీడియా స్వతంత్రంగా వ్యవహరిస్తూ వాస్తవాలు చెప్పే హక్కు కలిగి ఉంది. దీన్ని అడ్డుకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడనుంది.అందుకే ప్రజాస్వామ్యానికి మీడియా స్వేచ్ఛను నాలుగో స్తంభం (ఫోర్త్ ఎస్టేట్)గా పేర్కొంటారు. ఈ మీడియా స్వేచ్ఛ యాజమాన్యాలకు ఇచ్చింది కాదు. ప్రభుత్వాల, వ్యవస్థీకృత వర్గాల నుండి ఆంక్షలు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా, సరైన రీతిలో సంపూర్ణంగా వార్తలను సేకరించడం, ప్రచురించడంలో నిజాయితీగా వ్యవహరించాలి. మీడియా పత్రిక స్వేచ్ఛ అటే? దేశ పౌర, రాజకీయ, మత స్వాతంత్ర్య, స్వేచ్ఛ పరిరక్షణ కల్పవృక్షం.ఈ ప్రజా కల్పవృక్షాన్ని ప్రశ్నించడానికి న్యాయస్థానాలకు, చట్టసభలకు కూడా వీలుండదు. ఎంతో విశిష్టతను, స్వతంత్రతను కల్పించారు రాజ్యాంగ నిర్మాతలు. ప్రజలకు వాస్తవాలు తెలిపే హక్కు మీడియాకు ఉంది. కఠిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచితేనే వారు సరైన ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకుంటారు. అలా మీడియా ఎన్నో సంస్కరణలకు, సామాజిక, రాజకీయ మార్పులకు దోహదపడింది,పడుతుంది. ఈ మధ్య మళయాల వార్త ఛానల్ మీడియా వన్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగిస్తూ, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా స్వతంత్ర ముఖ్యమని సుప్రీం భావించి తీర్పును వెలువరించింది. విమర్శిస్తే ప్రభుత్వ వ్యతిరేకత అంటే ఎలా అన్ని ప్రశ్నించింది. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన మీడియా స్వేచ్ఛలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం భావ్యంకాదు. ప్రపంచంలో భారతదేశ స్థానం మీడియా స్వేచ్ఛలో దిగజారిపోతుంది. ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా సంస్థలు, స్వతంత్ర మీడియా సంస్థలను సంపాదకీయ వర్గాన్ని, జర్నలిస్టుల మీద ఉగ్రవాదం, రాజద్రోహం లాంటికఠిన శిక్షలకింద తప్పుడు కేసులను బనాయించడమే కాకుండా దాడులు, హత్యలు జరుగుతున్నాయనిహ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. అలాగే ఈ మధ్య అధ్యయనం చేసిన పారిస్‌కు చెందిన స్వతంత్ర ఎన్‌జీఓ రిపోర్ట్ వితౌట్ బోర్డర్స్ రిపోర్టర్స్ సాన్స్‌రపాంటియర్స్ అనే సంస్థ రాజకీయ, ఆర్థిక, లెజిస్లే టివ్,సామాజిక భద్రత లాంటి ప్రధాన అంశాలు, మీడియా స్వేచ్ఛ సూచీల మీద 'ప్రపంచ పత్రిక దినోత్సవం మే-3'న నివేదికను విడుదల చేసింది. ఆ మేరకు 21వ ఎడిషన్ వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో ప్రపంచంలోని 180దేశాల్లో భారత్ 2023 సంవత్సరంలో 161 స్థానంతో బలహీన ర్యాంకులో ఉంది. మనకన్న చిన్న దేశాల కన్నా దిగజారిపోవడంతో ఇది ప్రజాస్వామ్య వాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలా గతంలో 2009 సంవత్సరంలో 105వ ర్యాంకులో ఉండేది. 2019 నాటికి దాని పరిస్థితి 140వ ర్యాంకుకు దిగజారిపోయింది. ఆ తరువాత 2020-21 నాటికి భారత ర్యాంకు 142కు, 2022 నాటికి 150వ స్థానానికి పడిపో యింది. తాజాగా 2023కి వచ్చేసరికి ఇంతకన్నా 11స్థానాలు దిగజారి 161వ స్థానానికి కుదేలయింది. మన పొరుగుదేశాలు భూటాన్, నేపాల్ అఫ్ఘానిస్థాన్, మయన్మార్ కన్నా తక్కువ స్థానా ల్లో ఉండడం గమనార్హం. నాడు బ్రిటిష్ పాలనలో పాశ్చాత్య మీడియా వలస దోపిడీని సమర్థించడం జరిగింది. వారి దోపిడీకి ఆకృత్యాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత జాతిప్రయో జనాలను కాపాడుకోవడం కోసం భారతీయ మీడియా ఏర్పడింది. పత్రికా రంగంలో నాడు ఎలాంటి సౌకర్యాలు, స్వేచ్ఛలేని నిర్బంధ కాలంలో స్వాతంత్రోద్యమ ఆకాంక్షను, ఉద్యమ భావజాల వ్యాప్తికై భారత జాతిని చైతన్యపరుచుటకు సొంత ఆస్తులు అమ్ముకొని అష్టకష్టాలు పడి పత్రికలను నడిపినారు. ఆనాడు మన మీడియా స్వాతంత్రోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా మీడియా పని చేసింది. ఆ తదనంతరం గత మూడు దశాబ్దాల నుండి ప్రపంచీకరణలో భాగంగా పెట్టుబడిదారీ విధానాలు పాలనలోకి మనదేశంలో ప్రవేశించడంతో ప్రజాప్రయో జనాలు కాపాడాల్సిన మీడియా కార్పోరేట్ ప్రయోజనాలకు వత్తాసు పలుకుతుంది. అయినా నేటికీ పత్రిక విలువల కోసం నిబద్ధతతో వ్యవహరిస్తూ, పాలకుల నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పత్రికా సంస్థలు చాలానే ఉన్నాయి. ప్రజల కోసం రాజ్యాంగం ప్రసాదించిన మీడియా స్వేచ్ఛను కాపాడుతుంది. వారి ఆకాంక్షలకు, ఆశయాలకు కట్టుబడి రాస్తున్నాయి. వినిపిస్తున్నాయి. మీడియా స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ మీడియా చేసే అసత్యప్రచారాలు ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా కీర్తించబడుతున్నవేళ రాజ్యాంగబద్ధంగా ప్రజాపాలన సాగించాల్సిన చట్టసభలు పదవీ ప్రమాణాలకు కట్టుబడి మీడియా స్వేచ్ఛలో తలదూర్చకుండా సంక్షేమ, శ్రేయోరాజ్యంగా పాలన అందించాలి. లేదంటే నాటి బ్రిటీష్ పాలకులను నేటి ప్రజాపాలకులు మించిపోతున్నారనే అపకీర్తిని మోయాల్సి వస్తుంది. మనదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై పరితపించిన ఆనాటి ఉద్యమ నాయకుల భారత జాతి ఆకాంక్షలైన సమభావన, భావప్రకటనా స్వేచ్ఛ, పౌర స్వేచ్ఛలను పరిరక్షించాలి. పౌర సమాజం ఆకాంక్షల్ని పాలకుల ఆకృత్యాన్ని చెప్పని చూపని మీడియా ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే అన్ని ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియా స్వేచ్ఛను హరించడానికి, విమర్శలను తొక్కిపట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా నిర్మాణాత్మక విమర్శలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటివి. చాలా అవసరం. ప్రజల భావవ్యక్తీకరణ హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణం. మన రాజ్యాంగం పౌరులకు ఆ భరోసా నిస్తుంది. అందుకే మీడియా స్వేచ్ఛ దిగజారడం వలన పౌర సమాజం గతి ఏమవుతుంది? కావున పాలకులు వెంటనే నిర్బంధం, ఒత్తిడి లేని ప్రజాజీవనానికి పాటుపడుతూ మీడియా స్వేచ్ఛ పరిరక్షణలో ప్రపంచంలోనే అగ్రభాగాన నిలవాలి. ●

# మధ్యప్రదేశ్ బాటలో యోగి సర్కార్
## ది కేరళ స్టోరీకి పూర్తిగా పన్ను మినహాయింపు

**లక్నో, మే 9:** ట్రైలర్ విడుదలైనప్పటి నుంచే ది కేరళ స్టోరీ సినిమా వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై పలు రాష్ట్రాలు తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మద్దతు లభిస్తోంది. తాజాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ సినిమాకు పన్ను మినహాయింపు నిస్తున్నట్లు ప్రకటించింది. ది కేరళ స్టోరీ సినిమాపై ఉత్తరప్రదేశ్‌లో పన్ను రహితం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్వీట్‌చేశారు. యోగి ఆదిత్యనాథ్ సహా ఆయన క్యాబినెట్ మంత్రుల కోసం సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ వివాదాస్పద చిత్రానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం పన్ను మినహాయింపు ఇచ్చింది. దీంతో పన్ను రహితంగా ప్రకటించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ చిత్రానికి పన్ను రహితంగా ప్రకటించే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర సిఎం ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ప్రకటన చేస్తారని తెలుస్తోంది. డెహ్రాడూన్‌లోని పివిఆర్ మల్టీప్లెక్స్ ఆయన సినిమాను చూసే అవకాశం ఉంది. ఆయనతో పాటు క్యాబినెట్ మంత్రి గణేష్ జోషి కూడా పాల్గొననున్నారు. మరోవైపు, సినిమా విడుదలను ఆపేయాలని పలువురు కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా స్టే విధించేందుకు నిరాకరించింది. ట్రైలర్‌లో ఏ ఒక్క వర్గానికి అభ్యంతరకరమైన అంశాలు లేవని పేర్కొంది. సినిమా ప్రదర్శనకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్రంలోని వివిధ యువజన సంఘాలు ప్రదర్శనలు నిర్వహించాయి. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్లు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని పేర్కొంటూ మే 7 నుంచి కేరళ స్టోరీ ప్రదర్శనను నిలిపివేశాయి. బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ సినిమాను నిషేధించింది.

# మీ ప్రేమాభిమానాలు నాకు దేవుని ఆశీస్సులు



### కర్ణాటక ఓటర్లకు ప్రధాని
## మోడీ బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ, మే 9:** అసెంబ్లీఎన్నికల పోలింగ్‌కు ముందురోజు ప్రధాని మోడీ కర్ణాటక ప్రజలకు బహిరంగ లేఖ రాసారు. ఆదేవుడే తనకు ఆశీస్సులు అందచేసినట్లు కర్ణాటకప్రజలంతా ఎంతో ప్రేమాభిమానాలుచూపించారని ఆజాదీకా అమృత్‌కాల్‌సమయంలో మన భారత దేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. కర్ణాటక ప్రజలకు అభివృద్ధిపట్ల పూర్తిస్థాయిలో అవగాహన ఉందని పేర్కొన్నారు పార్టీ అంకితభావంతో కర్ణాటక అభివృద్ధికి పనిచేస్తుందని,ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. కోవిడ్‌మహమ్మారి సమయంలోకూడా కర్ణాటకకు 90వేల కోట్ల వార్షిక పెట్టుబడులు వచ్చాయని, బిజెపి ప్రభుత్వంలో మాత్రమే ఇది సాధ్యం అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 30 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చాయన్నారు. పెట్టుబడులపరంగా కర్ణాటకను నంబర్‌వన్ స్థాయికి తీర్చిదిద్దుతామని, పెట్టుబడులు, పారిశ్రామికరంగం, సృజనాత్మక ఐటిరంగంలోను ప్రథమ స్థానానికి తెస్తామన్నారు. అలాగే విద్యారంగం, ఉపాధిరంగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించడంలోకూడా కర్ణాటక ముందడుగు వస్తుందని ఆయన అన్నారు. మొత్తం 5.2 కోట్లమంది ఓటర్లలో కర్ణాటకలో ఈసారి 9.17 లక్షలమంది మొదటిసారి ఓటుహక్కువినియోగించుకుంటున్నారు. గ్రామీణ,పట్టణ మౌలికవనరులపరంగా సమస్యలనుప్రస్తావిస్తూ రవాణారంగం, ఉపాధి రంగాలు వృద్ధిచెందాలన్నారు. బిజెపి ప్రభుత్వం నిరంతరం భావితరం మౌలికవనరులను కల్పించేందుకు ఎంతోకృషిచేస్తుందన్నారు. రవాణారంగాన్ని ఆధునీకరిస్తుందన్నారు. గ్రామీణ,పట్టణప్రాంతాల్లోకూడా ప్రజల జీవనశైలిని మార్చేదిశగాకృషిచేస్తామని చెప్పారు. మహిళలు,యువతకు ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయన్నారు. కర్ణాటకలో ప్రతి పౌరుని కలలు తనవిగానే భావిస్తానని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి 224 మంది అభ్యర్థులను పోటీకి దించింది. కాంగ్రెస్ 223 మందిని పోటీకి దించితే జెడిఎస్ 207 మందిని పోటీలో ఉంచింది. మొత్తం అన్ని నియోజకవర్గాలకు పదవ తేదీ పోలింగ్ జరుగుతుంది. 13వ తేదీ ఓట్లలెక్కింపుతో ఫలితాలను వెల్లడిస్తారు.

# హైకోర్టు ఆవరణలోనే మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టు

**ఇస్లామాబాద్, మే 9:** పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను మంగళవారం ఇస్లామాబాద్‌హైకోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. గత ఏడాది ఆయన పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత డజ్లకొద్దీకేసులు ఆయనపై పెండింగ్‌లోఉన్నాయి. 70 ఏళ్ల మాజీ ప్రధానమంత్రిని కోర్టు ఆవరణలోనే పోలీసులు, మిలిటరీ అదుపులోకి తీసుకున్నారు.పారామిలిటరీ సిబ్బంది భారీ స్థాయిలో కోర్టు ఆవరణలోకి వచ్చారు.పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ తమ అధినేతను అరెస్టుచేయడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించడాన్ని తప్పుపట్టింది.



గదికి ఉన్న అద్దాలను పగులగొట్టారని, ఇమ్రాన్ బయోమెట్రిక్ డేటా తీసుకునే గదిని కూడా ధ్వంసంచేసారని ఆరోపించారు. గదినుంచి ఇమ్రాన్‌ను బయటికి లాక్కుని వచ్చి అరెస్టుచేసి ప్రత్యేకవాహనంలో తరలించారు. అయితేప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్‌ను మాత్రం ఖాదిర్‌ట్రస్ట్ కేసులో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. కోట్లాదిరూపాయల విలువైన భూమిని బహ్రియా పట్టణంలో అల్‌ఖాదిర్‌ట్రస్టుకు కేటాయించారని, ఈ ట్రస్టు పిటిఐ ఛైర్మన్ ఇమ్రాన్‌ఖాన్ ఆయన భార్యకు చెందినదని ఇస్లామాబాద్‌పోలీసులు ఉర్దూలో ట్వీట్‌చేసారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగానే ఆయన్ను అరెస్టుచేసామని పోలీసులు వెల్లడించారు. కోర్టు ఆవరణపరిసరాల్లో సెక్షన్ 144ను విధించారు. పిటిఐ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ప్రదర్శనలుచేసినా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దేశ అంతర్గత వ్యవహారాలమంత్రి సనాముల్లా ఇమ్రాన్‌ఖాన్ కోర్టు ఎదుట హాజరయ్యేందుకు విఫలం అయ్యారని, అనేకసార్లు నోటీసులు జారీచేసినా ఆయన హాజరుకాలేదని అందువల్లనే పాక్‌నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆధ్వర్యంలో అరెస్టుచేసారని, దేశ ఖజానాకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినందువల్లనే ఆయన్ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఆయన అరెస్టుపరంగా ఎలాంటి హింస జరగలేదన్నారు. కోర్టును వీడే క్రమంలో ఇమ్రాన్‌ఖాన్ విడియోను కూడా విడుదలచేసారు. గతంలో ఐఎస్ఐకి చెందిన ఒక సీనియర్ అధికారిపై ఇమ్రాన్ నిరాధారమైన ఆరోపణలుచేయడాన్ని ఆదేశ ఆర్మీ తీవ్రంగా ఖండించింది. ఐఎస్ఐ అధికారి మేజర్‌జనరల్ ఫైసల్ నసీర్‌కు తనపై జరిగిన హత్యాప్రయత్నాల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు. వజీరాబాద్‌లో తనపై హత్యాయత్నం సంఘటనలో ఆయనప్రమేయం ఉందని ఇమ్రాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఐఎస్ఐ చీఫ్ తనను రెండుపర్యాయాలు హత్యచేసేందుకుకుట్రచేసారని ఆ ర్యాలీలో ఇమ్రాన్ ఆరోపించారు. అర్షద్‌షరీఫ్ హత్యకేసులో ఆయన ప్రమేయం ఉందని, తన పార్టీ సెనేటర్ ఆజమ్ స్వాతిని నగ్నంగా చేసి క్రూరంగా హింసించారని పిటిఐ చీఫ్ ఆరోపించారు. ఈనెల ఏడోతేదీ లాహోర్‌లో జరిగిన ర్యాలీలోనే ఇమ్రాన్ తన వాహనంపైనుంచి ర్యాలీలో ఆర్మీ చీఫ్, ఐఎస్ఐ చీఫ్, షరీఫ్‌ప్రభుత్వంపైనా తీవ్రస్థాయి విమర్శలుచేసారు. సెక్యూరిటీ ఏజెన్సీలనుంచే తనకు ప్రాణహాని ఉన్నదన్న భయంతో టివి యాంకర్ అర్షద్‌షరీఫ్ కెన్యాకు పారిపోయినా గత ఏడాది అక్టోబరులో కెన్యాలోనే హత్యకు గురయ్యాడని ఐఎస్ఐ చీఫ్‌ప్రమేయం ఉందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కూడా అనేకపర్యాయాలు అరెస్టునుంచి తప్పించుకున్నారు. లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంపై పోలీసుల దాడినుంచి కూడా తృటిలో తప్పించుకున్నారు. పాకిస్తాన్ మిలిటరీ రేంజర్స్ ఇమ్రాన్‌ను చుట్టుముట్టి సాయుధ వాహనంలో ఎక్కించుకుని తరలించుకుని పోతున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. తమ అధినేతను క్రూరంగా లాక్కుని వెళ్లారని, తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. అరెస్టు అయిన 15 నిమిషాలకే ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమర్ ఫరూక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి, అదనపు అటార్నిజనరల్, పోలీస్ చీఫ్‌లు 15 నిమిషాల్లోపు తనముందు హాజరుకావాలని ఆదేశించినట్లు పాకిస్థాన్ డాన్‌పత్రిక వెల్లడించింది. కోర్టుకు హాజరయి ఇమ్రాన్‌ను ఎందుకు అరెస్టుచేసారో వివరణ ఇవ్వాలని, ఏకేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేసారన్నది తెలియాలని జస్టిస్‌ఫరూఖ్ ఆదేశించినట్లు పత్రిక ఉటంకించింది. ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణ మొత్తం పాకిస్థాన్ రేంజర్స్ ఆక్రమించుకున్నట్లుగా ఉందని న్యాయవాదులను హింసించారని, ఇమ్రాన్ ఖాన్ కారునుసైతం చుట్టుముట్టారని పిటిఐ నేత ఫవద్‌చౌదరి ఆరోపించారు. ఇమ్రాన్‌ఖాన్ న్యాయవాదిగా చెపుతున్న ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారని, కోర్టు ఆవరణలోనే గాయపరిచినట్లు పిటిఐ ఆరోపించింది. దేశప్రజాసామ్యవ్యవస్థలో ఇదొక దుర్దినమని పిటిఐ వ్యాఖ్యానించింది.

# కర్ణాటకలో ఎన్నికల ఎఫెక్ట్
## ఒకేసారి 5,500 బస్సులు మాయం



**బెంగళూరు/మంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10వ తేదీన జరగనుంది. మే 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల అధికారులు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇన్ని రోజులు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న 5,500 బస్సులు మాయం అయ్యాయి. బెంగళూరు నగరంతో పాటు కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. ప్రతి నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు విధులు నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతంలో ఉన్న అధికారులు, పోలీసులను మరో ప్రాంతంలో విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇవిఎం యంత్రాలు, ఎన్నికల అధికారులు, పోలీసులు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి పిలుచుకుని వెళ్లి వారిని మళ్లీ స్ట్రాంగ్ రూమ్‌లకు పిలుచుకుని రావడానికి ఎన్నికల అధికారులు కెఎస్ఆర్‌టిసి, బిఎంటిసి బస్సులను వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రతి రోజు రోడ్ల మీద వివిధ ప్రాంతాల్లోని ప్రయాణికులను తరలిస్తున్న 5,500 బస్సులు ఎన్నికల విధుల కోసం పంపించడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం కెఎస్ఆర్‌టిసి బస్సులు 3,700, బెంగళూరు సిటీలో నిత్యం సంచరించంప 1,868 బస్సులు ఎన్నిక విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, పోలీసులను తరలించడానికి తీసుకున్నారు. కర్ణాటకలో రెండు రోజుల పాటు కెఎస్ఆర్‌టిసికి చెందిన 46శాతం బస్సులు, బెంగళూరులోని 28శాతం బిఎంటిసి బస్సులను రెండు రోజులు ఎన్నికల విధుల కోసం తీసుకోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పార్టీ ఎలా నడపాలో మాకు తెలుసు: పవార్ కౌంటర్

**పుణె, మే 9:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి వారసుడిని తయారు చేయడంలో శరద్ పవార్ విఫలమయ్యారంటూ ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన చేసిన విమర్శలకు పవార్ తనదైన శైలిలో బదులిచ్చారు. అలాంటి వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమంటూనే పార్టీని ఎలా నడపాలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. ఈమేర విలేకరులతో ఆయన మంగళవారం మాట్లా డారు. ఎన్సీపీలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాలపై శివసేన (ఉద్ధవ్ వర్గం) అధికారిక పత్రిక సామ్నాలో సోమవారం ఓ సంపాదకీయం వెలువడింది. పార్టీ వారసుడి ఎంపికలో ఆయన విఫలమయ్యారని పేర్కొంది. పవార్ రాజీనామా తర్వాత ఏర్పాటైన జంబో కమిటీలో బిజెపితో కలిసి వెళ్లాలనుకునే నాయకులూ సభ్యులుగా ఉన్నారని తెలిపింది. అయితే ఎన్సీపి శ్రేణుల నుంచి ఒత్తిడి కారణంగా ఆ కమిటీ పవార్‌కే మళ్లీ బాధ్యత అప్పగించాలని నిర్ణయించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో సామ్నా సంపాదకీయంపై పవార్‌ను విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. పార్టీ నాయకత్వం గురించి ఎవరో ఏదో రాస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాయడం వారి హక్కు విస్మరించడం మా పని. మేమేం



చేస్తున్నామనే విషయంలో మేం సంతృప్తిగా ఉన్నాం. పార్టీని ఎలా నడపాలో, నాయకత్వాన్ని ఎలా రూపొందించాలో మాకు తెలుసు. ఎవరో చెప్పే వాటిని పట్టించుకోం అని పవార్ వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల మధ్య అన్ని విషయాల్లో 100శాతం పొంతన ఎప్పుడూ ఉండదని, కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయని అవేవీ మహావికాస్ అఘాడిపై ప్రభావం చూపవని పేర్కొన్నారు.



## రాహుల్‌గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 9:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఢిల్లీయూనివర్సిటీ నోటీసులు పంపించింది. అనుమతులు లేకుండా భవిష్యత్తులో వర్సిటీ క్యాంపస్‌లోకి ప్రవేశించవద్దని నోటీసు పంపించినట్లు సీనియర్ అధికారులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు యూనివర్సిటీ హాస్టల్‌లో కొందరు విద్యార్థులను కలుసుకోవడంపై వర్సిటీ తీవ్రంగాపరిగణించింది. మంగళ,బుధవారాల్లో ఈనోటీసులను పంపించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వికాస్ గుప్తా వెల్లడించారు. ఈతరహా పర్యటనలవల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, సరైన ప్రోటోకాల్‌ను కూడా పాటించాలని, విద్యార్థులతో ముఖాముఃనిర్వహించేందుకు వర్సిటీ అధికారిక ప్రోటోకాల్‌ను పాటించాలని సూచించింది. గత శుక్రవారమే రాహుల్ వర్సిటీలోని పోస్టుగ్రాడ్యుయేట్ మెన్స్ హాస్టల్‌ను సందర్శించి కొందరు విద్యార్థులతో ముఖాముఃనిర్వహించి వారితోనే భోజనంచేసారు. రాహుల్‌పర్యటన అనధికారికమని ఇలాంటి పర్యటనలను సహించబోమని మేం నోటీసు జారీచేస్తామని రిజిస్ట్రార్ వెల్లడించారు. అయితే కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ రిజిస్ట్రార్‌చర్యలను తీవ్రంగా ఆక్షేపించింది. ప్రభుత్వ ఒత్తిడితోనే వర్సిటీ అధికారులు ఈచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమపై ఎలాంటి వత్తిడి లేదని, క్రమశిక్షణలోభాగంగా మాత్రమే వ్యవహరిస్తామని రిజిస్ట్రార్ స్పష్టంచేసారు. రాహుల్ పర్యటన జరిగిన వెంటనే వర్సిటీ యాజమాన్యం నోటీసుబోర్డులో ఎలాంటి అక్రమ అనుమతి లేనిప్రవేశాలను ఉపేక్షించబోమని ఇలాంటివాటివల్ల విద్యార్థుల భద్రతతోపాటు వచ్చిన నాయకుని భద్రతకుసైతం ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

# 'కీలక మలుపు వద్ద ప్రపంచం'
## విక్టరీ డే సందర్భంగా పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో, మే 9:** రష్యాకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాలు యుద్ధాన్ని ప్రారంభించాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రపంచం కీలక మలుపు వద్ద ఉందని అన్నారు. మంగళవారం విక్టరీ డే సందర్భంగా మాస్కోలోని రెడ్‌స్క్వేర్ వద్ద జరిగిన పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా యేటా విక్టరీ డే' మే 9న రష్యా ఘనంగా నిర్వహిస్తుంది. 'ప్రస్తుతం ఈ ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద ఉంది. మన మాతృభూమికి వ్యతిరేకంగా ఒక అసలైన యుద్ధాన్ని ప్రారంభించారు' అని పుతిన్ తీవ్ర ఆరోపణలుచేశారు. ఈ యుద్ధంలో రష్యా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మనం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాం. డాన్‌బాస్ ప్రాంత ప్రజలకు రక్షణగా కల్పిస్తాం.



అలాగే ఉక్రెయిన్‌లో సైనిక చర్యలో భాగమై నందుకు గర్వంగా ఉంది అని అన్నారు. అంతేకాకుండా హుర్రే అంటూ పరేడ్‌లో పాల్గొన్న సైనికులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా భారీ స్థాయి సైనిక కవాతు నిర్వహించారు. గత యేడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. రోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధానికి యేడాది దాటింది. దీంతో ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయి. అయినా దీనికి ముగింపు మాత్రం కనిపించడం లేదు. ఈ సమయంలోనే ఇటీవల రష్య అధ్యక్షుడి నివాస, కార్యాలయ భవనాలున్న క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడియత్నం జరిగింది. వాటిని గుర్తించిన పుతిన్ సేన ముందుగానే ఆ డ్రోన్లను పేల్చివేసింది. ఇది ఇరువైపులా తీవ్ర వ్యాఖ్యలకు దారితీసింది. క్రెమ్లిన్ ఘటనవెనుక అమెరికా హస్తం ఉందని రష్యా ఆరోపించింది. మరోపక్కో విక్టరీ డే ముందు ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది.

# ప్రపంచ దేశాల్లో 68.79 కోట్లకు పెరిగిన బాధితులు
## 68.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. మంగళవారం నాటికి మొత్తం 68.79 కోట్లమందికి కరోనాసోకి 68.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,977 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.03 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగామరో 25.60 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.69 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13,.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# గుజరాత్‌లో ఇప్పటికీ తెలియని 2124 మంది మహిళల ఆచూకీ

**అహ్మదాబాద్, మే 9:** గుజరాత్‌లో మొత్తం 41,621 మంది మహిళల ఆచూకీ తెలియడంలేదన్న సంచలన వార్తలతో గుజరాత్‌పోలీసుల్లోకలకలం బయలుదేరింది. ఒక అంగ్లపత్రిక వెలువరించిన కథనంపై ప్రభుత్వానికి మద్దతుగా పోలీస్‌శాఖ రక్షణగా నిలుస్తూ ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకి గుర్తించామని, వారు తిరిగి వచ్చినట్లు ప్రకటించింది. అయితే 2124 మంది మహిళల ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉందని, పోలీసులు వారి ఆచూకీని గుర్తించలేనిపరిస్థితి నెలకొందని వెల్లడించింది. రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ 2021, మరియు 2022 సంవత్సరాల మహిళల మిస్సింగ్ డేటాను ప్రకటించలేదు. 2016 నుంచి 2020 మధ్యకాలంలో మొత్తం 41,621 మంది మహిళలు అదృశ్యం అయ్యారని, వారిలో ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు. వారందరినీ కూడా వారి కుటుంబాలతో కలిపామన్నారు. కుటుంబ కలహాలు, లేవదీసుకుపోవడం, పరీక్షల్లో ఫెయిల్ కావడం వంటి అంశాలతోనే ఎక్కువమంది మహిళల ఆచూకీ లభించడంలేదన్నారు. జాతీయ క్రైమ్‌రికార్డుల బ్యూరో డేటాప్రకారం 2016లో 7105మంది, 2017లో 7712 అలాగే 2018లో 9246, 2019సంవత్సరంలో 9268 మంది మహిళలు అదృశ్యం అయినట్లు ప్రకటించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1327, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,72,800

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1327 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,72,800కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,18,351మంది కోలుకోగా 22,742మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,707చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా,80,17,530మంది వరకు కోలుకున్నారు.1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,01,014కి చేరింది.



# కెనడా, చైనా మధ్య దౌత్యయుద్ధం
## టొరంటో రాజకీయాల్లో బీజింగ్ జోక్యం !

**బీజింగ్, మే 9:** చైనా, కెనడా మధ్య సంబంధాలు నానాటికీ దిగజారుతున్నాయి. ఇరు దేశాలు దౌత్యయుద్ధానికి దిగుతున్నాయి. తమ దేశానికి చెందిన ఎంపిపై నిఘా పెట్టారనే ఆరోపణలతో చైనా దౌత్యవేత్తను కెనడా బహిష్కరించగా, డ్రాగన్ అందుకు ప్రతీకారం తీర్చుకుంది. షాంఘైలోపని చేస్తున్న కెనడా దౌత్యవేత్తను చైనా బహిష్కరించింది. ఝావోవెయ్ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. టోరంటో చర్యకు ప్రతిగా షాంఘైలోని కెనడా కాన్సులేట్ జనరల్‌లో రాయబారిగా పని చేస్తున్న జెన్నీఫర్ లిన్ లాలోండేను బహిష్కరించింది. మే 13లోగా తమ దేశాన్ని విడిచి వెళ్లాలని జెన్నీఫర్‌ను చైనా ప్రభుత్వం ఆదేశించింది. చైనా, కెనడా మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంతగా దిగజారుతున్నాయి. కెనడాలో చైనా ప్రాబల్యం పెరుగుతుండటం పట్ల ఆందోళనలు తలెత్తుతున్నాయి. కెనడాలో 2019,2021ల్లో జరిగిన ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు చైనా ప్రయత్నించిందనే ఆరోపణల పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. లాలోండేను బహిష్కరిస్తామని బీజింగ్ ప్రకటించిన కొద్ది గంటలకే విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి కెనడా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కెనడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ దేశం దృఢంగా, బలవంతంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించారు. కెనడా మీడియా, కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు సమాచారాన్ని రూపొందించారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన చట్టసభ సభ్యుడు మైకెల్ చోంగ్‌తో పాటు చైనాలోని ఆయన బంధువులను చైనా దౌత్యవేత్త లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించింది. దీనిపై స్పందించాలని కెనడా ప్రభుత్వంపై ప్రజల నుంచి ఒత్తిడి తీవ్రమైంది. దీంతో ఝావోను కెనడా తమదేశం నుంచి బహిష్కరించింది. ఉయ్ఘుర్ ముస్లింల పట్ల చైనా వ్యవహరిస్తోన్న తీరును ఖండిస్తూ చోంగ్ కెనడా పార్లమెంట్‌లో ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఆయన్ను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ అంతర్గత వ్యవహారాల్లో ఏ విధంగాను విదేశీ జోక్యాన్ని సహించబోమని కెనడా విదేశాంగ మంత్రి మెలనీ జోలే వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలు ఎవరైనా ఇలాంటి ప్రవర్తనను కనబరిస్తే వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. కాగా కెనడాలో రాజకీయ జోక్యం ఆరోపణలు చైనా మరోసారి ఖండించింది. చైనా, కెనడా సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణిస్తున్నాయి. 2018లో చైనాకు చెందిన మహిళా వ్యాపారవేత్త మెంగ్ వాంఝౌను కెనడా అరెస్ట్ చేయగా అందుకు ప్రతిగా చైనా ఇద్దరు కెనడీయులను అదుపులోకి తీసుకుంది. మాజీ దౌత్యవేత్త కోవ్రిగ్, వ్యాపారవేత్త అయిన మైఖెల్ స్పావోర్‌ను చైనా తిరిగి వెళ్లడానికి 2021లో అనుమతిచ్చింది. కెనడాలో భారీ సంఖ్యలో చైనా సంతతి ప్రజలు నివసిస్తున్నారు. వీరి సాయంతో తమ రాజకీయాల్లో చైనా జోక్యం చేసుకుంటోందని ఆరోపణలు తలెత్తుతున్నాయి. చైనా జోక్యం పెరుగుతుండటం కెనడా ప్రభుత్వానికి, ప్రధాని జస్టిస్ ట్రూడోకు సంకటంగా మారింది.

# ఒక్క మామిడి పండు ధర రూ.1900 - జపాన్‌లో ప్రకృతి సాగుతో కొత్త మామిడి

**టోక్యో, మే 9:** మామిడి ఉత్పత్తిలో జపాన్‌రైతు కొత్తచరిత్ర సృష్టించాడు. మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే వాతావరణంలో మామిడిని పండించి అందరి దృష్టి తనవైపు తిప్పుకోగలిగాడు. హొక్కైడో ద్వీపంలోనితోకచి ప్రాంతానికి చెందిన హిరోయుకి నకగావా అనేరైతు 2011నుంచి మామిడిసాగుచేస్తున్నారు. గడ్డకట్టే చలి వాతావరణంలో గ్రీన్‌హౌస్ లోపల 36 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేలా ఏర్పాట్లుచేసి మామిడితోటలు పెంచాడు. అక్కడ పండిన ఒక్కొక్క పండును ప్రస్తుతం 230 డాలర్లకు విక్రయిస్తున్నాడు. అంటే భారత కరెన్సీలో 19వేల రూపాయలు అన్నమాట. సుస్థిర వ్యవసాయంలో ఆతడుచేసిన ప్రయోగం ఒక్కరోజున ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడిని ఉత్పత్తిచేస్తుందని భావించలేదు. ఒక పెట్రోలియం కంపెనీని నడిపిన నకగావా తాను వ్యవసాయం చేస్తానంటే ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. హొక్కైడోలో నేను ప్రకృతిసహజమైన ఉత్పత్తులనే సృష్టించాలని నిర్ణయించినట్లు చెప్పాడు. మియాజాకి దక్షి ప్రిఫెక్చర్‌కు చెందిన మరొక మామిడిరైతు మార్గదర్శకత్వంలో శీతాకాలంలో మామిడి పండించడంకూడా సాధ్యమేనని నిరూపించాడు. నోరావర్క్స్ జపాన్ పేరుతో స్టార్టప్ వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించి తన మామిడిబ్రాండ్‌నుహకుగిన్ నో తైయోగా అంటే మంచుసూర్యుడు బ్రాండ్‌గా మార్చి పండించాడు. నకగావా సాగురహస్యం మంచు వేడినీటి బుగ్గలు రెండు సహజవనరులను మాత్రమే వినియోగించాడు. శీతాకాలంలో మంచును నిల్వచేసి వేసవిలో తన గ్రీన్‌హౌస్‌లను చల్లబరిచేందుకు ఉపయోగిస్తున్నాడు. దీనివలన లపండ్లు ఆలశ్యంగా పక్కావనికి వస్తాయి. గ్రీన్‌హౌస్‌ను వేడిచేయడానికి సహజమైన వేడినీటి బుగ్గలు ఉపయోగిస్తాడు. సీజన్‌లో సుమారు ఐదువేల మామిడి పండ్లనుపండిస్తున్నట్లు తెలిపాడు. 2014లో ఇసెటాన్ డిపార్టుమెంటల్‌స్టోర్‌లో తన మామిడిపండును ప్రదర్శనకు ఉంచితే 400 డాలర్లకు అమ్ముడుపోయిందని, ఒక్క మామిడిపండుకు కళ్లుచెదిరే ధర పతాక శీర్షికలకు ఎక్కి అందరి



దృష్టిని ఆకర్షించింది. ఇపుడు నకాగవా క్లయింట్లలో మామిడిపువ్వులకేకులలో పండ్లను ఉపయోగించే ఆసియాస్ బెస్ట్ ఫిమేల్‌చెఫ్ నాట్సుకో షోజి వంటి రెస్టారెంట్‌లు కూడా ఉన్నాయి. విదేశాల్లోకూడా వందలాదికస్టమర్లు ఉన్నారు. హాంకాంగ్‌ల్లోని సిటీసూపర్ వంటి అత్యాధునిక రిటైలర్లకు తన మామిడి పండ్లను ఆయన సరఫరాచేస్తున్నాడు. శీతాకాలంలో వ్యవసాయం వల్ల ఆయన ఊహించని విధంగాప్రనయోజనాలు పొందుతున్నట్లు తెలిపాడు. మామిడి టీకోసం ఒక ప్రముఖ కంపెనీ లుపిసియా తనను సంప్రదించిందని నకగవా చెప్పాడు. శీతాకాలంలో టోకాచిని పండ్ల ఉత్పత్తికేంద్రంగా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించడానికి అదేపద్ధతిని ఉపయోగించి ఇతర ఉష్ణమండల ఉత్పత్తులనెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాడు. వెచ్చని వాతావరణంలో వృద్ధిచెందడానికిప్రసిద్ధిచెందిన పండ్లను సాగుచేయాలని నిర్ణయించాడు.

# సిఎం ముఖ్యసలహాదారుగా సోమేశ్‌కుమార్ నియామకం

## పదవీకాలం మూడేళ్లు, కేబినెట్ ర్యాంక్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్(రిటైర్డ్)కు కీలక బాధ్యతలు అప్పగించారు. సోమేశ్‌కుమార్‌ను తన ముఖ్య సలహాదారుగా నియమించుకున్నారు. మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్య సలహాదారుకు కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమేశ్‌కుమార్ మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. గతంలో ఆయన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయనను హైకోర్టు తీర్పు మేరకు ఏపీకి కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన ఆంధ్రప్రదేశ్‌లో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. ఇక, ఇటీవలే సోమేశ్‌కుమార్ విఆర్ఎస్ తీసుకున్నారు. దీంతో సిఎం కెసిఆర్ ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. బిహార్‌కు చెందిన ఆయన 1989 బ్యాచ్ ఐఎఎస్ అధికారి... రాష్ట్ర విభజన సమయంలో ఆయనను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటయించినా... సెంట్రల్ అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్(క్యాట్) ఉత్తర్వుల మేరకు తెలంగాణలోనే కొనసాగారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. అయితే క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ తెలంగాణ హైకోర్టులో సవాల్ చేయడంతో హైకోర్టు ఆయనను తక్షణం ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మరో అవకాశం లేకపోవడంతో 2023 ఫిబ్రవరిలో ఆయన ఏపీ జీఏడీలో రిపోర్టు చేశారు. ఆ వెంటనే హైదరాబాద్‌కు వచ్చారు. ఏపీ ప్రభుత్వం కూడా ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. ఒక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, మరో రాష్ట్రంలో అంతకంటే తక్కువ పోస్టులో పని చేయడానికి సోమేశ్ ఇష్టపడలేదు. ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు ఏపీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోద ముద్ర వేశారు. వాస్తవానికి సోమేశ్‌కుమార్‌కు 2023 డిసెంబర్ వరకూ సర్వీస్‌లో కొనసాగే అవకాశం ఉంది. కానీ తెలంగాణ ప్రభుత్వంలో మరో పోస్టులో కొనసాగడానికి వీలుగా ఆయన ముందుగా విఆర్ఎస్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి.

ఇటు డీవోపీటీ నిబంధనల ప్రకారం 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన వవారు స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తే... దానిని కేంద్రం ఆమోదించాల్సిన అవసరం లేదు. సదరు అధికారులు ఏ రాష్ట్రానికి కేటాయించిన వారు అయితే ఆ రాష్ట్ర ప్రభుత్వమే విఆర్ఎస్‌ను ఆమోదించవచ్చు. సోమేశ్‌కుమార్ కూడా ఈ నిబంధనలను ఉపయోగించుకుని విఆర్ఎస్‌ను ఆమోదింప చేసుకున్నట్లు ఐఎఎస్ వర్గాల్లో చర్చ జరిగింది.

ఇన్ని నెలల తర్వాత సోమేశ్‌కుమార్‌ను మళ్లీ తెలంగాణ ప్రభుత్వమే కీలక పదవి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి చీఫ్ సెక్రటరీగా పనిచేసిన రాజీవ్‌శర్మ ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు పదవిలో కొనసాగుతున్నారు.

అయినప్పటికీ సోమేశ్‌కుమార్‌కు ముఖ్య సలహాదారు పేరుతో కీలక పనులు అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది.

# రిజర్వు బ్యాంకు వద్ద సెక్యూరిటీ బాండ్లు వేలం వేసి రూ.3050 కోట్లు రుణం తీసుకున్న ప్రభుత్వం

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మంగళవారం రిజర్వ్ బ్యాంకు వద్ద సెక్యూరిటీ బాండ్ల వేలంలో ఏపీ ప్రభుత్వం పాల్గొంది. సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా రూ.3, 50వేలకోట్ల రుణం ఏపీ ప్రభుత్వం తీసుకుంది. ఇందులో రూ.1000కోట్లు 6 సంవత్సరాలకు 7.34శాతం, మరో రూ.1000 కోట్లు 20 ఏళ్ళకు 7.37శాతం వడ్డీతో ఏపీ ప్రభుత్వం అప్పుగా తీసుకుంది. రూ.500ను 8 సంవత్సరాలకు 7.40శాతం, మరో రూ.500కోట్లు 10 సంవత్సరాలకు 7.39 శాతం, ఇంకో రూ.500 కోట్లు 15 సంవత్సరాలకు 7.38శాతం వడ్డీతో ఏపీ ప్రభుత్వం అప్పు పొందింది. ఈ రోజు సాయంత్రానికి ఖజనాలో మొత్తం డబ్బు జమకానుంది, ఇందులో రిజర్వ్ బ్యాంక ఓడిని రూ.1500 కోట్లు మినహాయించే అవకాశం ఉంది. మిగతా డబ్బుతో ఉద్యోగులకు వేతనాలు, పెన్షనర:లకు పెన్షన్‌లు వస్తాయని ఉద్యోగులు ఆశిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది,ఇన్పుడు తీసుకున్న అప్పుతో కలిని గడిచిన 40 రోజుల్లో 9వేల 500 కోటులంలల మేర ప్రభుత్వం రుణం తీసుకున్నట్లు సమాచారం.

## ఆత్రేయపురం చిన్నపేటలో మహిళ హత్య

**ఆత్రేయపురం, మే 9, ప్రభాతవార్త :**డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం చిన్నపేటలో నక్క మహాలక్ష్మి (50) అనే వివాహిత దారుణ హత్యకు గురైంది. దీనిపై రావులపాలెం సిఐ రజిని కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక ఎస్సై సిహెచ్ సుధాకర్ తెలిపారు. ఆ వివరాల ప్రకారం.. ఆత్రేయపురం చిన్నపేటలో నక్క మహాలక్ష్మి వ్యవసాయ పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటారు. అయితే రెండు పోర్షన్లు గల ఇంటిలో ఒక పోర్షన్‌లో ఈమె నివాసం ఉంటున్నారు. రెండో పోర్షన్‌లో ఆమె కొడుకు, కోడలు ఉంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానికులు ఫిర్యాదు మేరకు ఆత్రేయపురం పోలీసులు ఆమె ఇంటిని సోదా చేసి చూశారు. చూడగా మృతురాలు నక్క మహాలక్ష్మి ముఖంపై రక్తపు గాయాలతో చేతులు మెలితిరిగి శవమై కనిపించింది. దీనిపై కేసు నమోదు చేశారు. కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిసు_్తన్నట్లు ఆత్రేయపురం ఎస్సై సిహెచ్ సుధాకర్ తెలిపారు.

## గంజాయి పట్టివేత 'వార్త' వరుస కథనాలపై స్పందించిన పోలీసులు - పోలీసుల అదుపులో గంజాయి క్రయ విక్రయదారులు

త అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. గంజాయి అక్రమ రవాణాపై ం వార్త ం వరుస కథనాలపై పోలీసులు స్పందించారు. గంజాయి స్మగ్లర్లను అరికట్టేందుకు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న లక్షల రూపాయల విలువైన గంజాయిని సీజ్ చేశారు. తుని నుంచి అడ్డదారిలో తరలిస్తున్న గంజాయిని అయినవిల్లి మండలం క్రాప గ్రామంలో స్మశానవాటిక వద్ద క్రయ విక్రయాలు జరుపుతుండగా ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారంతో హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గంజాయిని క్రయ విక్రయాలు జరుపుతుండగా దాడి చేసి గంజాయితో పాటు ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి అయినవిల్లి ఎస్సై ఎస్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. తునికి చెందిన కర్రి సత్తిబాబు 900 గ్రాములు గంజాయిని తీసుకుని వచ్చి క్రాప గ్రామంలో సోమవారం రాత్రి స్మశానవాటిక వద్ద కాకినాడకు చెందిన జన్నాధం రాజేష్, ఫ్రెంచ్ యానాంకు చెందిన బల్లా వెంకట శివాజీలకు విక్రయిస్తుండగా ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారంతో మాటువేసి గంజాయిని పట్టుకుని సీజ్ చేయడమే కాకుండా గంజాయిని క్రయ విక్రయాలు జరుపుతున్న ఆ ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు... ఇందులో పాత్రదారులు ఎవరెవరు ఉన్నారనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.



వరుస కథనాలపై పోలీసులు స్పందించారు. గంజాయి స్మగ్లర్లను అరికట్టేందుకు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న లక్షల రూపాయల విలువైన గంజాయిని సీజ్ చేశారు. తుని నుంచి అడ్డదారిలో తరలిస్తున్న గంజాయిని అయినవిల్లి మండలం క్రాప గ్రామంలో స్మశానవాటిక వద్ద క్రయ విక్రయాలు జరుపుతుండగా ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారంతో హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గంజాయిని క్రయ విక్రయాలు జరుపుతుండగా దాడి చేసి గంజాయితో పాటు ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి అయినవిల్లి ఎస్సై ఎస్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. తునికి చెందిన కర్రి సత్తిబాబు 900 గ్రాములు గంజాయిని తీసుకుని వచ్చి క్రాప గ్రామంలో సోమవారం రాత్రి స్మశానవాటిక వద్ద కాకినాడకు చెందిన జన్నాధం రాజేష్, ఫ్రెంచ్ యానాంకు చెందిన బల్లా వెంకట శివాజీలకు విక్రయిస్తుండగా ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారంతో మాటువేసి గంజాయిని పట్టుకుని సీజ్ చేయడమే కాకుండా గంజాయిని క్రయ విక్రయాలు జరుపుతున్న ఆ ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు... ఇందులో పాత్రదారులు ఎవరెవరు ఉన్నారనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

# ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి ఉద్యమించిన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమ కారుల ఫోరం ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి నెల రోజులపాటు జూన్ 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ ఫోరం ప్రతినిధులు, ఉద్యమకారులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పిస్తారని చెప్పారు. సోమ వారం తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కోసం పలు వాగ్దానాలు చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీతోసహా ఇతర రాజకీయ పార్టీలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడికి ప్రతినెల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ పథ కాల్లో 20 శాతం కోటా ఉద్యమ కారులకు కేటాయించాలని, ఉద్యమకారులను స్వాతంత్ర్య సమర యోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జంగా సుదర్శన్, రవీందర్, శ్రీనివాస్‌గౌడ్, విష్ణు వర్ధన్, నరేందర్‌గౌడ్, కోలా జనార్ధన్, జెరు షాలెం మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రదర్శిస్తున్న కోలా జనార్దన్, డాక్టర్ చీమా శ్రీనివాస్

## ఝార్ఖండ్ నక్సల్స్ కాల్పుల్లో నగరవాసి మృతి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 9, ప్రభాతవార్త :** జార్ఖండ్ రాష్ట్రంలో నక్సలైట్లు నగరానికి చెందిన ఓ వ్యక్తిని కాల్చి చంపారు. హైదరాబాద్ కొత్తపేటలోని విజయపురికాలనీలోని సన్‌షైన్ అపార్ట్మెంట్లో వీ.శరత్‌బాబు(55) నివాసం ఉంటున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సబ్యుడు సీఎం రమేష్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ఒరిస్సాలో జరిగిన ప్రాజెక్టు వర్క్‌లో కూడా ఇతను పనిచేశాడు. కాంట్రాక్టు వర్క్ విషయమై నాలుగు రోజుల క్రితం శరత్‌బాబు ఝార్ఖండ్ వెళ్లాడు. కాగా మంగళవారం విధి నిర్వహణ నిమిత్తం వాహనంలో వెళ్తుండగా అతన్ని కాల్చి చంపారు. శరత్‌బాబుకు భార్య ఒక కొడుకు ఉన్నారు. మృతదేహాన్ని ప్రత్యేక విమానంలో అర్ధరాత్రి వరకు నివాసానికి తీసుకు వస్తున్నట్లు బంధువులు తెలిపారు. శరత్‌బాబు మృతితో స్థానికంగా విషాద ఛాయలు నెలకొన్నాయి.



జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారాం అహిర్‌తో సమావేశమైన సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్

# నోటిఫికేషన్‌తరువాతనేఅడ్మిషన్లు తీసుకోవాలి

- మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు ఇవ్వరాదు
- త్వరలో అనుబంధ గుర్తింపు పూర్తి
- మాటామంతిలో మంత్రి సబిత, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లను నోటిఫికేషన్ కంటే ముందుగానే తీసుకుంటే చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ స్పష్టం చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కాలేజీలు పత్రికలు, ఛానల్స్‌లో ఇవ్వదలచిన ప్రకటనలకు సంబంధించి ముందుగానే ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన మాని టరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. జూనియర్ కాలేజీలు కరపత్రాల ప్రచారానికి సంబంధించి.. అలాగే వాల్ రైటింగ్‌కు సంబంధించి కూడా తప్పనిసరిగా మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకో వాలన్నారు. మంగళవారం ఇంటర్ ఫలితాల అనంతరం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ విలేకరులతో కొద్దిసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఇష్టానుసారంగా ప్రకటనలు ఇవ్వడానికి లేదని స్పష్టం చేశారు. మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు జారీ చేస్తే ప్రకటనలకు ఎంత ఖర్చు చేశారో అంతే మొత్తం ఫైన్ వేస్తామన్నారు. కాలేజీలు ప్రచారం చేసుకునే కరపత్రాలు, వాల్‌రైటింగ్ కోసం కూడా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. కాలేజీలకు సంబంధించిన వివరాలను.. అలాగే విద్యార్థి సాధించిన విజయాలను ప్రచారం చేయాలనుకుంటే.. ఆయా కాలేజీల కోడ్‌లను తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే విద్యార్థి విజయాలను ప్రచారం చేసుకునే క్రమంలో అతని హాల్‌టికెట్ నంబర్ తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే నీట్, జేఈఈ, ఎంసెట్‌లో తప్పకుండా ర్యాంకులు అంటూ ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే.. ఇంటర్ బోర్డున ిబంధనల మేరకు వారికి తగిన పెనాల్టీతోపాటు ఇతర చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు సంబంధించిన అనుబంధ గుర్తింపు(అప్లియేషన్) త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రభుత్వరంగ కాలేజీలకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపును పూర్తి చేసినట్టు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు సంబంధించిన గుర్తింపు ప్రక్రియ 40 శాతం పూర్తి అయిందని.. త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. జూన్ 1 నుంచి ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులను ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని తెలిపారు. నోటిఫికేషన్‌ను జారీ చేసిన తరువాతనే ఇంటర్ అడ్మిషన్లను చేపట్టాలని స్పష్టం చేశారు.

## అయిదు, ఆరేళ్లుగా ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 5, 6 ఏళ్లుగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఉత్తీర్ణతలో బాలికలే ముందంజలో ఉంటు న్నారు. ఉత్తీర్ణతా శాతంలో సెకండియర్‌తోపాటు మొదటి సంవత్సరం ఫలితా ల్లోనూ బాలికలే ముందుంటున్నారు. సెకండియర్ ఫలితాల్లో బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత 15.97 శాతం ఎక్కువగా ఉండగా.. మొదటి సంవత్సరంలో 14.02 శాతం ఉత్తీర్ణత ఎక్కువగా సాధించారు. మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. ఒక్కరి ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. ఇక ద్వితీయ సంవత్సరంలో 46 మందిపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. 11 మంది విద్యార్థుల ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. మొదటి సంవత్సరంలో 4,82,675 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,97,741 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 61.68 శాతంగా నమోద.

# జనాభా కంటే సెల్‌ఫోన్లు ఎక్కువ!

## 3.5 కోట్ల జనాభాకు 4 కోట్ల కనెక్షన్‌లు

### దేశంలోనే అత్యధికం: సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనే టెలికాం సూచిలలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ముందుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత స్టేట్ బ్రాడ్‌బ్యాండ్ కమిటీ సమావేశంలో టెలికాం రంగంలో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఇంటర్ డిపార్ట్‌మెంట్ సమస్యలపై చర్చించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ఐటి ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, ఆర్ అండ్ బి కార్యదర్శి శ్రీనివాసరాజు, పి అండ్ ఆర్ కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియాతో పాటు బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు. ఖదాపు 3.5కోట్ల జనాభాకు నాలుగు కోట్లకు పైగా మొబైల్ కనెక్షన్‌లతో టెలిసాంద్రత 107శాతం దేశంలో అత్యధికం అన్నారు. 97.7శాతం గ్రామాలు మొబైల్ కనెక్టివిటితో ఉన్నాయన్నారు. దేశంలో 5 జి ప్రారంభించిన అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్నారు. పెండింగ్‌లో ఉన్న రైట్ ఆఫ్ వే దరఖాస్తుల పరిస్థితిని సమావేశంలో సమీక్షించారు.

5 జి సేవలను వేగవంతం చేసేందుకు వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏ రకమైన తవ్వకాలనైనా ప్రారంభించేందుకు కాల్ బి ఫోర్ యు డిగ్ యాప్ ద్వారా ముందస్తు సమాచారం అందించిన తరువాత తవ్వకాలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాలు ముందుగా యాప్‌ను ఉపయోగించేలా అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వా ప్రధాన కార్యదర్శి కోరారు.

## చీకోటి ప్రవీణ్‌కు ఇడి మరోసారి తాఖీదులు

### మరో ఇద్దరికి కూడా నోటీసులు

### 15న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** క్యాసినో నిర్వాహకుడు హైదరాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు మరోసారి తాఖీదులు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని అందులో ఆదేశించారు. థాయ్ లాండ్‌లో ఇటీవల వెలుగుచూసిన గ్యాంబ్లింగ్ వ్యవహారంలో చీకోటి సహా 90 మంది వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా వున్నారు. వీరిలో కొందరు రాజకీయ నేతలు, ఇంకొందరు సర్కారీ విభాగాల అధికారులున్నారు. అక్కడి ఘటనలో వీరంతా అరెస్టు కావడం, బెయిలుపై విడుదల కావడం తెలిసిందే. కాగా ఈడీ అధికారులు చీకోటి ప్రవీణ్‌తో పాటు అతని అనుచరులు సంపత్, మాధవ రెడ్డిలకు కూడా నోటీసులు ఇచ్చారు. థాయ్‌లాండ్ ఘటనలో అక్కడ పట్టుబడ్డ వారంతా ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఈడీ గుర్తించిందని సమాచారం. ఈ క్రమంలోనే ఇందులో కొందరిని విచారించేందుకు ఈడీ రెడీ అయినట్లు సమాచారం. వీరి విచారణ వారం పది రోజులకు పైగా సాగే వీలుందని సమాచారం.

# జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్‌తో సిఎస్, డిజిపి భేటీ

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల జనగణన, సమస్యలు తదితర అంశాలను పరిశీలించేందుకు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారం అహిర్ హైదరాబాద్ పర్యటనకు విచ్చేశారు. ఆయన వెంట జాతీయ బిసి కమిషన్ సలహాదారు రాజేష్ కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఛైర్మన్ అహిర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకరోజు పర్యటన నిమిత్తం హైదరాబాద్ వచ్చిన అహిర్‌తో హరిత ప్లాజాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బలహీనవర్గాల పథకాలను గూర్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రం బడుగు, బలహీనవర్గాలకు అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను గూర్చి తెలియచేశారు. అంతేకాకుండా ఓబీసీలకు రిజర్వేషనఉ్ల, రిజర్వేషన్లలో రోస్టర్ అమలును గూర్చి వెల్లడించారు. కాగా రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ఏర్పాటుఉ చేసిన షీ టీమ్స్, పోలీస్ విభాగం చేపట్టిన వివిధ కార్యక్రమాలనఉ గూర్చి డీజీపీ అంజనీకుమార్ తెలియచేశారు. అదేవిధంగా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారంతో మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సీఎండీ, భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) చీఫ్, హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీల ఛాన్సలర్లు, డీడీ న్యూస్ రీజినల్ హెడ్ తదితరులు భేటీ అయ్యారు.

# జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయండి

## అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీకే దిక్కులేదా?

### సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం బహిరంగ లేఖ రాసారు. మీ ప్రభుత్వంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి బానిసల కంటే హీనంగా మారిందన్నారు. వాళ్లతో గొడ్డు చాకిరి చేయించుకోవడం తప్ప, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రదర్శిస్తోందన్నారు. న్యాయంగా వారికి దక్కాల్సిన హక్కు అయిన ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గత 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్న మీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు. ఎంత సేపు రాజకీయాలే తప్ప జూనియర్ పంచాయతీ కార్యదర్శుల గోసను పట్టించుకునే సోయి లేకుండా పోయిందన్నారు. దేశంలోనే మా పంచాయతీలు ఆదర్శం అందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఆ గొప్పల వెనుక పగలనక, రాత్రనక కుటుంబాలను సైతం పట్టించుకోకుండా పంచాయతీ కార్యదర్శులు పడిన శ్రమ ఉందన్నారు. వారి కష్టంలో రాష్ట్రంలోన గ్రామపంచాయతీలకు 79 అవార్డులు వచ్చాయన్నారు. నూతన పంచాయతీ రాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం బాండ్ లేబర్ మాదిరిగా మూడేళ్ల ప్రొబేషనరీ పిరియడ్‌తో 2018లో నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. 2019 నప్రిల్ 12న 9355 మందిని పలు రకాల షరతులను విధించి రూ.100రూపాయల బాండ్ పేపర్ మీద సంతకాలు తీసుకుని ఉద్యోగాలు తీసుకున్నారన్నారు. మూడు సంవత్సరాల పిరియడ్ 2022 నప్రిల్ 11న పూర్తయిందన్నారు. అయితే వారిని క్రమబద్ధీకరణ చేయకుండా వారి ప్రొబేషనరీ పిరియడ్‌ను పెంచుతున్నట్లు సిఎం హోదాలో అసెంబ్లీలో ప్రకటన చేశారన్నారు.

# టాప్ మార్కులతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తామేమీ ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల విద్యార్థులకు తక్కువ కాదని నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు గానూ ఎంపీసీలో 991 బైపీసీలో 990 మార్కులను సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 465 మార్కులను సాధించగా.. బైపీసీలో 434 మార్కులను సాధించారు.

**మొదటి సంవత్సరంలో బైపిసిలో 434 మార్కులు.. ఎంపిసిలో 465 మార్కులు**

**సెకండియర్‌లో ఎంపిసిలో 991 మార్కులు.. బైపిసిలో 990 మార్కులు సాధించిన విద్యార్థులు**

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించి భుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులతోపాటు.. గురుకులాల్లో చదివే విద్యార్థులకు తామేమీ తీసిపోలేదని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు 99 శాతం మార్కులు సాధించి నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ హుజూర్‌నగర్‌కి చెందిన ఎస్‌వి వైష్ణవీ దేవి ఎంపీసీలో 1000కి 991 మార్కులు సాధించింది. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజ్ భైంసాకు చెందిన జవేరియా ఫిర్దోస్ నిజా ఎంపీసీలో 1000 మార్కులకు గానూ 990 మార్కులను సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ న్యూమలక్‌పేట్‌కి చెందిన మీనాక్షి 986 మార్కులను.. ఏఎస్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సంతోషినగర్, ఖమ్మంకు చెందిన తప్పెట రోహిణి బైపీసీలో 1000కి 990 మార్కులను సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సొక్కయ్యగుట్ట, బీంగల్‌కు చెందిన నిచ్చమొల్ల సౌమ్య బైపీసీలో 1000కి 989 మార్కులు సాధించింది.

ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గోదావరిఖనికి చెందిన టేకు రజిత 1000కి 989 మార్కులు సాధించింది. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రాజేంద్రనగర్‌కు చెందిన వర్ష్య మంజుల మంగియా చౌహాన్ 1000కి 973 మార్కులను సాధించాడు. హెచ్‌ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గరల్‌న్స సత్తుపల్లికి చెందిన దాసరి సిరి 1000కి 972 మార్కులను సాధించింది. మొదటి సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ బాయ్స్, పెద్దపల్లికి చెందిన ఉట్ల సాయి అమూల్య 470కి 465 మార్కులు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గరల్స్, ఫలక్‌నూమాకు చెందిన సైమా జమా 470కి 465 మార్కులు సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఖమాన్‌పూర్‌కి చెందిన రాడారపు శ్రీనిధి 440కి 434 మార్కులను సాధించింది.

గవర్నమెంట్ జూనియరన కాలేజ్, గూడూరుకి చెందిన ఉప్పునూతల రుచిత 440కి 432 మార్కులు సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ తాండూర్‌కి చెందిన సైదా ఆసిఫియా హాష్మీ బైపీసీలో 440కి 432 మార్కులు సాధించింది. హెచ్‌ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, హన్మకొండకి చెందిన కల్లా సందేష్ 500కి 487 మార్కులు సాధించాడు. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నాంపల్లికి చెందిన సానియా 500కి 481 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గోదావరిఖనికి చెందిన కన్నూరి రాజలక్ష్మి 500కి 496 మార్కులు సాధించింది

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

## -కొమడవోలు జగనన్న కాలనీని పరిశీలించిన జిల్లా ప్రత్యేకాధికారి శశిభూషణ్



ప్రభాతవార్త-ఏలూరు :గృహ నిర్మాణాలకు ప్రస్తుత వాతావరణం అనువుగా ఉన్న నేపథ్యంలో హౌసింగ్ నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు ఏలూరు జిల్లా ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏలూరు అర్బన్ పరిధిలో కొమడవోలులో జగనన్న కాలనీ లేఅవుట్ ను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణాల పురోగతిని త్రాగునీరు, విద్యుత్, రహదారులు వంటి సౌకర్యాలు ఏర్పాటును పరిశీలించారు. ప్రాజెక్ట్ విలువ, ఇప్పటి వరకు ఎంత శాతం పనులు పూర్తయ్యాయని హౌసింగ్ పిడిని వివరణ కోరారు. ప్రతి గృహాన్ని నిర్ణీత లక్ష్యపు గడువులోపు నిర్మాణాలు పూర్తిచేయడానికి ఎక్కువ కూలీలను పెట్టి కాలనీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కాలనీ కాంట్రాక్టర్ ను ప్రత్యేకాధికారి ఆదేశించారు. ఇళ్లపట్టా పొందిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టి పూర్తిచేయడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనపై ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్ తో మాట్లాడుతూ ఏలూరులో మూడు పెద్ద జగనన్న లేఅవుట్లలో కొమడవోలు లేఅవుట్ ఒకటని 7 వేల మంది కుటుంబాలకు ఈ లేఅవుట్ లో పట్టాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ లేఅవుట్ స్థలంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూమిని గుర్తించడం జరిగిందని త్వరలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. త్రాగునీరు నిమిత్తం మున్సిపాలిటీ నుండి అమృత్-2 పథకం కింద ఏర్పాట్లకు ప్రణాళికను ప్రతిపాధించినట్లు కలెక్టర్ వెంకటేష్ ప్రత్యేకాధికారి శశిభూషణ్ కు వివరించడం జరిగింది. ఈ పరిశీలనలో హౌసింగ్ పిడి(ఎఫ్ఎసి) ఇ.నరసింహారావు, ఆర్డిఓ కె.పెంచల కిషోర్, ఏలూరు మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఏలూరు తహశీల్దారు సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్నరైతు పోరు బాటు యాత్ర విజయ వంతం చేయాలి



ప్రభాతవార్త ఆచంట : మండలం మార్టేరు లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆడిటోరియంలో ఆచంట నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి శ్రీ పితానిసత్యనారాయణ మాట్లాడుతూ స్విచ్ నొక్కే ముఖ్యమంత్రి కి రైతులగోడు ఏం వినిపిస్తుందిని మండిపడ్డారు పేద రైతులు సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు అకాల వర్షాలు కారణంగా తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కూడ ఆన్లైన్లో కొనుగోలు చేయ్యాలనిడిమాండ్ చేశారు. తడిసిన మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు రైతులకు పూర్తిస్థాయిలో గోని సంచులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆర్బీకే కేంద్రాల ద్వారా శాతాన్ని బట్టి ధాన్యం కొనుగోలు చేయాలని చెబుతూనే మరొక కేజీ అదనంగా తూయ్యాలని అడగడం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు ఆ కేజీ ధాన్యం సొమ్ముకూడ పరిహారం చెల్లించాలని కోరారు కొనుగోలు చేసిన ప్రతి 21 రోజుల్లో సొమ్ము బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కోరారు గత ప్రభుత్వాలు ఆధునీకరణ యంత్రాలకు సబ్సిడీ పనిముట్లు అందిస్తే రైతు ప్రభుత్వం అని చెప్పుకునే జగన్ రెడ్డి ప్రభుత్వం బరకాలు సైతం అందించలేక పోయిందని ఆరోపించారు ఈనెల 11వ మరియు12వ తేదిలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన చంద్రన్నరైతు పోరు బాట యాత్రను ఇరగవరం నుండి తణుకు వై జంక్షన్ వరకు జరుగుతుంది రైతు పోరుబాట యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి తెలుగుదేశం పార్టీ నాయకులు తమనుపూడి శ్రీనివాస్ రెడ్డి కేత మీరయ్య వేలిచేటి రాజేంద్రప్రసాద్ బీరా నరసింహమూర్తి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు కర్రి అచ్యుత్రామిరెడ్డి వెలగల బుల్లి రామిరెడ్డి తమ్మినేని ప్రసాద్ రాష్ట్ర సర్పంచ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షుడు పిల్లి సత్తిరాజు చింతపల్లి రామకృష్ణ రవి వర్మ తదితరులు పాల్గొన్నారు

# పంట మునిగింది పరిహారం ఇవ్వండి.

పాలకోడేరు: ప్రభాత వార్త: పాలకోడేరు మండలం పాలకోడేరు లో ఉండే నియోజకవర్గం ఎమ్మెల్యే మంతెన రామరాజు( కలవపూడి రాంబాబు) ఆధ్వర్యంలో రైతుల కష్టాలను వివరిస్తూపాలకోడూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రామరాజు తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. రైతుల పడుతున్న బాధలను వెంటనే తీర్చే విధంగా తహసిల్దార్ ను ఎమ్మెల్యే రామరాజు కోరారు. పాలకోడూరు మండల టిడిపి అధ్యక్షులు దెందుకూరి కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షులు రెడ్డి శ్రీను,మండల టిడిపి కోశాధికారి మాధవరావు, సాల మల్లేశ్వరరావు, మండల టిడిపి నాయకులు మరియు



కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు సమస్యలపై

## కంట్రోల్ రూమ్ కి చెప్పండి - పశ్చిమ కలెక్టర్ ప్రశాంతి



నరసాపురం రూరల్ ప్రభాతవార్త : జిల్లాలో రైతులకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చెయ్యాలని అధికారు లకు జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం నరసాపురం మండలం సీతారామపురం ( సౌత్ )రైతు బరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టరు అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ప్రతి రైస్ మిల్లులో ఒక ఈ వో పి ఆర్డి ని నియమించడం జరిగిందని అధికారి రైస్ మిల్లులోనే ఉండి ధాన్యం దిగుమతి చేసుకునే టప్పుడు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారు పర్యవే క్షించాలని కలెక్టరు అన్నారు . ప్రతి ఆర్.బి.కె వద్ద విఆర్ఓ , వీఏఏ, పంచాయతీ సెక్రెటరీ ,సీనియర్ ఇన్స్పెక్టర్ , సహకార శాఖ సిబ్బంది , ఇతర అధికారులను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రైతులు అవసరమైన గోనెసంచులు, హమాలీలు వాహనాలను రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని వాటిని పర్యవేక్షించాలని కలెక్టరు ఆదేశించారు. రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసిన వారికి సకాలంలో డబ్బులు రైతుల బ్యాంక్ అకౌంట్ లో నేరుగా జమ చేయడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. ఒకసారి ట్రక్ షీట్ జనరేట్ అయిన తర్వాత రైతులెవ రూ మిల్లులకు వెళ్ళవలసిన అవసరం లేదని సదరు విషయ సంబంధిత అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టరు అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 8121676653కి ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేసినట్లయితే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసు కుందని ఆ చర్యలకు అనుగుణంగా సిబ్బంది పనిచేయాలని కలెక్టరు సూచించారు.ఆన్లైన్ ,ఆఫ్ లైన్ విధానంలో కూడా ధాన్యం కొనుగోలు చెయ్యాలని ,ఆఫ్ లైన్ లో కొన్న ధాన్యాన్ని సాయంత్రం కల్లా ఆన్లైన్ చేయాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎక్కడ రోడ్లపక్కల ధాన్యం ఉ ండకుండగా ఎప్పటి కప్పుడు ధాన్యం కొనుగోలు చేసి తరలించాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టే రైస్ మిల్లర్లను ఎవర్ని ఉపేక్షించేది లేదని కలెక్టరు హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది కలిగించిన రైస్ మిల్లులను సీజ్ చేయడం జరిగిందని కలెక్టరు అన్నారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు హ్యాపీగా సజావుగా జరిగేందుకు అధికారులు నిరంతరం పనిచే యాలన్నారు.ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించి ఆ సమస్యను తక్షణమే పరిష్కరించాలని మండలం ప్రత్యేక అధికారులకు మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట ఆర్ డి వో దాసి రాజు, తహశీల్దారు యస్ యం ఫాజిల్, యం పి డి వో యస్ వి యస్ ప్రసాద్ యాదవ్, వ్యవ సాయ శాఖ అధికారులు,రైతులు

# జనసేన పట్టణ నూతన కమిటీ

భీమవరం టౌన్ మే 9 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలో జనసేన భీమవరం మండల నూతన కమిటీ నియామకం జరిగింది. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగింది. జిల్లా అధ్యక్షుడు%ం% నియోజకవర్గ ఇన్చార్జి గోవిందరావు కార్యవర్గాన్ని ప్రకటించారు. గోవిందరావు మాట్లాడుతూ మండలం అధ్యక్షులుగా మోకా శ్రీనివాస్ ని నియమించామన్నారు. మండల కమిటీ 28 మందితో కూడిన కమిటీని వేశామని ఆయన తెలియజేశారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతంగా ఈ మండల కమిటీ కృషి చేయాలని ఆయన వాళ్లకి సూచించారు. అనంతరం పి ఎ సి సభ్యులు కనకరాజు సూరి మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలతో కూడిన బలమైన కమిటీని నియమించామని పట్టణంలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్ , పట్టణ సెక్రెటరీ సుంకర రవి, జనసేన నాయకులు బండి రమేష్ కుమార్, పంతం ప్రసాద్, కాళీ శేఖర్,ఆకుల శ్రీనివాస్ రామాయణం శ్రీనివాస్, ఉండపల్లి శ్రీనివాస్, అప్పారావు మారిసెట్టి రాంప్రసాద్, భగత్ సింగ్,



పత్తి హరి, గ్యాస్ శ్రీను, అతికల ఆంజనేయ ప్రసాద్, మండల ప్రెసిడెంట్ మోకా శ్రీనివాస్, సెక్రటరీ కత్తుల నీలెంద్ర, వైస్ ప్రెసిడెంట్లు, మండల కమిటీ సభ్యులు,నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో ఉద్రిక్తత

## ఉద్యమాలు కాదు దోపిడీని ఆపండి





ప్రభాతవార్త : పాలకొల్లులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తో పోలీసులు మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. రైతులను చే స్తున్న దోపిడీని ఆపాలని రైతులని ఎర్రిపప్ప అన్న మంత్రి నాగేశ్వరరావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు రైతులు అన్ని విధాల నష్టపోయారని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు మెడలో తాడు బిగించుకొని నిరసన తెలిపారు.





# లాంచనంగా జగనన్నకు చెబుదాం ప్రారంభం

## -సమస్యల పరిష్కారానికి సంప్రదించవలసిన టోల్ ఫ్రీ నెంబరు 1902


ప్రభాతవార్త-ఏలూరు : సంతృప్తిస్థాయిలో వినతుల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే ఉద్దేశ్యంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఎమ్మెల్యేలు దూలం నాగేశ్వరరావు, విజర్ ఎలిజా, జిల్లా, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ ఎవిఎన్ఎస్ మూర్తి, అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, జెడ్పీ సిఇఓ రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు విజర్ ఎలిజా, దూలం నాగేశ్వరరావులు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గురించి ప్రజలు తెలుసుకోవడానికి వీలు కల్పించడంతో పాటు వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమే ఈ వేదిక ముఖ్యఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్న తపనతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మంచి కార్యక్రమానికి నాంది పలికారన్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబరు



1902 కు ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సంప్రదించవచ్చన్నారు.

# పాలకోడేరు మండల బిజెపి విస్తృతస్థాయి సమావేశం

పాలకోడేరు: ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చేరిగిన రాష్ట్ర బిజెపి కార్యదర్శి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ. పాలకోడేరు మండలం పెన్నాడ బిజెపి విశృత స్థాయి సమావేశం బిజెపి మండల నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ పాల్గొన్నారు. శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, మద్యపాన నిషేధమన్నారు మద్యపానం నిషేధం లేదని, రాష్ట్ర మంత్రులు భూకబ్జాలకు పాల్పడుతున్నారని, మైనింగ్ మాఫియా ఎక్కువగా ఉందని, అలాగే దేశంలో ఎక్కడ గంజాయి దొరికిన దానికి మూలం ఆంధ్రప్రదేశ్ అని శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వంపై చార్జిషీట్ వేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే ఉండి నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కోట రామ్మూర్తి మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో ఈ యొక్క పైలాడిక పాలన కొనసాగుతుందని వైసీపీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ఉండి నియోజకవర్గం లో ఏ గ్రామంలోనూ మంచినీరు సరఫరాలేదని ఆయన ఈ



వర్మ మాట్లాడుతూ అసలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏం జరుగుతుందో ఏమిటో అర్థం కావట్లేదని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఐకే రాజు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ప్రసాదం ఏడుకొండలు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎస్ లక్ష్మీపార్వతి, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఇంగువ వెంకటేశ్వరరావు, ఎస్సీ మోర్చా కోశాధికారి పొత్తెడ హరిప్రసాద్, ఎస్సీ మోర్చా మండల కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, మరియు బిజెపి మండల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులకు పూర్తి న్యాయమే ప్రభుత్వ లక్ష్యం

పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు వైసీపీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో శాసనమండలి సభ్యులు- కవురు శ్రీనివాస్ మాట్లాడారు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ మరియు పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జ్ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూఇటీవలే కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిఇప్పటికే సంబంధిత అధికారులతో సమీక్షించి,వారిని క్షేత్రస్థాయిలో స్వీయ పరిశీలన జరిపి సమగ్రంగా పంట నష్టం నివేదిక రూపొందించాలని ఆదేశించడం జరిగిందన్నారురైతులు పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు



సంవత్సరానికి 13.500 ఇవ్వడం జరుగుతుందన్నారు ధాన్యం కొనుగోలులో దాళారులు ప్రమేయం లేకుండానే నేరుగా రైతు ఖాతాలో జమ చేస్తున్నారు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు నేరుగా రైతు ఖాతాలో నష్టపరిహారం ఇవ్వడం జరిగింది అని కవురు శ్రీనివాస్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో వైసీపీ నాయకులు గుణ్ణం నాగబాబు పాలకొల్లు జెడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు పాలకొల్లు మండల కన్వీనర్ మైఖేల్ రాజు గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ పాలకొల్లు %జిజూ% కన్వీనర్ పార్టీ వెంకటరత్నం మండల,పట్టణ పార్టీలో వివిధ హోదా కలిగిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు వలన దెబ్బతిన్న పంటల రైతులను ఆదుకోవాలి

టి. నర్సాపురం, మే-09, ప్రభాతవార్త: అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు చెందిన రైతులను ఆదుకోవాలని మండల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అకాల వర్షాల వలన ధాన్యం వేరుశనగ మిరప మొక్కజొన్న అరటి మామిడి అనేక పంటలు రాయలసీమ కోస్తా జిల్లాల్లో పూర్తిగా దెబ్బతిన్నాయని టిడిపి పార్టీ నాయకులు జయవరపుశ్రీరామ మూర్తి, శీలం వెంకటేశ్వరరావు, నాయుడు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. అరటి మొక్కజొన్న వేరుశనగ పంటలకు రూ.25000/- చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ,అదేవిధంగా మామిడి అరటి బొప్పాయి రైతులకు 50 వేలు చొప్పున నష్టపరం చెల్లించాలని డిమాండ్ చేశారు. 75 కేజీలబస్తా ధాన్యాన్ని 1530 రూపాయలకు కొనుగోలు చేయాలని వారు కోరారు. ధాన్యం కొనుగోలులో రైతులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలోడిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆచంట సూర్యనారాయణ కొండపల్లి రవి పెద్దిన సత్యనారాయణ ఆచంట అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ ఫీల్డ్ హైవే వారు - చెరువుల్లో మట్టి త్రవ్వకం ఆపండి.

టి.నర్సాపురం, మే-09, ప్రభాతవార్త: గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం మండలంలోని పలు చెరువులలో ప్రోక్లైన్లతోమట్టిని త్రవ్వడం వల్ల రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా టి. నర్సాపురం ఎర్ర చెరువులోనూ, ఏపికుంట, కిట్టప్పగుంట లోనూ మట్టి త్రవ్వకాలను రైతులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. లోతు ఎక్కువగా త్రవ్వడం వల్ల ఆయ కట్టు రైతులకు తూముల ద్వారా నీళ్లు వె ళ్లే అవకాశం ఉండదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అదేవిధంగా ఎండాకాలంలో పశువులు నీళ్లు తాగేందుకు కూడా అవకాశం ఉండదని, పశువులు చెరువుల్లో కి వెళితే లోతుగా ఉన్న ప్రాంతాలలో పడి చనిపోయే అవకాశం ఉందని రైతులు వివరిస్తున్నారు. టీ నర్సాపురం లోని ఎర్ర చెరువు పక్కన హిందూ స్మశాన వాటిక ఉందని అప్పుడప్పుడు స్మశాన వాటికి వచ్చేవాళ్లు స్నానాలకు చెరువులోకి వెళ్తుంటారని భవిష్యత్తులో చెరువు లోతు ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తక్షణం చెరువుల్లో మట్టి త్రవ్వకాలను ఆపివేసి ప్రత్యామ్నాయంగా హైవేకు వేరేచోట మట్టిని ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు రైతులు కోరుతున్నారు. చెరువుల్లో లోతైన త్రవ్వకాలను ఆపాలని కోరుతూ మంగళవారం మండల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. త్రవ్వకాలను ఆపేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ డైరెక్టర్ గా చింతలపూడి నియోజకవర్గ వైసీపీ నాయకులు సొంగా సందీప్.



. లింగపాలెం ప్రభాతవార్త మే 9... చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం ధర్మాజీగూడెం మేజర్ పంచాయతీ వైసీపీ యువ నాయకులు, మిత్రదీప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఛైర్మన్ శ్రీ సొంగా సందీప్ గారిని శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఇటీవల దెందులూరు కార్యక్రమానికి హాజరైనపుడు సందీప్ సేవా కార్యక్రమాలను నేరుగా తెలుసుకుని పార్టీ కి సేవలు చేసినందుకు గాను త్వరలోనే మంచి గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చి, తక్కువ సమయం లో ఎక్కువ గుర్తింపు వచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లిడ్ క్యాప్ డైరెక్టర్ గా నియమిస్తూ ఈ నెల 8 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు. వైస్సార్సీపీ ఆవిర్భావం నుంచి ఈయన పార్టీకి సేవలందిస్తున్నారు.2014 లో చింతలపూడి నియోజకవర్గం వైసీపీ పార్టీ గెలుపు కోసం విశిష్ట సేవలందించారు. 2018 నుంచి వైసీపీ పార్టీ అధికారం లోకి రావడం కోసం క్రియాశీలక పాత్ర పోషించారు, సోషల్ మీడియా భాద్యతలు స్వీకరించి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. 2019 అధికారం లోకి రాగానే సొంగా సందీప్ గార్కి ఏలూరు పార్లమెంట్ సభ్యులు ఎంపీ శ్రీ కోటగిరి శ్రీధర్ గారు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా టెలికామ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ బిఎస్ఎన్ఎల్ బోర్డు డైరెక్టర్ ) గా భాద్యతలు అప్పగించారు. పార్టీ లో మంచి గుర్తింపు గల నాయకుడిగా పేరు సంపాదించుకున్న సందీప్ తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం లో, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ గౌరవ నీయులు శ్రీ వై వీ సుబ్బారెడ్డి గారితో, ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారితో, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ సజ్జల రామకృష్ణ రెడ్డి గారితో మంచి సత్సంభందాలు కొనసాగిస్తున్నారు. ఈ సంవత్సరం లోనే మూడు సార్లు సీఎం శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారిని కలవడం విశేషం. కుల, మత, రాజకీయ, పార్టీ లకతీతంగ సేవలందించి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ఉత్తమ సామజిక సేవా అవార్డు లు అందుకుని నిస్వార్ధంగా పేరొందిన మన నియోజకవర్గ నాయకుడు సొంగా సందీప్ గారు మరిన్ని ఉన్నత పదవుల్లో అధిరోహించాలని కోరుకుంటూ.... లిడ్ క్యాప్ డైరెక్టర్ గా నియమించిన గౌరవనీయులు శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి గార్కి కృతజ్ఞతలు తెలిపారు

## మద్ది ఆలయానికి పోటెత్తిన భక్తులు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో స్థానికులతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. తొలుత ఉదయం స్వామివారికి తమలపాకులు అర్చన, అష్టోత్తర పూజలను ఆలయ అర్చకులు జరిపించారు. దేవస్థానానికి వివిధ సేవల రూపేణా లక్షా 42వేల 897 రూపాయల సమకూరింది. అన్నదాన సత్రంలో సుమారు 1100మందికి అన్నప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మల్నీడి మోహన్‌కృష్ణ (బాబి),మానికల బ్రహ్మానందరావు, కర్పూరంర వి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు కార్యక్రమాలను పర్యవేక్షించారని ఆలయ ధరన్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థినులు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : తిరుపతిలో రాష్ట్ర స్థాయిలో జరిగిన సీఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్‌లో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన టీమ్ సభ్యురాలు బి.ఢిల్లీశ్వరి, కె.జయశ్రీ విజేతలుగా నిలిచారు. వీరిరువురు జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ కళాశాలకు చెందిన విద్యార్థినులు కావడం విశేషం. ఈ సందర్భంగా మంగళవారం కళాశాల ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు.

## 55 మంది వృద్ధులకు కంటి పరీక్షలు



గణపవరం మే 9 ప్రభాతవార్త: గణపవరం మండలం పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోమర్రు గ్రామంలో మంగళవారం డాక్టర్ వై ఎస్ ఆర్ కంటి వెలుగు ప్రోగ్రాం క్రింద 60 సంవత్సరాల దాటిన వృద్ధులకు నేత్ర వైద్యాధికారి ఐ శ్రీనివాస్ 55 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించగా అందరికీ కళ్ళజోళ్ళు పడినట్లు ఆయన తెలిపారు. ఈ కళ్ళజోళ్ళు ప్రభుత్వము ఉచితముగా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశ వరపు శైలజ, వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ జె విల్సన్ బాబు, పి ప్రదీప్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, హెల్త్ అసిస్టెంట్ కె వేణు, ఆశా కార్యకర్తలు విప్పర్తి లలిత కుమారి, వి లలిత కుమారి,పాల్గొన్నారు.

## నేడే ఎమ్మెల్యే పర్యటన


చాట్రాయి, మే9, ప్రభాతవార్త చాట్రాయి మండలంలో చనుబండ చిన్నంపేట గ్రామాలలో నూజివీడు శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు బుధవారం పర్యటించ నున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి చెప్పారు. చనుబండలో సచివాలయం 1 భవనం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా చిన్నంపేటలో సకార సంఘం భవనం ప్రారంభించినట్లు దేశి రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల వైసిపి కార్యకర్తలు విరివిగా పాల్గొని ఆయన కోరారు.

## 26 మద్యం బాటిల్ స్వాధీనం వ్యక్తిపై కేసు నమోదు



గణపవరం మే 9 ప్రభాతవార్త: అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి 26 బ్రాందీ మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు గణపవరం ఎస్ ఐ వేముల వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గణపవరం మండలం మల్లపురాజుపేట గ్రామ సెంటర్లో ఈరోజు మధ్యాహ్నం బ్రాందీ బాటిల్స్ అమ్ముతున్నారు అనే సమాచారం రావడంతో ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది తో ఆ ప్రదేశానికి వెళ్ళగా సంచిలో 26 బ్రాందీ క్వార్టర్ బాటిల్స్ పెట్టుకుని ఒక వ్యక్తి ఉన్నట్లు ఆయన తెలిపారు.ఆ వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి 26 క్వాటర్ బాటిల్స్ స్వాధీన చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి తాడేపల్లిగూడెం కోర్టుకు రిమాండ్ కు పంపినట్లు ఎస్ ఐ తెలిపారు.ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## టెన్త్ ఫస్టు సాధించిన భువనేశ్వరికి సత్కారం



భీమవరం టౌన్ మే 9 ప్రభాతవార్త : పదో తరగతి పరీక్షల్లో భీమవరం మండలంలో అత్యధిక మార్కులతో మండల ఫస్ట్ వచ్చిన కే భువనేశ్వరిని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అభినందించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ ఎంపీటీసీ కేత నాగమణి, ఎంపీటీసీ టు తేలి జోసఫ్ రవికుమార్ ఎంపీపీ నరసింహ బాబు, జడ్పిటిసి కాంగ్రేగుల నరసింహారావు ,హెడ్మాస్టర్ ఐ రాంబాబు ఇన్చార్జి హెచ్ఎం బి నాగబాబు పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది విద్యా కమిటీ గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు

## డిగ్రీలో ప్రవేశానికి అడ్మిషన్ ప్రారంభం



గణపవరం మే 9 ప్రభాతవార్త: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో 2023-24 సంవత్సరానికి గాను డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషను జరుగుచున్నాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సులు వివరాలు బి ఎ -30 సీట్స్,బీకాం (జనరల్ )-50 సీట్లు, బీకాం (కంప్యూటర్స్)-50సీట్లు, బిఎస్సి (ఎంపీసీ)-30సీట్లు, బీఎస్సీ (ఎంపీసిఎస్)-50సీట్లు, బీఎస్సీ (బి జెడ్ సి)-30 సీట్లు ఉన్నాయని ఆమె తెలిపారు. కాలేజిలో ప్రత్యేకతలు అత్యాధునికమైన కంప్యూటర్ ల్యాబ్స్, అనుభవం కలిగిన సీనియర్ లెక్చరర్స్, సువిశాలమైన తరగతి గదులు, సువిశాలమైన గ్రౌండ్. సౌకర్యాలు ఉన్నట్లు ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ కి పి దేవా 7901056668 సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ప్రజలు ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవా కార్యక్రమాలు వినియోగించుకోవాలి



గణపవరం మే 9 ప్రభాతవార్త: గణపవరం మండలం పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్య క్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వై యస్ ఆర్ సి పి నాయకులు కాకర శ్యామ్ సుందర్( సన్) మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందించే ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.వైద్యాధికారిణి డాక్టర్ కె.ప్రియాంక మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పటల్ లో కాన్పులు జరగడం శ్రేయస్సు కరమని ,గర్భిణిని అని నిర్ధారణ అయిన మూడోవ నెల లోపు ప్రభుత్వ ఆసుపత్రిలో పేరు నమోదు చేయించుకొని అన్నారు. రెండు టి డి ఇంజక్షలు,180 ఐరాన్ మాత్రలు,క్రమము తప్పకుండా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు స్థానిక ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు ద్వారా కానీ, హాస్పటల్ వైద్యులచే చేయించు కోవాలని, చేయించుకోవాలని ఆమె అన్నారు. కాన్పు సమయంలో 108 వాహనం,కాన్పు అనంతరం తల్లి బిడ్డ వాహనం ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇందుకూరు వెంకట నరసింహారావు (ఐ వి రాజు),విజయ్ , ఆరోగ్య సహాయకులు నామాల రాజు ,అన్న కుమారి, టి.వి.సుబ్బలక్ష్మి, మేరి జోన్స్, నాగమణి , ఆశ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



కామవరపుకోట, మే 9, ప్రభాతవార్త. : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కామవరపుకోట తహసీల్దార్ కార్యాలయం ఎదుట పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ ధర్నా నిర్వహించి, తహసీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఘంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందని అన్నారు. చేతి కందిన పంటలు తడిసిముద్దయ్యి రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతే వారిని ఆదుకునేది పోయి, రాష్ట్ర మంత్రులు రైతులను కించపరచడం సిగ్గుచేటు అన్నారు. తడిసిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, సర్పంచులు పసుమర్తి పార్థసారథి, గూడపాటి కేశవరావు, వేముల నాగేశ్వరరావు, గోరీక దాసులు, మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా నిలిచేందుకు పవన్ పర్యటన

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పంట నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు జనసేనాని పవన్ కళ్యాణ్ ఉమ్మడి పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లో పర్యటించనున్నారని జనసేన చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అకాల వర్షాలకు వివిధ రకాల పంటలు చేతికొచ్చే సమయంలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులను ఆదుకోకుండా వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ తీరును స్వయంగా తెలుసుకొని రైతులకు అండగా నిలిచేందుకు జనసేనాని పర్యటన సాగుతుందన్నారు. పవన్ పర్యటనను జయప్రదం చేయాలని జనసైనికులకు పిలుపునిచ్చారు.

## ఎకరాకు రూ.30వేలు చెల్లించాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30వేలు చెల్లించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్‌చంద్రశేషు డిమాండ్ చేశారు. టీడీపీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం జంగారెడ్డిగూడెం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్‌చంద్రశేషు మాట్లాడుతూ వరి ధాన్యంతో పాటు బొప్పాయి, నిమ్మ, దానిమ్మ, పసుపు, మొక్కజొన్న, వేరుశెనగ, మామిడి, శెనగ, అరటి, ఇతర ఉద్యాప పంటలు దెబ్బతిన్నాయన్నారు. ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉండి రైతులకు ఒరిగింది శూన్యమన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులు ఆకుమర్తి రామారావు, పాతూరి అంబేద్కర్, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, బొబ్బర రాజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదిన జంగారెడ్డిగూడెం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీహెచ్.కిషోర్‌కుమార్ తెలిపారు. మంగళశారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ కేసులు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్, మనోవర్తి, బీఎస్ఎన్ఎల్, బ్యాంకు మొండి బకాయి తదితర కేసులు రాజీ చేసుకోవచ్చని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జగనన్నకి చెబుదాంతో సమస్యలకు చెక్



భీమవరం,మే 9 ప్రభాతవార్త : వ్యక్తిగతంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారాన్ని ఇంకా మెరుగు పరిచేందుకు చేస్తున్న ప్రయత్నం ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రారంభం సంతృప్తిస్థాయిలో వినతుల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు నిర్ణీత గడువులో గా నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే ఉద్దేశ్యంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గురించి ప్రజలు తెలుసుకొనేందుకు వీలు కల్పించడంతో పాటు వారినుండి ఫిర్యాదులు స్వీకరించి సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమే ఈ వేదిక ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్న తపనతో మంచి కార్యక్రమానికి నాంది పలికామన్నారు.ఇందుకోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబరు 1902 కు ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సంప్రదించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయం జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి, భీమవరం జిల్లా కలెక్టరు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ కమిషనర్, పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేకాధికారి కె.కన్నబాబు , జిల్లా యస్ పి యు. రవిప్రకాష్, జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ ,భీమవరం శాసనసభ్యులు గ్రంధి. శ్రీనివాస్ , జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ,డి ఆర్ ఓ శ్రీమతి కె. కృష్ణ వేణి , ఎన్ఫోర్స్మెంట్ ఆడిషినల్ యస్ పి రవి కుమార్, డి సి సి బి చైర్మన్ పి వి యల్. నరసింహ రాజు,డి సి యం యస్ చైర్మన్ వేంద్ర. వెంకట స్వామి, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు దేవరకొండ. అఖిల , భీమవరం మండల యం పి పి పేరిచర్ల. విజయ రామరాజు, ఏ యం సి చైర్మన్ కోటిపల్లి. నాగ దుర్గ మల్లేశ్వరరావు (బాబు),రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టరు కామన. నాగేశ్వరరావు, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే. యుగంధర్,ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నరు.

## అన్న సమారాధన ప్రారంభించిన రవితేజ




భీమవరం టౌన్ మే 9 ప్రభాతవార్త : భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు మంగళవారం తో ముగిశాయి. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తనయుడు గ్రంధి రవితేజ మహా నివేదన చేసి అన్న సమారాధనను ప్రారంభించారు. ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అధ్వర్యంలో అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు గణపతి హెూమం,విజయ గణపతికి గరిక పూజ నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని ప్రసాదాన్ని స్వీకరించారు.

## మంత్రి కారుమూరిని దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన



వీరవాసరం, ప్రభాతవార్త, మే 9: రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు, తణుకు శాసనసభ్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దూషించిన టీవీ5 యాంకర్ మూర్తి, విజయవాడ టిడిపి అధికార ప్రతినిధి పట్టాభి అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఈ నెల 6వ తేదీన టివి-5 లో జరిగిన డిబేట్ కార్యక్రమంలో మూర్తి యాంకర్ గా వ్యవహరించగా, టిడిపి అధికార ప్రతినిధి పట్టాభి ప్రస్తుత ప్రభుత్వం చనిపోయిందని గత ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెరగలేదని గౌరవ ముఖ్యమంత్రిని సైకో అనే వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా మాట్లాడారని, మంత్రి కారుమురిని సైతం ఇష్టానుసారంగా కించపరుస్తూ మాట్లాడారన్నారు. గౌరవ మంత్రి హెూదాలో ఉండి సేవ చేస్తున్న కార్మికుని ప్రతిష్టకు భంగం వాటిల్లేలా మాట్లాడిన పట్టాభి పైన, యాంకర్ మూర్తి పైన, టీవీ-5 యాజమాన్యం పైన తగిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యాదవ సంఘం డిమాండ్ చేసింది. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో రైటర్ నాయక్ కు ఫిర్యాదును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కోరసిక పెద్దిరాజు, కందుల వెంకటేశ్వరరావు ,ఎస్ మోహన్ రావు, కోరసిక నాగేశ్వరరావు, జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జె వి కె -4 స్టాక్ పాయింట్ ను పరిశీలించిన ఏపీసి శ్యాంసుందర్



వీరవాసరం, ప్రభాతవార్త, మే9: స్థానిక ఎం ఆర్ కె ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జెవీకే- 4 స్టాక్ పాయింట్ ను ఏపీసీ శ్యాంసుందర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీసి శ్యాంసుందర్ మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులందరికీ పాఠశాల ప్రారంభం రోజునే జెవీకే కిట్లు అందించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ప్రతి మండలానికి ఒక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందని స్టాక్ పాయింట్లలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, షూస్, సాక్సులు, బ్యాగులు, యూనిఫాంలు మొదలైన వస్తువులను భద్రపరిచేందుకు ఏడు గదులను సిద్ధంగా ఉంచమన్నారు. వాటిలో ఈ వస్తువులను ముందుగా భద్రపరిచి పాఠశాలల వారీగా లెక్కించి అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించిన సూచన ప్రకారం దిక్కులవారీగా వస్తువులను గదులలో భద్రపరచాలని ఏపీసి తెలిపారు. ఇప్పటివరకు మండలానికి పాఠ్యపుస్తకాలు, షూస్ యూనిఫార్మ్, సాక్సులు, వచ్చాయని మండల విద్యాశాఖ అధికారి బి వినాయకుడు తెలిపారు. ఈ వస్తువులను సిఆర్పిలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు విభజించి భద్రపరుస్తున్నారన్నారు. డివైఈఓ శ్రీరామ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి ప్రభామంజరి ,సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నారి దుర్గాబాయ్ దేశముక్



భీమవరం టౌన్ మే 9 ప్రభాతవార్త : ఆదర్శ మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ వర్ధంతి ప్రజా సంఘాలు మహిళా ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలతో క్విట్ యిండియా స్థూపం వద్ద జిల్లా సర్వోదయమండలి ఆధ్వర్యంలో నిర్వహిచారు ప్రముఖ ఉపాధ్యాయిని సయ్యద్ షెహనాజ్ ముఖ్య అతిధిగా పాల్గొని దుర్గాబాయ్ దేశ్ ముఖ్ రాజమండ్రిలో రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారని, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ అనుచరురాలుగా గాంధీజీ ఉధ్యమాలలో చురుకుగా పాల్గొన్నారని 1931 - 1933 వరకు మూడు పర్యాయములు బ్రిటీష్ వారు అరెస్టు చేసారని భారత రాజ్యాంగ సభలో దుర్గాబాయ్ సభ్యురాలుగా వున్నారని అటువంటి మహిళా మూర్తిని బావితరాలలో తెలియచెప్పాలని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్ నేషనల్ కన్వీనర్ డి. శీతల్ భవాని జ్యోతి వెలిగించి 1923లో దుర్గాబాయ్ కాకినాడలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారని, విద్యా శిక్షణ, నిరుపేద మహిళల కోసం పిల్లలు కోసం వికలాంగుల కోసం పునరావృతా కేంద్రాలు ఆనాడే నిర్వహించారని అన్నారు. క్లబ్ డిస్ట్రిక్ ఆర్గనైజర్ గాలి జాన్సీ లక్ష్మి, అరుణశ్రీ, యం. దీప్తి, వై.నీలిమ, లు దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఆదర్శ మహిళా సంఘాలు ఈనాటికీ నడుస్తున్నాయని అన్నారు. జిల్లా సర్వోదయ మండలి నాయకులు యిందుకూరి ప్రసాదరాజు, చెరుకువాడ రంగసాయిలు త్వరలో జిల్లాలోని మహిళా సంఘాలను ఎంపిక చేసి దుర్గాభాయ్ పేరిట అవార్డులు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బట్టిప్రోలు శ్రీనివాస్, బొండా వెంకట సుబ్బారావు, అజయ్ వర్మ, చుక్కనశ్రీ, షేక్ చాన్ బాషా, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# సేంద్రియ సాగులో మహిళలను ప్రోత్సహిస్తూ..



**కష్టాల కొలిమిలోంచి వచ్చిన వాళ్లకే కన్నీటి విలువ తెలుస్తుంది. చిన్న వయసులో కుటుంబ బాధ్యతలు మోసిన సామల్ల శ్వేత.. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబా వ్యధని అర్థం చేసుకున్నారు. వాళ్లకు అండగా నిలిచారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి విశిష్ట మహిళా పురస్కారాన్ని అందుకున్న ఆమె తన ప్రయాణం గూర్చి తెలులుసుకుందాం..**

మాది సిద్ధిపేట దిగువ మధ్యతరగతి కుటుంబం. అమ్మ భారతమ్మ కూలీ. నాన్న కృష్ణ హమాలీ పని చేసేవారు. నాకో చెల్లి ఇద్దరు తమ్ముళ్లు, అమ్మానాన్నలు ఇద్దరూ పనులకు వెళ్తే చెల్లి, తమ్ముళ్లను నేను చూసుకునేదాన్ని ఇంటి పనుల్లో పడి.. పదో తరగతి ఫెయిల్ అయ్యా. దాంతో పెళ్లి చేద్దాం అన్నారు. అప్పుడు మా పెద్దమ్మ కొడుకు అడ్డుపడి మళ్లీ పరీక్ష రాసేలా చేశాడు. ఉపకార వేతనాలతో ఇంటర్ నెట్టుకొచ్చా. అమ్మకు తోడుగా చిన్నచిన్న పనులకు వెళ్తూ ఉండేదాన్ని. డిగ్రీ అయిపోయిన వెంటనే మా బాబాయి సిసిసి (కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్) అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చారు. ఉద్యోగం దొరికిందని సంబరపడ్డా. నా మొదటి జీతం రూ. 4 వేలు.

**ఒక్కొక్కరిది ఒక్కో కథ...** 18 ఏళ్లకే పెళ్లి... పిల్లలు వ్యవసాయంలో వచ్చిన నష్టాన్ని భరించలేక భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకే లేనప్పుడు కోడలెందుకు అన్నారు అత్తింటివాళ్లు. ఆమెకు చావు తప్ప వేరే దారి లేదనుకున్నప్పుడు ఆవిడ దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పా, ఆర్థికంగా మా సంస్థ అదుకుంటుంది అని భరోసా ఇచ్చాను. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వ్యవసాయం చేసి అప్పుల పాలయ్యారు. భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. అటు పుట్టింటికి ఇటు అత్తింటికి కాక మిగిలిపోయిందా మహిళ. ఈ పదేళ్లలో ఇలాంటి ఎన్నో కన్నీటి కథలు విన్నా. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కనుక్కోవడం, వారిని పరామర్శించడం, ధైర్యం చెప్పడం, ఎక్స్‌గ్రేషియాకు ఎలా దరఖాస్తు చేసుకునేలా చూడటం ముఖ్యంగా పిల్లలు కూలి పనులకు వెళ్లకుండా బడులకు పంపేదాన్ని. చిన్నవయసులో భర్తను కోల్పోయిన వారితో పదోతరగతి పరీక్షలు రాయించేవాళ్లం. వాళ్లని కలిసి వారి బాగోగులు తెలుసుకునేటప్పుడు కళ్లల్లో నీళ్ల తిరిగేవి. కూలీనాలీ చేసుకుంటూ బతుకు బండిని లాగే ఆడవాళ్లే ఎక్కువ. చేసిన అప్పులు తీర్చడానికి పస్తులుండేవారు. వాటిని తీర్చలేక లైంగిక వేధింపులను ఎదుర్కొన్న వారూ ఉన్నారు. కొన్నాళ్లకు చేస్తున్న పనిమీద మమకారం పెరిగింది. ఏదో రకంగా సమాజానికి ఉపయోగపడుతున్నందుకు సంతోషం కలిగింది. మావారు అశోక్ కారు డ్రైవర్. ఉద్యోగం వదిలేసి అత్తగారి ఊరు జనగామకు వెళ్లిపోయా. ఆయన జీతంతో ఇల్లుగడవడం కష్టంగా ఉండేది. ఏడు నెలల తరువాత సిద్ధిపేటకు మకాం మార్చి పాత ఉద్యోగంలోనే చేరాను.

**సిసిసి మంచి నేలమ్మ...** ఒంటరిగా ఉన్న, సన్నకారు మహిళా రైతులు, ఆత్మహత్యలు చేసుకున్న బాధిత కుటుంబ సభ్యులను ఏకతాటిపైకి తేవాలనుకున్నా. వీళ్లందర్నీ కలిపి నేలమ్మ అనే సంఘాన్ని ఏర్పాటు చేశాం. ఇది సిసిసి అధ్వర్యంలో నడిచే మరో సంస్థ 17 గ్రామాల్లో 202 మందిని ఒక సమూహంగా చేశాం. వారి సమస్యలు వారే పరిష్కరిచుంకునేలా శిక్షణ ఇచ్చాం. బాధితులకు సాయం ఆలస్యం కాకూడదనే నేలమ్మ లక్ష్యం. నేలమ్మ ద్వారా స్థానికంగా మహిళలకు తరగతులు నిర్వహిస్తున్నాం. హక్కులను చెబుతున్నాం. ఆహార పదార్థాలు తయారు చేసేలా శిక్షణ ఇస్తున్నాం. పాడి సమకూరుస్తున్నాం. చుట్టుపక్కల దాదాపు 60 ఎకరాల్లో సేంద్రియ సాగు చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వీటన్నింటికి చందాల ద్వారా వచ్చిన మొత్తాన్ని ఉపయోగిస్తున్నాం. ఒకప్పుడు ఆడపిల్లలని బరువుగా భావించేవారు. కానీ ఇప్పుడు మా అమ్మకు నేనే పెద్ద కొడుకుని, పెళ్లికి ముందు ఆడపిల్ల బయట తిరగడం ఏంటీ అనేవారు. పెళ్లి తరువాత ఆ పెత్తనాలేంటి అనేవారు. అనేవాళ్ల ఏం చేసినా అంటూనే అంటారు. మనం నిజాయితీగా ఉన్నప్పుడు అవేమీ పట్టించుకోకూడదు. నా సేవలకు మెచ్చి తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశిష్ట మహిళా పురస్కారాన్ని అందించడం చాలా సంతోషంగా అనిపించింది. కమ్యూనిటీ మొబైజర్ వృత్తిని ఎంచుకోవడం నా జీవితాన్నిలా మలుపు తిప్పుతుందని అనుకోలేదు. ❑



# పండ్లలో రారాజు మామిడి..



వేసవికాలం వచ్చిందంటే ఎప్పుడెప్పుడు మార్కెట్లోకి వస్తుందో అని ఎదురుచూసే పండు మామిడి పండు ఈ పండు తినడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుంది. మామిడి పండును పండ్లలో రారాజుగా పిలుస్తారు.

- ఇందులో ఉండే పొటాషియం మరియు మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను నివారిస్తుంది. విటమిన్ సి మరియు ఫైబర్ శరీరంలో హాని చేసే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.
- మామిడి పండును తినడం వల్ల పంటి నొప్పి, చిగుళ్ల సమస్యలు, చిగుళ్ల నుండి రక్తం కారడం వంటి సమస్యలు దూరమవుతాయి. నోటిలోని బ్యాక్టీరియా నశిస్తుంది. దంతలు శుభ్రపడతాయి. పంటిపై ఎనామిల్ కూడా ధృడంగా ఉంటుంది.
- మామిడిపండు మంచి జీర్ణకారి. ఇది అజీర్ణం మరియు అరుగుదల సరిగా లేకపోవడం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మామిడి పండ్లను తీసుకోవడం ద్వారా సన్నగా ఉన్నవారు సహజవంతమైన బరువు పెరిగే అవకాశం ఉంది.
- దానిలో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో మామిడిపండ్లను తీసుకోవడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందు లో ఉండే కాపర్ ఎర్ర రక్తకణాల వృద్ధికి దోహదపడుతుంది.
- ఈ పండులో వుండే విటమిన్లు, ఖనిజాలు గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్య సమస్యలను తగ్గిస్తుంది. చర్మపు ఆరోగ్యాన్ని పెంచుతుంది. మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది. శృంగారంలో ఆసక్తిలేని వారికి శృంగార వాంఛ ను కలిగిస్తుంది.
- మామిడిపండు లో శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచే బిటాకెరోటిన్ అనే పదార్థం సమృద్ధిగా ఉంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. ❑

# ముడిలో పూ మాలలు !







'జుట్టున్నమ్మ ఏ కొప్పు అయినా పెడుతుంది కానీ .. ఆ కొప్పున పెట్టే పూలను మాత్రం కాస్త వైవిధ్యంగా అమర్చి అందంగా మెరిసిపోవాలని తహతహలాడుతోంది ఈ తరం. అందుకేనేమో అమ్మ, అమ్మమ్మలు వేసుకునే ముడిని ఇష్టపడుతున్నారు. అక్కడితో ఆగితే ఎలా! ఒకప్పటి రెట్రో ట్రెండ్ జడ కింద నుంచి పూలను పెట్టుకునే శైలిని అనుసరిస్తున్నారు. మల్లె, గులాబీ..వంటి పూలతో చేసిన ఈ మాలల్ని అడుగునుంచి అర్ధభాగంలో అమర్చి మురిసిపోతున్నారు. వాటిని మీరూ చూసేయండి.











# వీటితో అలసట దూరం..

కొంత మంది మహిళలకు తరచుగా అలసట ఆవరిస్తుంది. చిన్న పని కూడా చేయలేనన్నట్లుగా శరీరం మొండికేస్తుంది. ఇటు వంటి సమస్య అందరు మహిళల్లో అప్పుడప్పుడు బయట పడుతుందంటున్నారు నిపుణులు. ఇది శారీరక, మానసిక అలసట కావొచ్చు అని చెబ తున్నారు.

**సమయం :** కొందరు ప్రతి నిమిషమూ విలువైనదిగా చూస్తారు. దాంతో తీరిక లేకుండా పని చేయడానికి ప్రాధాన్యం ఇస్తారు. ఇది శరీరం, మెదడు పైన తెలియని ఒత్తిడి కలిగిస్తుంది. అప్పుడే విరామం అవసరమని అర్థం చేసుకోవాలి. కాసేపు నిద్రకు సమయాన్ని కేటాయించి చూడండి.

**కలిసిమెలిసి..** కొందరు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. దాంతో ఫోన్ వినియోగం ఎక్కువ. దీని ప్రభావం ఆకస్మాత్తుగా శరీరంలో శక్తి అంతా తగ్గిపోయినట్లుగా అనిపిస్తుంది. కుటుంబ సభ్యులతో గడిపితే మనసు తేలికవుతుంది.

**ఒత్తిడికి దూరంగా..** తెలియకుండానే మనసుని ఒత్తిడికి గురి చేస్తాం. అనవసర విషయాలకి ప్రాధాన్యం ఇస్తాం. ఇవన్నీ చెడు ప్రభావాన్ని కలిగిస్తాయి. ఏది ముఖ్యం అనే అవగాహన ఉంటే చాలు.

**ధ్యాన్యం..** రోజూ అనగంట సేపు చేసే ధ్యానం మనసును ప్రశాంతంగా మారుస్తుంది. ఉదయంపూట, అలాగే రాత్రి నిద్రపోయేముందు పది నిమిషాలు చేసే ధ్యానం మంచి నిద్రను తెచ్చి పెడుతుంది.

**అలవాటు ..** ప్రతి ఒక్కరికీ అభిరుచులు ఉంటాయి. చిత్రలేఖనం, పుస్తకపఠనం, క్రీడలు, మొక్కల పెంపకం వంటివెన్నో ఉంటాయి. వాటిలో మనసుకు నచ్చింది ఎందచుకొని రోజూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. ఈ అలవాటు మనసుకు వ్యాయామంగా మారుతుంది.


**ప్రయాణం ..** కొత్త ప్రాంతాన్ని పర్యటించి రావడం లేదా బాల్యంలో తిరిగిన ప్రాంతాలను చూసిరావడం. ❑



**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# స్పైసీ సలాడ్



**కావలసిన పదార్థాలు :** కీరా దోసకాయ-ఒకటి, వేరుశనగ పొడి-రెండు స్పూన్లు, మిరియాల పొడి-అరస్పూను, పచ్చిమిర్చి-ఒకటి, ఆవాల పొడి-2 స్పూన్లు, ఎండుకొబ్బరి - స్పూను, నిమ్మరసం- స్పూను, ఆలివ్‌నూనె-స్పూను, నల్ల నువ్వులు- అర స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా కీరా చెక్కుతీసి ముక్కలుగా కత్తిరించాలి. గిన్నెలో కీరా ముక్కలు, వేరుశనగపొడి, మిరియాలపొడి, ఆవాల పొడి, పచ్చిమిర్చి ముక్కలు, ఎండుకొబ్బరి, ఆలివ్ నూనె, నిమ్మ రసం వేసి అన్నింటినీ బాగా కలిపితే జపనీస్ స్పైసీ కుకుంబర్ సలాడ్ సిద్ధం. ❑

# ఆమెలో న్యూరోటిజం లక్షణాలు!

**వ్యధ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

ప్రశ్న: కొంత మంది అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలు విస్మరించి ప్రవర్తిస్తుంటారు. కొందరు చట్టం, ధర్మం, మానవత్వం అనుసరించి వ్యవహరిస్తుంటారు. కొందరు స్వార్థంతో అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజలకు ద్రోహం చేస్తుంటారు. అందరు మంచి విద్యార్హతలు కలిగి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగంలోకి వస్తారు. ఉద్యోగ నిర్వహణకు అనుగుణంగా శిక్షణ పొందుతారు. అయితే వారి విధుల నిర్వహణలో ఒక్కొక్కరు ఒక విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. నేను ఇటీవల ఒక పనిమీద ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళాను. అక్కడ అధికారి కొంత మెతక స్వభావికావడంతో మరొక విభాగం అధికారికి కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతలు అప్పగించారు. మహిళ అయిన ఆ అధికారి మహిళలపట్ల చాలా చులకనగా ప్రవర్తిస్తున్నది. మాకు జరిగిన అన్యాయం గూర్చి ప్రశ్నిస్తే చాల చులకనగా జవాబు చెప్పింది. ఒక అర్జీరాసి ఇచ్చి వెళ్ళు, వారం తరువాత అన్నీ పరిశీలించి వివరాలు చెపుతానన్నది. మేడమ్ అన్ని మీకు అందించాను కదా పది నిమిషాలలో చదివి నిర్ణయం చెప్తుంది అని అడిగితే నీవేమిటి నాకు చెప్పేది అంటూ ఈసడించుకున్నది. గతంలో కొన్ని కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం తనకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవలసివస్తుందని చెప్పాను. అవసరమైతే అధికారుల మీద కూడ ఫిర్యాధు చేయక తప్పదని చెప్పాను. దీంతో ఆమె రెచ్చిపోయింది. తన భర్త పేరున్న లాయరని, అవసరమైతే నామీద, నాతో పాటు వచ్చిన నా భర్త మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరించింది. అధికారులతో వాదించడం వల్ల మనకే నష్టమని భావించి బయటికి వచ్చేశాను. అక్కడ మాకు తారసపడిన మరొక ఉద్యోగికి మాగోడు వెళ్ళ బోసుకున్నాము. ఆయన సావదానంగా విని, ఆ అధికారికి స్వార్థం,అహంకారం ఎక్కువని చెప్పారు. మా పనిని బట్టి కనీసం లక్ష రూపాయలు లంచం ఇవ్వనిదే పనిచేయదని చెప్పారు. ఆమెకు అంత డబ్బు ఇవ్వడం కంటే హైకోర్టులో రిట్ వేసి డైరెక్షన్స్ ఇప్పించుకోమని సలహా ఇచ్చారు. ఆయన సలహామేరకు హైకోర్టులో రిట్ వేసి మాకు అనుకులంగా డైరెక్షన్స్ ఇప్పించుకున్నాము. దీని కోసం మాకు పాతిక వేలు ఖర్చు అయింది. అయితే చట్టం, ధర్మం, రూల్సు, రెగ్యులేషన్స్ తెలిసిన కొందరు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారో అర్థం కావడం లేదు. ఇలాంటి వారిని మార్చడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో తెలుపగలరు.

**- ఒక సోదరి, చిత్తూరు**

**జవాబు:** అమ్మా, మీరు మంచి ప్రశ్నవేశారు. ఒకే రకమైన విద్యార్హతలు ఉండి, పోటీ పరీక్షలు రాసి, శిక్షణ పొందిన వారు అందరూ ఒక రకంగా విధులు ఎందుకు నిర్వహించడం లేదన్నదన్న దానికిచాలా కారణాలు చెప్పవచ్చు. అవినీతి, స్వార్థం, దురాశ, లంచగొండితనం లాంటివి పైకి కనిపించే కారణాలు అయితే వారి ప్రవర్తనకు మాత్రం వారి దృక్పథం వ్యక్తిత్వమే ప్రధాన కారణం. ఉదాహరణకు లంచం ఆశించినా ఇస్తే తీసుకుదాం, ఇచ్చినంత తీసుకుందాం, ఇవ్వకపోయినా పరవలేదనుకునేవారు కొందరు. బెదిరించి, భయపెట్టి ముక్కుపిండి వసూలు చేసేవారు కొందరు. నిజాయితీగా పనిచేసేవారు మరికొందరు. ఉద్యోగ ధర్మాల నిర్వహణలో వారు వ్యవహరించే తీరునుబట్టి ఐదు రకాలుగా వర్గీకరించారు. నిష్కపటులు, మనసాక్షితో పనిచేసేవారు, అనుభవంతో అంగీకరించేవారు, బహిర్ముఖులు, న్యూరోటిజం ప్రవర్తన కలవారు, మీకు ఎదురైన ఆమె న్యూరోటిజం ప్రవర్తన గల అధికారిగా తెలుస్తోంది. ఇలాంటి వారికి స్వీయ శ్రేయస్సు, కోపం, ఆవేశం, అసహనం, ఉద్వేగలోపాలు, ఆందోళన చెందే తత్వం ఉంటుంది.ఇలాంటి వారిలో డిప్రెషన్ లక్షణాలు కూడా ఒక్కోసారి కనిపిస్తుంటాయి. అయితే ఇది ప్రవర్తనా లోపం అని వారు గుర్తించరు. సరైన శిక్షణ, క్రమ శిక్షణ చర్యలు, కౌన్సెలింగ్‌తో వారిలో మార్పు తీసుక రావచ్చు. ❑




# శక్తి నొసగుమా..

**ఆధ్యాత్మికం**



**శ్రీమతి బాపత్** సాయిబాబాను సందర్శించింది. ఎనిమిది అణాలు దక్షణగా సమర్పించాలనుకుంది. ఆవిడ వద్ద డబ్బు ఉన్నది. మనసు మార్చుకున్నది. ఎనిమిది అణాలు ఎందుకులే, 4 అణాలు చాలు అనుకున్నది. సాయికి 4 అణాలు ఇచ్చింది. సాయి ఆమెతో 'మిగిలిన 4 అణాలు ఇవ్వక ఎందుకీ పేద బ్రాహ్మణుడిని మోసగిస్తావ్'? అన్నారు. ఆమె తన తప్పుకు సిగ్గుపడి మరో నాలుగు అణాలు సమర్పించింది. ధనము లేని సమయములో, సాయికి గాని ఎవరికి గాని దక్షణగా గాని, ధన సహాయము చేద్దామనిపిస్తుంది. కానీ, శక్తి ఉండదు. డబ్బు ఇవ్వ శక్తి ఉన్నప్పుడు, ఇచ్చే బుద్ధి ఉండదు (మనస్సు అంగీకరించదు) బాలాసాహెబ్ భాటే కుమార్తె జానకీబాయి తంప్లే.



ఆమె భర్త మరణించాడు. ఆస్తికి వారసురాలయినది. ఆమె తండ్రి (ఆమె వివాహమునకు పూర్వము) షిరిడీకి చేరాడు సాయిని దర్శించాడు. ఇక ఉద్యోగం కూడా చేద్దామనిపించలేదు భాటేకు. జానకీబాయి తంప్లేకు ధనం వచ్చింది. తండ్రి భక్తిని చూచింది. సాయి మహత్తు ఆమెకు అవగతమే. ఆమకు ఉన్న స్థిర చిరాస్తులన్నీ పాయి సంస్థానానికి రాసి ఇచ్చింది. అది జనవరి 2వ తారీకు 1943. ఆమె కంటే చాలా ముందు రాధాకృష్ణమాయి సాయి సంస్థానాన్ని నెలకొల్పింది. ఎంతో సేవ చేసింది. ఆరతులు, చావడి ఉత్సవము ఆ మహనీయురాలి రూపకల్పనలే. రాధాకృష్ణమాయి తనువు చాలించింది. ఆమె మరణానంతరం ఆమె లేని లోటును తీర్చినది జానకీబాయి తంప్లే. ధనాన్ని సాయి పరం చేయటం ఒక మినహాయింపు. మరో విశేషం కూడా ఉన్నది. ఆమె సంస్థాన భోజన గృహాన్ని అత్యంత సమర్థవంతంగా నడిపించింది. దానినే సాయినాథుని సేవా మందిరంగా మార్చింది. ఆమె ఆరోగ్యముగా లేకున్నా, తన శరీరాన్ని సాయి భక్తుల కొరకు అరగతీసింది. వారికి ఆదర్శంగా తీసుకుని అందరూ ఏ కొంచెంగా నైనా ఆచరించి చూపిస్తే చాలు, అదే పదివేలు. అప్పుడే మనకు సాయి ఆశీస్సులు లభిస్తాయి. సాయి చెప్పినట్లు మనకున్న దానిలో కొంతైనా ఇతరులకు పంచి వారిని సంతోషపరిస్తే సాయి మనసు సంతోషపరుస్తాడు. **బుద్ధి నొసగుమా! శక్తి నొసగుమా !!**

**- యం.పి.సాయినాథ్**



# భద్రం బికేర్‌ఫుల్‌బ్రదరూ!

## కోహ్లీకి రవిశాస్త్రి హెచ్చరిక

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి కీలక హెచ్చరికలుచేసాడు. మైదానంలో జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. కెమేరాలన్నీ కోహ్లీచుట్టూనే ఉంటాయని, డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లేవరకూ జాగ్రత్తగా నడుచుకోవాలన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోభాగంగా లక్నో సూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్ అనంతరం కోహ్లీ గౌతమ్ గంభీర్‌ల వాగ్యుద్ధం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈసంఘటనపై కోహ్లీ, ధోనీఇలకు కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నా, మహేంద్రసింగ్‌దోనీకి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆతను పక్కాప్రొఫెషనల్. ధోనీ ఎక్కడుంటే అక్కడ కెమేరాలు ఉంటాయన్న అంశం ఆతనికి బాగా తెలుసు. క్రికెట్ రంగానికి ఆతడుచేసిన సేవలకు దక్కిన గుర్తింపు అది. సచిన్‌టెండూల్కర్‌కూడా అంతే సచిన్ ఎక్కడుంటే కెమేరాలన్నీ అటువైపే తిరుగుతాయి. ఈ ఇద్దరిలాగే కోహ్లీకూడా ఈ విషయం గుర్తించాలి. ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని రవిశాస్త్రిసూచించాడు. మ్యాచ్ అయిపోయాకా కూడా కెమేరాలన్నీ తనవైపే ఉన్నాయన్నది గుర్తిస్తే చాలు. మన మాటలు చేతలు అదుపులో ఉంటాయి. కెమేరాలద్వారామనం జనాల మనసులు గెలుచుకోవచ్చు. ఎందరికో ఆదర్శంగా మారవచ్చని తెలిపాడు. అలాగే ఒక్కరోజులోనే విలన్‌గా కూడా మారవచ్చని కాబట్టి కోహ్లీ జాగ్రత్తపడితే బెటర్ అన్నాడు.

# ధోనీ వచ్చే ఐపిఎల్‌లో కూడా ఆడటం ఖాయం: సురేష్ రైనా

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాదే ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కొన్నిరోజులుగా అందుతున్న ఊహాగానాలపై ఆతనికి అత్యంత సన్నిహితుడు అయిన క్రికెటర్ సురేష్‌రైనా అసలు వాస్తవం బయటపెట్టాడు. ధోనీ వచ్చే ఏడాదికూడా ఐపిఎల్‌లో ఆడతాడని ధీమా వ్యక్తంచేసాడు. ఇటీవలే చెన్నైలోని చేపాక్‌స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ ఢీకొట్టింది. చెన్నై విజయం సాధించగా ఆ మ్యాచ్‌కి కామెంటేటర్‌గా రైనా వ్యవహరించాడు. ధోనీతోకలిసి చేపాక్ స్టేడియంలోరైనా మాట్లాడుతూ కనిపించాడు. ఆ టైమ్‌లో ధోనీ తన రిటైర్మెంట్‌గురించి చెప్పిన వ్యాఖ్యల్ని రైనా బహిర్గతంచేసాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన తర్వాత మరో ఏడాదికూడా తాను ఐపిఎల్ ఆడతానని ధోనీ నాతో చెప్పాడు. ధోనీ మంచి ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్నాడు. అలాగే చెన్నై టీమ్ కాంబినేషన్‌కూడా బాగుంది. అన్నింటికీ మించి చాలామంది ఆటగాళ్లు ధోనీనుంచి చాలా అంశాలను నేర్చుకుంటున్నారని కానీ ఆతని శరీరం ఏమేరకు సహకరిస్తుందనేదానిపై ఐపిఎల్ భవిష్యత్తు ఉంటుందని, తాను ధోనీతో మాట్లాడిన తర్వాత అర్థమయింది ఏమిటంటే కచ్చితంగా మరో ఏడాది ఐపిఎల్‌లో ఆడతాడని రైనా తెలిపాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన చెన్నై జట్టు ఆరుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. నాలుగుమ్యాచ్‌ల్లో ఓటమి పాలుకాగా ఒక మ్యాచ్‌వర్షం కారణంగా ఫలితం రాలేదు. 13 పాయింట్లతో సిఎస్కే పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో ఉంది. వచ్చే మ్యాచ్‌ను ఢిల్లీకేపిటల్స్‌తో బుధవారం చెన్నైలో ఆడుతుంది.






# గంభీర్ పెద్దమనసు వెల్లడించిన రాహుల్‌శర్మ

**న్యూఢిల్లీ:** ఆర్సీబీ కెప్టెన్‌తో జరిగిన ఘర్షణతో వార్తల్లోకెక్కిన లక్నోజట్టు మెంటార్ గౌతమ్‌గంభీర్ పెద్దమనసు కూడా ఇటీవల వార్తల్లోకి వచ్చింది. గౌతమ్ గంభీర్ తమ కుటుంబానికిచేసిన సాయాన్ని భారత మాజీ క్రికెటర్ రాహుల్‌శర్మ వెల్లడించాడు. గతనెల తనకు ఎంతోకష్టంగా గడిచిందని, మా అత్తకు బ్రెయిన్ హ్యామరేజి వచ్చిందని, తనపరిస్థితి విషమంగా మారిందని, కష్టకాలంలో గంభీర్ అన్న సాయం చేసాడని వెల్లడించాడు. తక్కువసమయంలోనే బెస్ట్ న్యూరాలజిస్ట్ ఆసుపత్రిని అందించారని, మా అత్తకు విజయవంతంగా సర్జరీ జరిగిందని ఆమె ఇపుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని వివరించాడు. గౌతమ్ గంభీర్‌కు ఆయన పిఎ గౌరవ్ అరోరాకు ధన్యవాదాలని ఎంతోజాగ్రత్తగాచూసిన గంగారాం ఆసుపత్రికి వారిసిబ్బందికి ధన్యవాదాలని, శ్రద్ధతో చికిత్స అందించిన డాక్టర్ మనీష్ చుగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలని రాహుల్‌శర్మ వెల్లడించాడు. తనభార్య అత్తతోకలిసి దిగినఫోటోలను కూడా తన పోస్టులో షేర్‌చేసాడు.

# ప్లే ఆఫ్స్ రేసుకోసం పోటాపోటీ

## నేడు చేపాక్‌లో సిఎస్కే వర్సెస్ ఢిల్లీకేపిటల్స్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువగా ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. ఢిల్లీకేపిట ల్స్‌తో బుధవారం చెన్నై చేపాక్‌లో జరిగే మ్యాచ్‌లో ధోనీ సేన గట్టిపో టీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. వరుసగా రెండు ఓటముల తర్వాత ముంబయి ఇండియన్స్‌పై మంచి విజయం సాధించిన చెన్నై ఆరువిజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే చెన్నై చివరిమూడు మ్యాచ్‌ల్లోరెండింటిలో గెలవాలి. ఈనేప థ్యంలోనే ఢిల్లీకేపిటల్స్‌ను ఎలాగైనా ఓడించాలని ఆజట్టు భావిస్తోంది.

మరోవైపు వరుస పరాజయాల తర్వాత పుంజుకున్న ఢిల్లీ నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్‌రేసులో నిలవాలంటే ఆ జట్టుప్రతిమ్యాచ్ గెలవాల్సిందే. ఈమ్యా చ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే సిఎస్కే జట్టు కాంబినేషన్‌పైనా చర్చ సాగుతోంది. మోకాలి గాయంతో జట్టుకు దూరం అయిన బెన్ స్టోక్స్ ఫిట్ అయ్యాడని అంచనా. స్టోక్స్ నెట్‌ప్రాక్టీస్ సెషన్‌కు సంబం ధించిన ఫోటోలు, విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే బెన్‌స్టోక్స్ జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కనపెట్టాలనేది సిఎస్కేకు తలనొప్పిగా మారింది. బ్యాటింగ్‌కోచ్ మైక్ హస్సీకూడా ఇదేభావనతో ఉన్నాడు. బెన్‌స్టోక్స్ ఫిట్ అయినా ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంది.

తుదిజట్టులో ఆడుతున్న మోయిన్ ఆలీ, మతీష పతిరణ, మహేశ్ తీక్షణ, మిచెల్‌శాంట్నర్‌లు అద్భుతంగా రాణిస్తుండ టంతో బెన్‌స్టోక్స్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్‌లేదు. అలాగే ఈమ్యాచ్ లో అదనపు స్పిన్నర్‌తో బరిలోకి దిగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్న బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంట ఇమార్పులు ఉండే అవకాశం లేదు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అంబటిరాయుడు, తుషార్‌దేశ్‌పాండేలు ఉన్నారు. ముందుగా బౌలింగ్‌చేస్తే తుషార్‌దేశ్‌పాండే, బ్యాటింగ్‌చేస్తే అంబటి రాయుడు బరిలోకి వస్తారు. తుదిజట్టుపరంగా దేవాన్ కాన్వే, రుతురాజ్‌గైక్వాడ్, అజింక్యా రహానే, అంబటిరాయుడు, శివమ్‌దూబే, మొయిన్ ఆలీ, రవీంద్రజడేజా, మహేంద్రసింగ్‌ధోనీ, దీపక్‌చాహర్, మహీశ్‌తీక్షణ, మహీశ్‌పతిరణలుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తుషార్‌దేశ్ పాండే ఉంటాడని అంచనా.

# స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ స్వదేశానికి పయనం



**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు గట్టిషాక్ తగిలింది. ఆజట్టు స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐపిఎల్ 16 సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆర్చర్ ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో స్వదేశానికి తిరుగుముఖం పట్టాడు. ఆతడి స్థానంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ క్రిస్ జోర్డాన్‌ను జట్టులోకి తీసుకుంటున్నట్లు ముంబయి ఇండియన్స్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. క్రిస్ జోర్డాన్‌తో ముంబయి రెండుకోట్లకు ఒప్పందం చేసుకుంది. అయితే ఈసీజన్‌లో ఆర్చరన ఆశించినమేకు రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి 9.50 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. 2016లో ఐపిఎల్ అరంగేట్రంచేసిన క్రిస్ జోర్డాన్ వివిధ సీజన్లలో ఆర్సీబీ సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల తరపున ఆడాడు. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడి 9.32 ఎకానమితో 27 వికెట్లుతీసాడు. ముంబయి ఇండియన్స్‌పరంగా ఈసీజన్‌లో ఇప్పటివరకూ 10 మ్యాచ్‌లు ఆడ ఇఐదు విజయాలు ఐదు ఓటములతో పాయింట్లపట్టికలో ఎనిమిదోస్థానంలో ఉంది.


# భారత్ స్టాక్ మార్కెట్లలోకి రష్యా ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, మే 9:** ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై అమెరికా, ఐరోపాలు ఆంక్షలు విధించడంతో, రష్యా ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు భారత స్టాక్ మార్కెట్ల వైపు అడుగులు వేస్తున్నారు. రష్యాకు చెందిన రెండు సంస్థలు సెబి నుంచి 3 విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) లైసెన్సులు పొందడం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఎఫ్‌పిఐలుగా సెబి వద్ద నమోదైన ఈ సంస్థలు మాస్కో కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఆల్ఫా కేపిటల్ మేనేజ్‌మెంట్ కంపెనీ కేటగిరి-1, కేటగిరి-2 విభాగాల్లో, సెవోలాడ్ రోజనోవ్ కేటగిరి-1 విభాగంలో నమోదైనట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ వద్ద లభ్యమవుతున్న గణాంకాల ఆధారంగా తెలుస్తోంది. పైగా వీటికి జారీచేసిన లైసెన్సులు మూడేళ్ల పాటు అంటే 2026 ప్రారంభం వరకు చెల్లుబాటు కానున్నాయి. కాగా భారత్‌లో పెట్టుబడుల కోసం రష్యా ఇన్వెస్టర్లు ఎఫ్‌పిఐ మార్గాన్ని ఎంచుకోవడం ఇదే మొదటిసారి. సాధారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మార్గానికే వీళ్లు ప్రాధాన్యమిస్తుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత మార్కెట్ల వైపు రష్యా ఇన్వెస్టర్లు దృష్టిసారిస్తుండడం, కొత్త ఆర్థిక పరిణామాలకు దారి చూపొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డాలరుకు ప్రత్యామ్నాయ కరెన్సీపై విస్తృతంగా చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రష్యా ఇన్వెస్టర్లు, సంస్థలు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టేందుకు యోచన చేస్తుండడాన్ని కూడా అదే కోణంలో చూడాల్సి ఉంటుందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ముఖ్య పెట్టుబడుల వ్యూహకర్త వి.కె.విజయకుమార్ చెబుతున్నారు. పెట్టుబడుల పరంగా భౌగోళిక వైవిధ్యం ఉండడం కూడా భారత్‌కు మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అదానీ షేర్లలో ఎఫ్‌పిఐలు పెట్టుబడుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వెల్లడి నిబంధనలను సెబి మరింత కఠినం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.



# బెంగళూరులో ఫాక్స్‌కాన్ స్థల సేకరణ

**బెంగళూరు, మే 9:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ బెంగళూరు శివారులో పెద్ద మొత్తంలో స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ లండన్ స్టాక్ ఎక్ఛేంజీకి తెలియచేసింది. చైనా వెలుపలకు తయారీ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఫాక్స్‌కాన్ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయం విదితమే. ఆపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను చేపడుతన్న ప్రధాన కంపెనీల్లో ఫాక్స్‌కాన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ కార్యకలాపాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్నాయి. కానీ అక్కడ తలెత్తిన వివిద సమస్యల వల్ల తయారీని ఇతర దేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లో వ్యాపార విస్తరణకు అపార అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్న ఆపిల్ కూడా ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. బెంగళూరు ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉన్న దేవణహళ్లి ప్రాంతంలో 1.2 మిలియన్ చదరపు మీటర్ల స్థలాన్ని ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసింది. దీని కోసం అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్ దాదాపు రూ.300 కోట్లు చెల్లించినట్లు తెలిసింది. మరోవైపు వియత్నాంలోనూ ఫాక్స్‌కాన్ 4,80,000 చదరపు మీటర్ల స్థలం కొనుగోలు చేసింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త తయారీ కేంద్రంలో ఆపిల్ తమ ఐఫోన్లను తయారు చేయనుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మార్చిలో ప్రకటించిన విషయం విదితమే.




# హెచ్‌ఎస్‌బిసి బ్యాంకుపై ఆర్‌బిఐ భారీ జరిమానా..

**న్యూఢిల్లీ, మే 9:** నిబంధనలు పాటించని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తూ ఉంటుంది. ఇటీవల కొన్నింటిపై అపరాధ రుసుము విధించగా, మరికొన్నింటి లైసెన్సులు రద్దుచేసింది. తాజాగా హెచ్‌ఎస్‌బిసికి కేంద్ర బ్యాంకు వాత పెట్టింది. ఈ మేరకు భారీగా ఫైన్ కట్టాలని ఆదేశించింది. భారతీయ నిబంధనలను పాటించనందుకు హెచ్‌ఎస్‌బిసిపై రూ.1.73 కోట్ల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సేవల్లో లోపాలపై ఆధారపడి ఈ చర్య తీసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 31, 2021 నాటికి ఆ బ్యాంకు ఆర్థిక స్థితి, రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్ తయారు చేసేందుకు జరిపినప్పుడు దీనిని గుర్తించినట్లు పేర్కొంది. బకాయిలు లేని వివిధ క్రెడిట్ కార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు హెచ్‌ఎస్‌బిసి తప్పుడు సమాచారం అందించినట్లు ఆర్‌బిఐ గుర్తించింది. తద్వారా రిజర్వ్ బ్యాంకు నిబంధనలను అతిక్రమించినందుకు ఈ బ్యాంకుపై చర్యలకు ఉపక్రమించింది. దీని గురించి లోతైన దర్యాప్తు కోసం బ్యాంకుకు నోటీసు కూడా ఇచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిఐసి నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎందుకు జరిమానా విధించకూడదో కారణం చెప్పాలని హెచ్‌ఎస్‌బిసికి ఆర్‌బిఐ నోటీసులు పంపింది. అందుకు అది ఇచ్చిన సమాచారం, వ్యక్తిగత విచారణ సమయంలోని మౌఖిక సమర్పణలను పరిగణలోని తీసుకున్న తర్వాత, నగదు పెనాల్టీ విధించాలని నిర్ధారణకు వచ్చింది.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నానికి ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి మళ్లాయి. మరోవైపు ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ షేర్లు నష్టపోవడం కూడా మార్కెట్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స 2.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 61,761.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 1.55 పాయింట్ల స్వల్ప లాభంతో 18,265.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, సన్ ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భవిష్యత్తు వృద్ధిపై మెరుగైన అంచనాల నేపథ్యంలో జిందాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ షేరు ఇంట్రాడేలో రూ.740 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 9.63 శాతం పెరిగి రూ.696.75 వద్ద నిలిచిందద. గణేశ్ హౌసింగ్ కార్పొరేషన్ బోర్డు ఒక్కో షేరుపై రూ.2.40 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేరు 8శాతం వరకు పెరిగింది. చివరికి ఎన్‌ఎస్‌ఇలో 4.41 శాతం పెరిగి రూ.362.00 వద్ద నిలిచింది.



# లింక్డ్‌ఇన్ 716 మంది తొలగింపు

**ముంబై, మే 9:** అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితులు చాలా డైనమిక్‌గా మారాయి. మైక్రోసాఫ్ట్ యాజమాన్యంలోని జాబ్స్ సెర్చ్ యాప్ లింక్డ్‌ఇన్ తాజాగా ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. జాబ్ సెర్చ్ దిగ్గజం లింక్డ్‌ఇన్ దాదాపు 716 మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. ఇదేసమయంలో అమెరికాకంపెనీ చైనా-ఫోకస్డ్ జాబ్ అప్లికేషన్‌ను మూసివేయడానికి సిద్ధమైంది. బలహీనపడుతున్న ప్రపంచ ఆర్థిక దృక్పథం, డిమాండ్ తగ్గుదల మధ్య తాజా నిర్ణయం వెలువడింది. లింక్డ్‌ఇన్‌లో దాదాపు 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. గతసంవత్సరం ప్రతి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం పెరిగినప్పటికీ, దాని మాతృసంస్థ మైక్రోసాఫ్ట్‌తో సహా కార్మికులను తొలగించడంలో ప్రధాన సాంకేతిక సంస్థల హోస్ట్‌లోచేరింది. ఇది దాదాపు 3.5 శాతం ఉద్యోగాల కోతలకు దారి తీసింది. కార్యక్రమాలను క్రమబద్ధీకరించడంతో పాటు నిర్ణయాలు వేగవంతం చేసేందుకు తగిన రూట్ ఏర్పాటు చేస్తామని సిఇఒ ర్యాన్ రోస్లాన్స్కీ ఉద్యోగులకు లేఖ ద్వారా తెలిపారు.

# వాణిజ్యం


# గో ఫస్ట్‌పై కేంద్ర మంత్రి క్లారిటీ..

**ముంబై, మే 9:** డబ్బు కొరతతో నేలకొరిగిన గోఫస్ట్ విహంగాలను తిరిగి గాల్లోకి తీసుకొచ్చేందుకు వాడియా గ్రూప్ ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రభుత్వం నుంచి ఏ చిన్న సాయం అందినా తాము తిరిగి సేవలను పునరుద్ధిస్తామని కంపెనీ సిఇఒ ఇటీవల ధీమాగా తెలిపారు. అయితే ఎయిర్‌లైన్ ఆశలు అడియాశలుగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈవ్యవహారంపై కేంద్ర సహాయమంత్రి వికె సింగ్ తాజాగా స్పందించారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీతో ఇంజిన్‌ల సరఫరా సమస్యను పరిష్కరించే వరకు నగదు కొరతతో ఉన్న గోఫస్ట్ ఎయిర్ లైన్స్‌కు ప్రభుత్వం బెయిలౌట్ చేసే అవకాశం లేదని వెల్లడించారు. నగదు కొరతతో విమాన సేవలను అకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు కంపెనీ గతవారం ప్రకటిస్తూ స్వచ్ఛందంగా దివాలా కోసం ఎయిర్‌లైన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. కంపెనీ ఎదుర్కొంటున్న తాజా పరిస్థితులకు ఇంజిన్-మేకర్ ప్రాట్ అండ్ విట్నీని నిందించింది. లోపభూయిష్ట ఇంజిన్‌ల కారణంగా 54 ఎయిర్‌బస్ ఎ320 నోయిస్ విమానాల్లో 50శాతం గ్రౌండింగ్ అయ్యాయని గో ఫస్ట్ ఆరోపించింది. ఈ సంక్షోభ సమయంలో విమానాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు లీజర్లు కోర్టును ఆశ్రయించినందున ఎయిర్‌లైన్ దివాలా పిటిషన్‌పై ఉత్తర్వులు జారీచేయాలని గో ఫస్ట్ లాయర్లు ట్రిబ్యునల్‌కు తెలిపారు. ఈ వివాదం కొనసాగుతుండగా విమాన టిక్కెట్ల విక్రయాన్ని కంపెనీ వెంటనే నిలిపివేయాలని డిజిసిఎ కంపెనీకి నోటీసులు జారీచేసింది. అయితే గోఫస్ట్ విమానాలను త్వరగా తిరిగి ప్రారంభించలేక పోతే కంపెనీ తన స్లాట్లను కోల్పోవచ్చని తెలుస్తోంది.




# మ్యాన్‌కైండ్ ఐపిఒ భేష్..

**ముంబై, మే 9:** చాలా కాలంగా మార్కెట్లలో మంచి ఐపిఒ కోసం ఎదురు చూసిన ఇన్వెస్టర్లకు మంచి కాలం వచ్చింది. ప్రఖ్యాత దేశీయఫార్మా సంస్థ మ్యాన్ కైండ్ ఐపిఒ మంగళవారం స్టాక్‌మార్కెట్లోకి అడుగు పెట్టింది. మ్యాన్ కైండ్ ఫార్మా ఐపిఒలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు మంచి రాబడులను పొందారు. ఈ స్టాక్ బిఎస్‌ఇలో రూ.1300 వద్ద లిస్ట్ అయింది. అంటే షేర్లు మార్కెట్లో దాదాపు 20శాతం ప్రీమియం ధరకు ట్రేడింగ్ ప్రారంభించాయి. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర రూ.1,375 వద్ద ఉంది. అలాగే ఇంట్రాడేలో గరిష్ఠ ధర రూ.1,414కు చేరింది. ఐపిఒ ప్రైస్ బ్యాంక్ గమనిస్తే ఒక్కో షేరు ధర రూ.1,026 నుంచి రూ.1,080గా ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఒక్కో షేరుపై ఐపిఒలో స్టాక్స్ పొందిన ఇన్వెస్టర్లు రూ.295 లాభం పొందారు. దీనికి ముందు 2020లో గ్లాండ్ ఫార్మా కంపెనీ రూ.6,480 కోట్ల ఐపిఒ ఫ్లోట్ చేయగా, ఆ తర్వాత ఫార్మా రంగంలో వస్తున్న అతిపెద్ద ఐపిఒగా మ్యాన్ కౌండ్ నిలిచింది. ముఖ్యంగా అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందన లభించడంతో ఐపిఒ విజయవంతం అయింది. దాదాపు 50 రెట్లు అధికంగా బిడ్డింగ్ జరిగింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.4,326 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒలో సిపిపిఐబి, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ శాచ్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, జిఐఎస్, నోమురా వంటి 16 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ ఫార్మా ఐపిఒలో ఆసక్తిని కనబరిచాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.